# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 22, మే 2025 16 పేజీలు




16లో..

## కుటుంబ సమేతంగా దర్శించుకున్న జిల్లా కలెక్టర్

# కాళేశ్వరంలో భక్తుల ప్రవాహం...

పుష్కర స్నానమాచరించి పునీతులవుతున్న భక్తజనులు

సరస్వతి పుష్కరాలకు కాళేశ్వరంలో పోటెత్తుతున్న భక్తులు..



చారిత్రాత్మక నేపథ్యాన్ని, ప్రకృతి ఆహ్లాదాన్ని, ఆధ్యాత్మికత శోభను సంతరించుకున్న త్రిలింగ క్షేత్రమైన కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాలు ఏడో రోజుకు చేరుకున్నాయి. త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరించే భక్తులు తమ శక్తి కొద్ది దానాలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. గోదావరి, ప్రాణహిత నదుల సంగమించిన కాళేశ్వరంలో ప్రవహిస్తున్న అంతర్వాహిని సరస్వతి నది బ్రహ్మపత్ని పేరిట వెలియడం విశేషం. త్రిలింగ క్షేత్రంలో లింగాకారంలో యముడు, శివుడు ఒకే పానవట్టంపై సాక్షాత్కరించడమే కాకుండా, ఈ ఆలయంలో అత్యంత ప్రాశస్తం ఉన్న చరిత లిఖించి ఉంది. భక్తులకు మోక్షాన్ని ఇచ్చే శివుడు, పాపాత్ములకు పనిష్మెంట్ ఇచ్చే యముడు ఒకే చోట వెలిసిన చరిత్ర కాళేశ్వరం సొంతమనే చెప్పాలి.

కాళేశ్వరం, మే 21, ప్రభాతవార్త

2లో..

## వరదల నుండి ప్రజలను రక్షించాలి

- అధికారులు సమన్వయంతో పనిచేసి వరదల వల్ల నష్టం కలగకుండా చూడాలి
- పునరావాస కేంద్రాలు, అదనపు సిబ్బందిని సిద్ధం చేసుకోవాలి
- వరదల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులతో ముందస్తు సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.

2 లో..



ములుగు, మే 21, ప్రభాతవార్త : అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి వరదల వల్ల నష్టం కలగకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో వర్షాలు, వరదల పై తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్ సి.హెచ్. మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల సంపత్ రావు, డీఎస్పీ రవీందర్ లతో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

# నారాయణ్‌పూర్‌లో భారీ ఎన్‌కౌంటర్..

- 27మంది మావోయిస్టులు మృతి..
- అగ్రనేత నంబాల కేశవరావు హతం..
- కోటి యాబైలక్షల రివార్డు..
- భారీ ఎత్తున మందుగుండు సామాగ్రి లభ్యం..



జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: భారతదేశం గత 20రోజులుగా చుట్టూ ఉన్న దేశాలతో సరిహద్దుల్లో ఎప్పుడు ఏం జరుగుతుందోనన్న ఉద్రిక్తతల మధ్య పోరాటాలు నడుస్తుంటే మరో పక్క సొంత ఇంటిలోనే దేశంలో మావోయిస్టుల సమస్య కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కంటి మీద నలుసులా మారిందంటూ 2026 మార్చి 31నాటికి మావోయిస్టు పార్టీ దాని అనుబంధ సంస్థను కూకటి వేళ్లతో పీకేస్తామంటూ కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఇప్పటికి పలుమార్లు స్వయంగా ప్రకటించడం నిత్యం చత్తీస్‌ఘడ్, తెలంగాణ సరిహద్దుల్లో ఎక్కడో ఒక చోట మావోయిస్టుల ఏరివేతలో ఎన్‌కౌంటర్‌ల పరంపర 7లో..

# కాళేశ్వరంలో కొనసాగుతున్న భక్తుల ప్రవాహం...

మొదటిపేజీ తరువాయి

మరో వైపున ఉత్తరాదిన దేవదారుకారుణ్యం విస్తరించిన కశ్మీర్ లో బాల సరస్వతిగా ఉద్భవించిన అమ్మవారు దండకారణ్యంలోనే మరో రెండు రూపాలలో సాక్షాత్కరించడం తెలంగాణాకే తలమానికంగా నిలుస్తోంది. నిర్మల్ జిల్లా బాసరలో జ్ఞాన సరస్వతిగా భక్తులకు దర్శనం ఇస్తుండగా కాళేశ్వరంలో మహా (పౌఢ) సరస్వతిగా ఆశీస్సులను అందిస్తోంది. హిమాలయాల్లో పుట్టిన సరస్వతి నది అంతర్ధానం అవుతూ అక్కడక్కడ తన ఉనికిని బయటపెడుతూనే ఉంది. శతాబ్దాల క్రితమే బౌగోళికంగా వచ్చిన మార్పుల వల్ల అంతర్ధానం అయిన సరస్వతి నది రెండు నదులు సంగమించే కాళేశ్వరంలో అంతర్వాహినిగా ప్రవహిస్తోందని పురాణ ఇతిహాసాలు చెప్తున్నాయి. దేశంలో అత్యంత అరుదైన సరస్వతి నదికి దక్షి ణాది రాష్ట్రాల్లోనే ఒకే ఒక చోట పుష్కరాలు జరుగుతున్నాయి. అది జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం కావడం విశేషం. అంతర్వాహినిగా ప్రవహిస్తున్న సరస్వతి నది కూడా మహా సరస్వతిగా అవతరించిన కాళేశ్వరంలోనే ఉండడం ఇక్కడ మరో ప్రత్యేకత. ఇంతటి ప్రాశస్తం ఉన్న కాళేశ్వరం తెలంగాణ, మహారాష్ట్రాలకు సరిహద్దు ప్రాంతాల్లో ఉన్నది. కీకారణ్యాలు కూడా విస్తరించడం వల్ల కాళేశ్వరం చరిత్ర సరస్వతి నది పుష్కరాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుండడంతో బాహ్య ప్రపంచానికి తెలిసేలా చేసింది. అక్కడ అలా ఇక్కడ ఇలా...త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరిస్తున్న భక్తులు పుష్కర స్నానాలతో తన్మయత్వం చెందుతున్నారు. చిన్నా, పెద్దలంతా త్రివేణి సంగమంలో పుష్కర స్నానాలు చేస్తూ సంభ్రమాశ్చర్యాల్లో మునిగిపోతున్నారు. శివ నామస్మరణతో పాటు సరస్వతి నదిని పూజిస్తు పుష్కర స్నానాలు చేస్తుంటే... త్రిలింగ క్షేత్రమైన కాళేశ్వరం హర హర మహదేవ అంటూ భక్తులు నినదిస్తున్నారు. మరో వైపున ఈ భోళా శంకరుని కోసం శంఖం ఉదుతూ భక్తి పారవశ్యంలో మునిగి తేలుతున్నారు.!!ఏడో రోజున..?పుష్కర నదిలో పుణ్య స్నానం ఆచరించిన తరువాత దాన ధర్మాలు చేయడం కూడా ముఖ్యమని పూర్వీకులు చెప్పేవారు. ఇందులో భాగంగా నేటికీ కూడా పుష్కర నదీ తీరంలో దానాలు చేసే సాంప్రాదాయం కొనసాగుతోంది. ఏడో రోజున గృహదానం, పీటల దానం, శయ్య దానం చేయడం వల్ల శుభం కలుగుతోందని చరిత్ర చెబుతోంది. అయితే ఇక్కడ ప్రధానంగా గమనించాల్సిన విషయం ఏంటంటే... ఆథ్మాత్మిక భావనతో పుణ్య స్నానాలు చేయడం వల్లే ఫలితం



దక్కదు... దాన గుణాన్ని కూడా అలవర్చుకోవాలన్నదే నాటి తరం అభిమతం. అయితే ఇప్పుడిదో సెంటిమెంట్ గా మారిపోయి పెద్దలు ఆచరించారని, మేమూ ఆచరిస్తున్నామని దానాలు చేస్తున్నారు. వాస్తవంగా పుణ్య స్నానం ఆచరించి పునీతులు కావడం కాదు మానవత్వాన్ని ప్రదర్శించడంతోనే పరిపూర్ణత దక్కుతుందన్నదే ఈ ఆచారంలో దాగి ఉన్న నిగూఢత. గోదావరి నది ప్రవహించే ఎగువ ప్రాంతానికి త్రివేణి సంగమంగా ఉన్న కాళేశ్వరం ప్రాంతానికి చాలా వైవిద్యమైన పరిస్థితులు ఉంటాయి. ఎగువ ప్రాంతంలో మానేరు లాంటి చిన్న చిన్న నదులు మాత్రమే గోదావరి నదిలో కలుస్తుండడం వల్ల నీరు అంతగా గోదావరి నదిలో కనిపించదు. కానీ కాళేశ్వరం వద్దకు చేరుకున్న తరువాత ప్రాణహిత నది నుండి భారీగా జలాలు గోదావరి నదిలో వచ్చి కలుస్తూనే ఉంటాయి. దీంతో కాళేశ్వరం క్షేత్రంలోని త్రివేణి సంగమంలో నీటి కొరత అనేది ఉండదన్నది వాస్తవం. అయితే ఇక్కడ గోదావరి, ప్రాణహిత నదులు సంగమించడం వల్ల, దిగువ ప్రాంతానికి వస్తున్న గోదావరి నదిలో వరద ఉధృతి తీవ్రంగా ఉండడం వల్ల కాళేశ్వరం ప్రాంతంలో నది తీరం అంతా వెడల్పుగా విస్తరించింది. ఇక్కడ గోదావరి దాదాపు 2 నుండి 3 కిలో మీటర్ల మేర ప్రవహిస్తోంది. నది ప్రవహానికి ఇరువైపులా కిలోమీటర్ల మేర ఇసుక కనిపిస్తుండడంతో నీటి ప్రవాహం చిన్న పాయలా కనిపిస్తూ ఉంటుంది. కానీ ఎగువ గోదావరితో పాటు దిగువ గోదావరి ప్రాంతంలో కన్న ఎక్కువ నీటి లభ్యత కాళేశ్వరం త్రివేణి సంగమంలోనే ఎక్కువ ఉంటుంది. నీటి ప్రవాహం కూడా దిగువ ప్రాంతానికి సాగుతున్నందున కాళేశ్వరంలో పుణ్య స్నానాలు చేయడం వల్ల రుగ్మతలు సోకే అవకాశం కూడా ఉండదు.

## అధికారులు సమన్వయంతో పనిచేసి వరదల వల్ల నష్టం కలగకుండా చూడాలి

ములుగు, మే 21, ప్రభాతవార్త : అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి వరదల వల్ల నష్టం కలగకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో వర్షాలు, వరదల పై తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్ సి.హెచ్. మహేందర్ జీ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల సంపత్ రావు, డీఎస్పీ రవీందర్ లతో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి వరదల వల్ల నష్టం కలగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. జిల్లాలో ఎక్కువ వాగులు, గోదావరినది ఉందని ఎగువ కురిసిన వర్షాలకు ఉధృతం గా వరదలు సంభవిస్తాయని, జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని అధికారులను సూచించారు. గ్రామ, మండల, జిల్లా స్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండాలని మండలాలలో గత మూడు సంవత్సరాలుగా వర్ష పాతం నమోదైన ప్రాంతాలను గుర్తించి నివేదికలు తప్పులు లేకుండా తయారు చేయాలని అన్నారు. వరదలు సంభవించినప్పుడుయుద్ధ ప్రాతిపది కన చర్యలు చేపట్టే విధంగా సిద్ధంగా ఉండాలాన్నారు. గ్రామ స్థాయిలో పంచాయితీ సెక్రటరీ లు అందుబాటులో ఉండాలని గ్రామ స్థాయిలో మొబైల్ టీమ్ ను ఏర్పాటు చేయాలని, గ్రామ స్థాయిలో పంచాయితీ సెక్రటరీలు, ప్రజా ప్రతినిధులు, మహిళా సమాఖ్య సభ్యులు, రేషన్ డీలర్లను, యువతను సమన్వయ పరుస్తూ ప్రణాళిక బద్దంగా గ్రామాలలో వరద ఉధృతి కి కారణమయ్యే ప్రాంతాలు, గుర్తించాలని సూచించారు. గ్రామాలలో ఉన్న చెరువులు, కుంటల మత్తడీల వద్ద అడ్డంకులు లేకుండా చూడాలని వరదలు వస్తే నీరు వెళ్ళడానికి అడ్డుపడి చెరువులు తెగిపోయే అవకాశం ఉంటుందని అన్నారు. లోతట్టు ప్రాంతాలను గుర్తించి ముంపు గ్రామాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. రహదారులపైకి నీరు చేరిన మార్గాలలోను, పొంగుతున్న వాగులు దాటకుండా పటిష్ఠ నియంత్రణకు పోలీస్ సహాయంతో బారికేడ్లు ఏర్పాటు చేయాలన్నారు. రహదారిపై రవాణా నియంత్రణకు సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి గ్రామంలో పునరావాస కేంద్రాలకు ఏర్పాట్లు చేయాలని, పునరావాస కేంద్రాలలో అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించాలని వరదలు సంభవించినప్పుడు ట్రాక్టర్లు, జేసిబిల సేవలను వినియోగించాలని ఆన్నారు. వరదల సమయంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని గర్భిణీ స్త్రీలు, ఆత్యవసవర చికిత్స పొందుతున్న రోగులను గుర్తించి ముందస్తుగా ఆసుపత్రులకు తరలించాలన్నారు. గోదావరి పరివాహక గ్రామాలలో గోదావరి పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని చర్యలు చేపట్టాలని ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. హాస్టళ్లు, గురుకుల పాఠశాలల విద్యార్థులకు వర్షాకాలం లో మందులు, ఆహారం, మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో వానాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల చికిత్స కు అవసరమయ్యే మందులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. పంచాయితీ సెక్రటరీ లు గ్రామాలలో శిధిలావస్థలో ఉన్న ఇళ్లను, వంగిన విద్యుత్ పోల్స్, అలాగే పడిపోయే దశలో ఉన్న చెట్లు గుర్తించి తొలగించాలని అన్నారు. వరదల ముంపుకు గురైన ప్రాంతాలలో అత్యవసర వైద్య సేవలు అందించాలని, నిరంతరాయంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి బ్లీచింగ్ చేయాలని తెలిపారు. ఇరిగేషన్ అధికారులు చెరువు కట్టలను పరిశీలించి వరదల సమయంలో తెగకుండా రక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. వరదలు సమయంలో పశువుల కాపరులు, రైతులు చెరువులు కాలువలు దాటి వెళ్లకుండా ఇంటి వద్దనే ఉండాలని అన్నారు. గ్రామ, మండల, జిల్లా అధికారులు అత్యవసర సేవలకు గాను కార్యస్థానాల్లో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. దోమలు వ్యాప్తి చెందకుండాప్రతి గ్రామ పంచాయతీలో ఫాగింగ్ మిషన్లు ఉండాలని ప్రతి రోజు గ్రామ పంచాయితీల్లో ఫాగింగ్ చేయించాలని అన్నారు. నీరు కలుషితం కాకుండా చూడాలని, మంచి నీటి పైపులను పరిశీలించి మరమ్మతులు చేయాలని సూచించారు. ప్రతి చెరువు దగ్గర సైన్ బోర్డు ఏర్పాటు చేయాలనిచెరువుల స్టోరేజ్ వివరాలను ఎప్పటికప్పుడు పై అధికారులకు తెలియపరచాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. త్రాగునీరు కలుషితం కాకుండా పంచాయితీ రాజ్, ఆర్డబ్ల్యూఎస్ శాఖలు సమన్వయంతో పని చేసి నీరు కలుషితం కాకుండా ఫ్లోరో స్కోప్ ద్వారా మంచి నీటి పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ప్రమాదకర రోడ్ల వివరాల నివేదిక అందించాలని అక్కడ సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పశు సంవర్థక శాక ద్వారా వానాకాలంలో పశువులకు వచ్చే సీజనల్ వ్యాధులకు సంబంధించిన అన్ని మందులు అందుబాటులో ఉంచుకోవాలని వర్షాలు కురిసినప్పుడు పశువుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. వర్షాలు కురిసే సమయానికి రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచించాలని, మత్స్య శాఖ ద్వారా జాలరులను, మత్య కారులను ప్రతి గ్రామాలలో అందుబాటులో ఉంచాలని అన్నారు. విద్యుత్తు శాఖ అధికారులు వర్షాలకు, గాలులు సంభవించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని శిధిలావస్థలో ఉన్న కరెంట్ పోల్సు, ట్రాన్స్ఫార్మలను గుర్తించాలని, చెట్ల కింద ఉన్న కరెంట్ వైర్లను గుర్తించాలని పంట పొలాలలో, రోడ్లపై కిందకి వేలాడే కరెంట్ వైర్లను గుర్తించి మరమ్మత్తులు చేయాలని, అతి పెద్ద వరదలు సంభవించి కరెంట్ పోతే తిరిగి తక్కువ సమయంలో విద్యుత్ సరఫరా చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మండల స్థాయిలో మండల ప్రత్యేక అధికా రులు అన్నీ శాఖల అధికారులను సమన్వయ పరుస్తూ సమావేశం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎట్టిపరిస్థితుల్లో వరదల వల్ల నష్టం కలగకుండా చూడాలని తెలిపారు. ఈ సమావేశంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, ఇరిగేషన్, నేషనల్ హై వే, ఆర్ అండ్ బి, పంచాయితీ రాజ్, విద్యుత్ అధికారులు, తహసిల్దారులు, ఎంపీడీవోలు, ఎం పి ఓ లు పాల్గొన్నారు

### సరస్వతీ పుష్కరాలకు వచ్చే వాహనాలు

## వన్ వే ద్వారా దారి మళ్లింపు...

### నిబంధనలు పాటించాలన్న జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



**కాళేశ్వరం, మే 21, ప్రభాతవార్త** సరస్వతీ పుష్కరాలకు వాహనాల రద్దీ విపరీతంగా పెరిగిపోవడంతో కాళేశ్వరం రూట్‌ను వన్‌వేగా మార్చినట్టు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే పేర్కొన్నారు. బుధవారం కాళేశ్వరంలో భారీ వర్షం కురవ్వడతో పాటు నేటి నుంచి పుష్కరాలు ముగిసేవరకు ట్రాఫిక్‌ను దృష్టిలో పెట్టుకుని క్షేత్ర స్థాయిలో తిరిగిన ఎస్పీ వన్‌వే చేశారు. హైదరాబాద్, వరంగల్ నుంచి ఆపై ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలు భూపాలపల్లి, కాట్నార, మహదేవపూర్, అన్నారం స్తూపం మీదుగా చంద్రుపల్లి, మద్దులపల్లి మీదుగా మీదుగా కాళేశ్వరం చేరుకోవాలనీ, తిరుగు ప్రయాణంలో కాళేశ్వరం నుంచి మహాదేవపూర్ మీదుగా తమ గమ్య స్థానాలకు వెళ్లాలని, కరీంనగర్ నుంచి వచ్చే వాహనాలు మంథని, కాట్నార, మహదేవపూర్ అన్నారం స్తూపం మీదుగా చంద్రుపల్లి, మద్దులపల్లి మీదుగా కాళేశ్వరం చేరుకోవాలనీ, తిరుగు ప్రయాణంలో కాళేశ్వరం నుంచి మహాదేవపూర్ మీదుగా తమ గమ్య స్థానాలకు వెళ్లాలని, మహారాష్ట్ర, ఛత్తీస్గడ్, ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్ నుంచి వచ్చే వాహనాలు సిరోంచ, అంతర్ రాష్ట్ర బ్రిడ్జి మీదుగా కాళేశ్వరం చేరుకోవాలని, తిరుగు ప్రయాణంలో అదే రూట్లో సురక్షి తంగా చేరుకోవాల నీ అన్నారు. పుష్కరాలకు వచ్చే వాహనదారులు, పోలీసులకు సహకరిం చాలని, భక్తులకు ఇబ్బంది లేకుండా పటిష్ఠ చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు.

### ఫ్రెండ్లీ పోలీసింగ్ టాప్ 10లో

## పసర పోలీస్ స్టేషన్ కు చోటు

### తెలంగాణ రాష్ట్ర డిజిపి చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న పసర ఎస్ ఐ కమలాకర్

**గోవిందరావుపేట ప్రభాతవార్త.** తెలంగాణ రాష్ట్రంలో 710 పోలీస్ స్టేషన్లో ఉన్నాయి. రాష్ట్రంలోని అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో ప్రజల అభిప్రాయం సేకరణ చేయగా, రాష్ట్రంలోనే ఫ్రెండ్లీ పోలీసింగ్ టాప్ (10) లో పసర పోలీస్ స్టేషన్ కు చోటు దక్కింది. తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందజేశారని ఎస్. ఐ. అచ్చు కమలాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ ఐ కమలాకర్ మాట్లాడుతూ, ప్రజలకు ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థ ద్వారా అందుబాటులో ఉంటున్నామని తెలిపారు. అత్యుత్తమ సేవలు కనబరిచిన, ఎస్, హెచ్, ఓ ల కొరకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రజల అభిప్రాయ సేకరణ చేయగా, రాష్ట్రంలోనే టాప్ 10 పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ లలో ములుగు జిల్లా నుండి పసర పోలీస్ స్టేషన్ ఎస్ఐ కమలాకర్ చోటు దక్కడం ఆనందంగా ఉందన్నారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ, ట్రాఫిక్ నిబంధనలను తెలిసే విధంగా ప్రజలకు అవగాహన కల్పించామని, 163 వ జాతీయ రహదారి పై ద్విచక్ర వాహనాలు నడిపే వారికి, తలకు హెల్మెట్ ఉండాలని, ఆటో డ్రైవర్లకి, లారీ డ్రైవర్ల కి ముందుగా వెళుతున్న వాహనాలని ఓవర్ ట్రాక్ తో చేయకూడదని, అవగాహన కల్పించామని, జాతీయ రహదారిపై ప్రమాదాలు చాలావరకు నియంత్రణలో తీసుకొచ్చామని అన్నారు. మండల వ్యాప్తంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. గ్రామాలలో యువతకు ఆన్లైన్ బెట్టింగులు, మత్తు పదార్థాలకు బానిస కాకూడదని, ఉక్కు పాదం మోపి అవగాహన కార్యక్రమాలు చేపట్టామన్నారు. యువత గేమ్స్ ఆడే విధంగా గ్రామాలలో స్పోర్ట్స్ కిట్లకు సంబంధించిన కిట్లు పంపిణీ చేశామని అన్నారు. ప్రజలతో మమేకమోతూ ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థకు మారుపేరులా నిలిచిన పస్ర ఎస్సై కమలాకర్, తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్, చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న సందర్భంగా, జిల్లా ఉన్నతాధికారులు తోటి అధికారులు పస్ర ఎస్సై కి అభినందనలు తెలియజేశారు. అనంతరం ఎస్సై తనకు ఎల్లవేళలా అండగా ఉన్న ఉన్నతాధికారులకు తనకు సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.



## విద్యార్థి దశలో ప్రాథమిక విద్య ఎంతో కీలకం

**ప్రముఖ కవి, విద్యావేత్త, గ్రంథాలయ ఉద్యమకర్త కాసుల రవికుమార్**

*కొత్తగూడ మే 21 ప్రభాతవార్త*

కొత్తగూడ, గంగారం మండలాలకు చెందిన ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు జరుగుతున్న శిక్షణా శిబిరం కె. జి. బి. వి. పోలారం లో ప్రముఖ విద్యావేత్త, కవి, గ్రంథాలయ ఉద్యమకర్త కాసుల రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కొత్తగూడ ఎంఈఓ గుమ్మడి లక్ష్మీనారాయణ, గంగారం ఎంఈఓ ఆరోజు రమాదేవిల పర్యవేక్షణలో నిర్వహించబడుతున్న ఈ శిక్షణా శిబిరాన్ని ఉద్దేశించి కాసుల రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశలో ప్రాథమిక విద్య ఎంతో కీలకమైనదని అన్నారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు ఆంగ్లంలో మెలకువలను తెలియజేస్తూ, వాటిని ఎలా బోధించాలో ఉపాధ్యాయులకు వివరించారు.లెర్నింగ్ బై డూయింగ్ పద్ధతి ద్వారా విద్యార్థులలో బోధనా సామర్థ్యాలను పెంపొందించాలని ఆయన అన్నారు.విద్య ద్వారా మాత్రమే వ్యక్తి జీవితంలో సమాజంలో సమూలమైన మార్పు వస్తుందని అన్నారు. ఏజెన్సీ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి ప్రయత్నిస్తున్న ప్రతి ఉపాధ్యాయుడు గొప్పవాడేనని అన్నారు. ఏం ఈ ఓ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుడి పాత్ర కీలకమైందని, ఏ విద్యార్థిపై శ్రద్ధ వహించినా భవిష్యత్ పై ప్రభావం పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంఈఓ లు లక్ష్మీనారాయణ, రమాదేవిలు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య, చంద్రయ్య, కన్నయ్య, శ్రీనివాస్, ఆర్పీలు బత్తుల శ్రీనివాస్, సువర్ణపాక కృష్ణ, జోగ సంపత్, స్రవంతి, అరుణ, వేణు, సంపత్ రావు, లక్ష్మీ, సౌజన్య, ఆది నారాయణ, రాము, హిమ బిందు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. తదనంతరం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కాసుల రవికుమార్ ను ఘనంగా సన్మానించి అభినందించారు.



## కాకతీయ కళను ప్రతిబింబిస్తున్న వరంగల్ రైల్వే స్టేషన్.....

**25.41 కోట్లతో వరంగల్ రైల్వే స్టేషన్ రూపకల్పన మరియు అభివృద్ధి ...**

**వరంగల్ రైల్వే స్టేషన్ అమృత్ భారత్ పథకంలో అభివృద్ధి...**

**కాకతీయ కళతో ఆభరణం చేసిన ఎంట్రన్స్ డిజైన్...**

**ఆధునిక సౌకర్యాలతో పాటు సేఫ్టీ, శుభ్రతకు ప్రాధాన్యం...**

**ప్రయాణికుల కోసం లిఫ్టులు, ఎస్కలేటర్లు, రాంపులు ఏర్పాటు...**

**31 వేల పైగా ప్రయాణికులకు మెరుగైన సేవల అందుబాటు ....•**

*వరంగల్ కలెక్టరేట్ మే 21 ప్రభాత వార్త ....*

వరంగల్ రైల్వే స్టేషన్ రూపురేఖలు పూర్తిగా మారాయి. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "అమృత్ భారత్ స్టేషన్ పథకం"లో భాగంగా, ఈ చారిత్రక స్టేషన్‌ను రూ. 25.41 కోట్లతో ఆధునికంగా మలిచారు.కాకతీయుల శిల్పకళను ప్రతిబింబించేలా ముఖద్వారాన్ని ప్రత్యేక శైలిలో నిర్మించారు. ఏనుగుల శిల్పాలు, కళాత్మక స్తంభాలు ప్రయాణికుల మనసును మురిపిస్తున్నాయి. గ్రానైట్ ఫ్లోరింగ్, విశాలమైన వెయిటింగ్ హాల్స్, ఆధునిక ఫర్నిచర్‌తో స్టేషన్ పూర్తిగా కొత్త రూపాన్ని సంతరించుకుంది.ప్రయాణికుల సౌలభ్యం కోసం మూడు లిఫ్టులు, నాలుగు ఎస్కలేటర్లు ఏర్పాటు చేయగా, వృద్ధులు మరియు దివ్యాంగుల కోసం ప్రత్యేక రాంప్‌లను కూడా ఏర్పాటు చేశారు. రాత్రివేళ ఎల్ఈడి వెలుగుల్లో స్టేషన్ మరింత ఆకర్షణీయంగా మారుతోంది. స్టేషన్ ప్రాంగణమంతా డిజిటల్ డిస్‌ప్లే బోర్డులు, సమాచార సూచికలతో నిండి ఉంది. గోడలపై పల్లె జీవనశైలి చిత్రాలు, భారతీయ సంప్రదాయ కళలు దర్శనమిస్తున్నాయి. "ఐ లవ్ వరంగల్" సెల్ఫీ పాయింట్ సందర్శకులను ఆకట్టుకుంటోంది.రోజూ సుమారు 31,000 మంది ప్రయాణికులు ఈ స్టేషన్‌ను ఉపయోగిస్తుండగా, 130 రైళ్ల రాకపోకలతో ఇది ఒక కీలక రైల్వే హబ్‌గా ఎదిగింది. సుమారు రూ. 41 కోట్ల ఆదాయాన్ని రైల్వే ఈ స్టేషన్ ద్వారా పొందుతోంది.ఎయిర్‌పోర్ట్ స్థాయిలో రూపుదిద్దుకున్న ఈ స్టేషన్ ఇప్పుడు ప్రతి ప్రయాణికునికీ కొత్త అనుభూతిని అందిస్తోంది. చరిత్ర, సంస్కృతి, ఆధునికత మేళవింపుతో వరంగల్ స్టేషన్ నిజమైన ఆదర్శంగా నిలుస్తోంది.



## కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం కిట్లు అందచేత

*బచ్చన్నపేట, మే21 ప్రభాతవార్త:*

కాటమయ్య రక్షణ కవచం కిట్లను కల్లుగీత కార్మికులకు ప్రమాదసమయంలో రక్షణ కవచంగా నిలుస్తాయి అని బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి బి. రవీందర్ అన్నారు. మండల కేంద్రంలో కాటమయ్య రక్షణ కవచం కిట్లను కల్లుగీత కార్మికులకు అందించారు. బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి బి. రవీందర్ , ఎంపీడీవో మల్లికార్జున్ జిల్లా కోఆర్డినేటర్ బాల్నే వెంకట మల్లయ్య బుధవారం బచ్చన్నపేట మండలంలోని గ్రామాలలో బచ్చన్నపేట కొన్నె, ఇటిక్యాలపల్లి, సల్వాపూర్ , నాగిరెడ్డిపల్లి , రామచంద్రపురం, బసిరెడ్డిపల్లి , కేశిరెడ్డిపల్లి, బండనాగారం, కట్కూర్ కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం కిట్లను అందజేయడం జరిగింది. వారితోపాటు జూనియర్ అసిస్టెంట్ ఇల్ల కుమారస్వామి, వి. శేఖర్, గడ్డం సురేష్, ట్రేనర్స్ వడ్లకొండ వెంకటేష్, కెజికెఎస్ .బొమ్మెన రాజయ్య, మండల అధ్యక్షులు యాదండ్ల వరంధామ, పంచరాజు సెక్రటరీ భరత్, బైరగోని బలరాములు, టి సి ఎస్ అధ్యక్ష కార్యదర్శులు గూడెపు తిరుపతి, కక్కర్ల రాజు బత్తిని యాదగిరి బత్తిని రవి, రమేష్ యాదన్న శ్రీనివాసు, తీగల దయాకర్, నేరెళ్ల రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.



## కంప్యూటర్ యుగానికి భవిష్యత్తు ఉందని ఆనాడే గుర్తించిన రాజీవ్ గాంధీ

*బచ్చన్నపేట, మే21 ప్రభాతవార్త:*

గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థిని, యువకులకు కంప్యూటర్ యుగానికి భవిష్యత్తు ఉందని ఆనాడే గుర్తించిన రాజీవ్ గాంధీ అని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జంగిటి విద్యానాథ్ కొనియాడారు.జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు మండల ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, బచ్చన్నపేట పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మాచారి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జంగిటి విద్యానాథ్ బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ 34 వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం బచ్చన్నపేట మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, వృద్ధులకు, బాలింతలకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పిన్నింటి నారాయణరెడ్డి, మాజీ ఎంపిటిసి లు నల్లగొనిపుష్ప బాలకిషన్ , ఎండి మసూద్ ,మాజీ సర్పంచులు గిద్దల రమేష్, పిన్నింటి బాపురెడ్డి ,జిల్లా ఓ బి సి వైస్ ప్రెసిడెంట్ చెరుకూరి శ్రీనివాస్, బచ్చన్నపేట గ్రామ ఉపాధ్యక్షుడు గంధ మల్ల క్రిష్టయ్య సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## పిడుగు పడి యువకుడు మృతి

*గూడూరు, మే 21, ప్రభాతవార్త*

మండలంలోని గుండెంగ గ్రామానికి చెందిన మైదం ప్రభు (38) అనే యువకుడు పిడుగుపాటుకు గురై మృతి చెందిన సంఘటన బుధవారం సాయంత్రం జరిగింది. స్థానికులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగించే ప్రభు బుధవారం సాయంత్రం గ్రామ శివారులోని రైతు వేదిక భవనం వైపు బహిర్భూమికి వెళ్లాడు. అదే సమయంలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం రావడంతో వర్షంలోనే రోడ్డుపై నడుచుకుంటూ వస్తున్న ప్రభుపై పిడుగు పడడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. ఈ సంఘటనపై కుటుంబ సభ్యులు స్థానిక పోలీసులకు సమాచారమందించారు.



## ఉరుములు మెరుపులతో భారీ వర్షం

## పిడుగుపడి ఒకరు మృతి

## పలుచోట్ల విద్యుత్ అంతరాయం

## తడిసిన ధాన్యం

## రైతు కంట కన్నీరు..

*కొత్తగూడ మే 21 ప్రభాతవార్త*



ంలో నిలో రోకళ్ళు పలిగే అంత ఎండ కొడుతుందని పెద్దలు చెబుతూ ఉంటారు.. అలాంటిది బుధవారం మధ్యాహ్నం ఉరుములు మెరుపులతో కూడిన భారీ గాలివీచు కుంట్లు వర్షం పడటంతో మండలంలో ని ఓటాయి గ్రామా నికి చెందిన ఏశబోయిన చేరాలు (65) గొర్రెల కాపరి పిడుగు పాటుకు మృతి చెందాడు. గుంజేడు గ్రామంలో పిడుగు తాకిడికి విద్యుత్ వైర్లు తెగి దంతో అంతరాయం ఏర్పడింది. అలాగే మొగుళ్లపల్లిలో చెట్టు కూలి భారీ ప్రమాదం తప్పింది. కొత్తగూడ గ్రామపంచాయితీలోని గాంధీనగరం జిసిసి కొనుగోలు కేంద్రం వద్ద రైతులు ఆరబెట్టిన ధాన్యం ఒక్కసారిగా భారీ వర్షం రావడంతో ధాన్యం తడిచింది రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన పంట చేతికంది అమ్మడానికి సిద్ధంగా ఉంచిన ధాన్యం తడిచి పోవడంతో రైతులు కన్నీరు పెట్టుతున్నారు. ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి..

**జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా**

*జనగామ టౌన్, మే 21 ప్రభాతవార్త:*

రానున్న రెండు రోజుల్లో జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చెరువులు కాలువల వద్ద జాగ్రత్తగా ఉండాలని.. వర్షం కురుస్తున్న సమయంలో చెట్ల కింద ఉండరాదన్నారు.గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికారులు అందరూ అప్రమత్తం గా ఉండాలని, ఏమైన ఇబ్బందులు ఎదురయ్యాయని తమ దృష్టి కి వస్తే వెంటనే స్పందించాలన్నారు ధాన్యం కుప్పలు తడవకుండా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు వెంటనే తగు చర్యలు తీసుకోవాలన్నారు.






# సరస్వతి పుష్కరాలలో సింగరేణి రెస్క్యూ సిబ్బంది సేవలు ప్రశంసనీయం



కాళేశ్వరం, మే 21, ప్రభాతవార్త : ఘనసరస్వతి పుష్కరాల సందర్భంగా జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవ్ పూర్ మండలం కాళేశ్వరంలో ఈ నెల 15వ తేదీ నుండి 26వ తేదీ వరకు జరుగనున్న సరస్వతి పుష్కరాలలో పుష్కర ఘాట్ వద్ద భక్తుల భద్రత కోసం ప్రత్యేకంగా నియమించబడిన సింగ రేణి రెస్క్యూ సిబ్బంది 35 మంది అత్యుత్తమంగా సేవలందిస్తున్నారు. పుష్క రాల ప్రారంభం నాటి నుండి ఇప్పటివరకు అస్వస్థతకు గురైన ఎందరో భక్తు లను సురక్షితంగా 108 వాహనం వద్దకు తరలిస్తున్నారు. కొన్ని సందర్భాల లో ఎవరైనా భక్తులు గోదావరి ప్రవాహంలో చిక్కుకున్న వారిని సైతం రక్షిం చడానికి కావలసిన రెస్క్యూ సామాగ్రితో సిద్ధంగా ఉన్నారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సింగరేణి రెస్క్యూ సిబ్బంది టీం సభ్యుల సేవలను అభినందిం చారు. పుష్కరాల సందర్భంగా అత్యధిక సంఖ్యలో భక్తులు హాజరవుతున్న నేపథ్యంలో, రెస్క్యూ సిబ్బంది 24 గంటలూ అప్రమత్తంగా విధులు నిర్వహి స్తూ నీటిలో చిక్కుకునే ప్రమాదాల నుంచి భక్తుల రక్షణతో పాటు ప్రాథమిక వైద్య సేవలు అందించడానికి కృషి చేసున్నారని కలెక్టర్ అభినందించారు.

# జల్లులలో నడుచుకుంటూ స్టాళ్లను పరిశీలించిన జిల్లా బాస్‌లు




ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో : వర్షపు జల్లులలో నడుచుకుంటూ స్టాళ్ల పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే స్టాళ్లను పరిశీలించిన సందర్భంగా చిట్యాల మండలం జూకల్ గ్రామానికి చెందిన మధు యంత్రం ద్వారా మొక్కజొన్న కంకులు కాల్చే విధానం, ఉడికించే విధానాన్ని పరిశీలించి రుచి చూసిన అనంతరం బాగా ఉంది అంటూ ప్రశంసించారు. ఇలాంటివి మహిళా సంఘాల ద్వారా ప్రమోట్ చేయాలని డీఆర్డీఓ కు సూచించారు. వైద్య శాఖ ఏర్పాటు చేసిన అత్యవసర వైద్య కేంద్రాన్ని పరిశీలించి రోజుకు ఎంతమందికి వైద్య సేవలకు వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. సెర్ప్ ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి మహిళలు ఏర్పాటు చేసిన స్టాలు పరిశీలించి పర్యావరణానికి హాని చేయని, భూమిలో కలిసిపోయే కవర్ల పరిశీలించారు. ఇలాంటి కవర్ల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పనకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్ ఇన్ స్టా బ్రూ ఏర్పాటు చేసిన స్టాల్ వద్ద ఇన్ స్టా కాఫీని రుచి చూశారు. స్టాళ్లలో మంచినీటి సరఫరా ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఓ నరేష్, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈ ఈ నిర్మల పాల్గొన్నారు.



## ఘనంగా నాయిని శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

### కేక్ కట్ చేసిన మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు

కాటారం, మే 21, ప్రభాతవార్త : కాటారం మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్ జన్మదిన వేడుకలు కాటారంలోనీ వారి స్వగృహంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిధిగా రాష్ట్ర మంత్రివర్యులు శ్రీధర్ బాబు హాజరు అయ్యారు. వీరి సమక్షంలో నాయిని శ్రీనివాస్ కేక్ కట్ చేసారు. మంత్రివర్యులు శ్రీధర్ బాబు శ్రీనివాస్ కి శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ తినిపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, మహిళా మండల అధ్యక్షురాలు జాడి మహేశ్వరీ, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దళితులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి

### తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్



కాటారం, మే 21, ప్రభాతవార్త : దళితులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ డిమాండ్ చేశారు. బుధవారం ఆటారం మండల కేంద్రంలో పీక కిరణ్ మాట్లాడుతూ..మే నెల 12వ తేదీన బుద్ధ పూర్ణిమ రోజు నిర్మల్ జిల్లా ముధోల్ గ్రామంలో ప్రభుత్వ భూమిలో బుద్ధ విగ్రహాన్ని స్థాపించి బుద్ధ జయంతి ఉత్సవాన్ని నిర్వహిస్తున్న బుద్ధిష్టులైన దళితుల పైన ముధోల్ గ్రామానికి చెందిన కొంతమంది దాడి చేసి దౌర్జన్యం చేసి గాయపరిచిన వారి పైన ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సంఘటనపై సమగ్ర విచారణ జరిపి బుద్ధుని అభిమానులు, బుద్ధిస్టులు అయిన దళితులకు ప్రభుత్వము అన్ని విధాల అండదండగా ఉండాలని, వారి కోరిక మేరకు ప్రభుత్వ భూమిలో బుద్ధుని విగ్రహం స్థాపించుటకు వారికి సహకరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ముధోల్ గ్రామంలో గ్రామ ప్రజలను రెచ్చగొట్టి, ప్రజల మధ్యన కులమత విభేదాలు సృష్టిస్తున్న అరాచక శక్తుల పైన వెంటనే పోలీస్ యంత్రాంగం సమగ్ర విచారణ జరిపి దళితులపై దాడి చేసిన వారి పైన వెంటనే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని పీక కిరణ్ కోరారు.

## కొనసాగుతున్న ప్రాథమిక స్థాయి శిక్షణ కార్యక్రమాలు..

కాటారం, మే 21, ప్రభాతవార్త తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎఫ్ ఎల్ ఎన్ ప్రాథమికస్థాయి శిక్షణా కార్యక్రమం కాటారం మండలంలోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో రెండవ రోజు విజయవంతం చేయడం జరిగింది. ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ ఏఎం ఓ లక్ష్మణ్ హాజరు అయ్యారు. మండల విద్యాధికారి శ్రీదేవి అధ్యక్ష తన రిసోర్స్ పర్సన్ ల పర్యవేక్షణలో అట్టహాసంగా ప్రారంభమైంది. సమావే శాన్ని ఉద్దేశించి డిఈఓ మాట్లాడుతూ..మారుతున్న కాలానికి అనుగుణంగా బోధనల్లో మార్పులు చేసుకుంటూ, నాణ్యమైన విద్యను అందించడానికి శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వివిధ సబ్జెక్టుల ఎమ్మార్పిలు, కాటారం మండల ప్రాథమికస్థాయి ఉపాధ్యాయులు, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.



# పెద్దపల్లి ఎంపీకి పుట్ట మధుకు మధ్య ఉన్న సంబంధం ఏంటి..?

### పెద్దపల్లి ఎంపీపై ప్రేమ ఎందుకో తెలపాలి.. కాంగ్రెస్ పార్టీమహిళా మండల అధ్యక్షురాలు జాడి మహేశ్వరి



కాటారం, మే 21, ప్రభాత వార్త : పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకి పుట్ట మధుకు ఉన్న సంబంధం ఏంటని కాంగ్రెస్ పార్టీమహిళా మండల అధ్యక్షురాలు జాడి మహేశ్వరి ప్రశ్నించారు. కాటారం మండలకేంద్రంలో మాట్లాడుతూ..మీ వాలకం చూస్తుంటే 2023 ఎమ్మెల్యే ఎన్నికల్లో మంథని నియోజకవర్గంలో ఖభాలీలను,కట్టప్పలను తయారు చేసింది మీరేనా అని ప్రశ్నించారు.? అందుకు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ సహాయ సహకారాలు తీసుకున్నారా అని అన్నారు. మీకు దళితుల పట్ల ఉన్న కపట ప్రేమను వోలకపోస్తున్నారా అని అన్నారు. 2014 లో ఎమ్మెల్యే కాగానే మంథని నియోజకవర్గంలో జరిగిన నాలుగు దళిత హత్యల్లో ఆరోపణలు ఎదుర్కొన్నది మీరు కాదా అన్నారు.? ఇప్పటికే ఎస్ సి,ఎస్ టి,బిసి,మైనారిటీ వర్గాలు రాజ్యాంగంలోని హక్కులను విధులను పొందుతూ రాజ్యాంగం పట్ల పూర్తి అవగాహన కలిగి ఉన్నారన్నారు. ఒక వేళ ఎవరికి అయిన ఇబ్బందులు కలిగితే, మీ దొరల ప్రభుత్వ హయాంలో జరిగినట్లు కాకుండా.. ప్రజలు స్వేచ్ఛగా చట్టాన్ని ఆశ్రయించి పోలీస్ స్టేషన్ల ద్వారా కోర్టుల ద్వారా న్యాయాన్ని పొందుతూ, సమాజంలో గౌరవంగా ప్రశాంతమైన జీవనాన్ని సాగిస్తున్నారన్నారనేది మీకు తెలుసుకదా అన్నారు. మంథని నియోజకవర్గ ప్రాంతంలో ఇలాంటి స్వేచ్ఛాయుత వాతావరణాన్ని కల్పించి ఎస్ సి, ఎస్టీ,బీసీ,మైనారిటీలు సమాజంలో ఆత్మగౌరవం తో ధైర్యంగా బ్రతుకుతున్నారంటే దానికి కారణం దుద్దిళ్ల శ్రీధర్ బాబు కాదా అన్నారు. ఈప్రాంతంలో ఇప్పటికి మీ ప్రభుత్వం నియమించిన కొందరు పోలీస్ అధికారులు విధులు నిర్వర్తిస్తూ రాజ్యాంగాన్ని రక్షిస్తున్నారని, మీరు నియమించిన చట్ట పరిరక్షణ అధికారులపైన మీకు నమ్మకం లేదా అన్నారు. ఈ ప్రాంతంలో ఇప్పుడు రాజ్యాంగ ఉల్లంఘనలు జరుగుతున్నాయని ఆరోపిస్తున్న పుట్ట మధు మీ హయాంలో ఈ అధికారుల చేత ఎన్ని రాజ్యాంగ ఉల్లంఘనలు చేపించారన్నారు. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకి ప్రోటో కాల్ లో నిజంగా అవమానం జరిగితే పార్లమెంటు ప్రివిలేజీ ఎథిక్స్ కమిటీకి లేదా కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేయాలి కానీ ఇక్కడ పుట్ట మదుకు,బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు వంశీ పిర్యాదు చేసినట్టు బట్టలు చింపుకుంటున్నారు ఎందుకోనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నిర్ణయం మేరకు కట్టుబడి ఎంపీ ఎన్నికల్లో గడ్డం వంశీ కృష్ణ గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి గెలిపించింది దుద్దిళ్ల శ్రీధర్ బాబు మరియు శ్రీను బాబు వారి ఆదేశాలతో మంథని నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు కాదా అని అన్నారు. వంశీ కృష్ణ వాళ్ళ పెద్దనాన్న నియోజకవర్గం బెల్లంపల్లి లో 21,000 వేల మెజారిటీ, వాళ్ళ నాన్న నియోజకవర్గం చెన్నూరులో 24,000 మెజారిటీ మాత్రమే వస్తే మంథని నియోజకవర్గంలో శ్రీధర్ బాబు,శ్రీను బాబు భరోసాతో 53,000 వేల అత్యధిక మెజారిటీ ఇచ్చి వంశీ విజయంలో ప్రధాన భూమిక పోషించిన ఘనత శ్రీధర్ బాబు మరియు శ్రీను బాబు గారిది కాదా అని అన్నారు. మంథని నియోజకవర్గం లోని బీఆర్ఎస్ పార్టీ కి చెందిన నాయకులకు మరియు కార్యకర్తలకు గడ్డం వంశీ విషయంలో గజ్జికి లేని దురద జాలిమ్ లోషన్ కు ఎందుకన్నారు. బహుజనవాదం, ప్రజాస్వామ్యం,రాజ్యాంగం అని పెద్దపెద్ద పదాలు పలికే మీరు.. మీకు రాజ్యాంగం మీద నిజంగా గౌరవమే ఉంటే మీరు అధికారంలో ఉన్నప్పుడు జరిగిన వామన్ రావు,నాగమణి అడ్వకేట్స్ దంపతుల హత్యల కేసులో ఎందుకు పారిపోయారన్నారు.? పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ ప్రోటోకాల్ వివాదం యాడ్ ఏజెన్సీ పొరపాటు వల్ల జరిగిందని, దాన్ని సరి చేసి వివాదం సద్దుమనిగిన విషయం మర్చిపోయారా అన్నారు.మంథని నియోజక వర్గంలో దళితులు,గిరిజనులు, బిసిలు,మైనారిటీల పట్ల మీకు లాగా కపట (డూప్) ప్రేమ కాకుండా, బహుజనులంటే దుద్దిళ్ల కుటుంబానికి మొదటి నుండి ఎనలేని గౌరవ మర్యాదలు ఉన్నాయన్నారు. అందుకే దుద్దిళ్ల హయాం లో మంథని నియోజకవర్గంలో బహుజనులు ఆత్మగౌరవంతో ధైర్యంగా భద్రతతో ప్రశాంతంగా జీవిస్తున్నారంటే అందుకు కారణం దుద్దిళ్ల కుటుంబం మాత్రమేనన్నారు. కనుక మీ డూప్ బహుజనవాదం, పసలేని ఆరోపనలు అన్నీ మీ వ్యక్తిగతం మరియు మీ స్వార్థపూరిత రాజకీయ లబ్దికోసం మాత్రమే ఎనని, మీ మాటలను తీవ్రంగా ఖండిస్తూ ఇకనైనా మా పార్టీ అంతర్గత విషయాలపై మీరు మీ పార్టీ నాయకులు, కార్యకర్తలు అరిసి పెడబొబ్బలు పెట్టి బట్టలు చింపుకొని మా కాంగ్రెస్ పార్టీలో ఉన్న దళితుల మధ్య తగా దాలు పెట్టించవద్దని హితవు పలుకుతూ మీ పద్ధతి మార్చుకోవాలని హెచ్చరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహదేవ పూర్, మలహర్ మండల మహిళా అధ్యక్షురాలు, బందెల సత్తమ్మ, కొండ రాజమ్మ పాల్గొన్నారు.

# మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి

## మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి

## మధ్య భారతంలో మారణహోమాన్ని ఆపాలి

## శాంతి చర్చల కమిటి చైర్మన్ జస్టిస్ చంద్ర కుమార్

మే 21, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

పీడిత ప్రజల విముక్తి కోసం గత అర్ధ శతాబ్దం నుండి పోరాటం చేస్తున్న మావోయిస్టులతో చర్చలు జరపడంలో కేంద్ర ప్రభుత్వం తాత్సారం వీడి వెంటనే కాల్పులు విరమణ చేయాలని శాంతి చర్చల కమిటి చైర్మన్ జస్టిస్ చంద్ర కుమార్ డిమాండ్ చేశారు. హనుమకొండ జిల్లా కేంద్రం హరిత కాకతీయ హోటల్ లో శాంతి చర్చల కమిటి ఉమ్మడి జిల్లా ఆధ్వర్యంలో జైసింగ్ రాథోడ్ అధ్యక్షతన బుధవారం జరిగిన ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మధ్య భారతదేశంలో జరుగుతున్న పోలీసులకు నక్సలైట్లకు మధ్య జరుగుతున్న అంతర్ యుద్ధంలో సామాన్య ప్రజలు, అమాయక ఆదివాసీలు చనిపోతున్నారని, ఆరు నెలల పాప, గర్భవతి, ఆహారం కోసం అడవికి వెళ్ళిన ఆదివాసీలు అసువులు బాస్తున్నారని, రాజ్యం తరుపున పోలీసులు సైతం మరణించి మధ్య భారతమంతా నెత్తురోడుతున్నదని అన్నారు. చనిపోతున్న వారిలో ఎవరు మావోయిస్టులో, ఎవరు ఆదివాసీలో తెలియని స్థితి నెలకొన్నదని ఈ మారణహోమాన్ని గమనించిన శాంతి చర్చల కమిటి అభ్యర్థన మేరకు మావోయిస్టు పార్టీ కాల్పులు విరమణ చేసి శాంతి చర్చలకు సిద్ధమని ప్రకటించారని, కేంద్ర ప్రభుత్వం మాత్రం స్పందించకుండా దాడులను మరింత పెంచి సామాన్య ప్రజలను సైతం నిష్కారణంగా చంపేస్తున్నారని, కాల్పుల విరమణ స్థితిలో ఉన్నవాళ్ళను చుట్టుముట్టి చంపేయడం చాలా దుర్మార్గమని విమర్శించారు. భారతదేశంలో రక్తమెందుకు పారాలి? పోలీసులు, సామాన్య ప్రజలు, మావోయిస్టులు ఎందుకు చనిపోవాలని ప్రశ్నించాడు. హక్కుల కోసం పోరాటం జరిగిన నాగాలాండ్, మేఘాలయ, త్రిపుర, అస్సాం, మణిపూర్ ఉద్యమకారులతో చర్చలు జరిపి ఒప్పందాలు చేసుకున్న భారత పాలకులు మావోయిస్టులతో చర్చలు జరిపితే సమస్య ఏంటని ప్రశ్నించారు. కాల్పుల విరమణ, శాంతి చర్చల కోసం కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి లాంటి వాళ్ళను సంప్రదించాలని చూసినా వారు పట్టించుకోవడం లేదని అన్నారు. మావోయిస్టులతో శాంతి చర్చలు జరపడం కోసం ప్రధాని మోడీ, హోం మంత్రి వెంటనే నిర్ణయం తీసుకోవాలని అన్నారు. ఉగ్రవాదులను దేశంపైకి ఉసిగొల్పి అమాకులను చంపుతున్న శత్రు దేశంతో చర్చలు జరుపుతున్న పాలకులు మన దేశ పోరాటయోధులతో ఎందుకు చర్చలు జరపడం లేదో ప్రజలంతా ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. ఛత్తీస్ ఘడ్ లో ఎన్నికల సమయంలో బిజెపి పార్టీ అధికారంలోకి వస్తె మావోయిస్టులతో శాంతి చర్చలు జరుపుతామని మానిఫెస్టోలో పొందుపరచి అందుకు బిన్నంగా ప్రవర్తిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ దుర్మార్గ చర్యల వల్ల మధ్య భారత దేశంలో ఆదివాసీల జీవనం మొత్తం చిన్నాభిన్నమై జీవించే హక్కు కోల్పోతున్నారని అన్నారు. ఇక నుండి ఏ ఒక్కరు చనిపోయినా మోడీ, అమిత్ షా లే బాధ్యత వహించాలని, మధ్య భారత క్రూరత్వానికి బిజెపి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. దేశ భక్తి అంటే దేశంలోని ప్రజలు అభివృద్ధి చెంది సమానత్వం రావాలని, దేశ సంపదను అదానీ, అంబానీ లాంటి కార్పొరేట్లకు కట్టబెట్టడం కాదని అన్నారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసిన పాలకులు రాజ్యాంగ హక్కులను హరించి వేయడాన్ని ఎవరు ఒప్పుకోరని అన్నారు. మావోయిస్టులను చంపిన పోలీసులకు డబ్బులిస్తామని ప్రకటించడం ఏ నీతి అని, ఆర్ ఎస్ ఎస్ నీతి ఇదేనా? ఇది బుద్ధుడు పుట్టిన నేలనా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శాంతి చర్చల కమిటి రాష్ట్ర సభ్యుడు సోమ రామమూర్తి, ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్, ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ, సిద్ధబోయిన లక్ష్మీనారాయణ, చుంచు రాజేందర్, అనిక్ సిద్ధికి, చిల్ల రాజేంద్రప్రసాద్, బొట్ల బిక్షపతి, ప్రొఫెసర్ అన్వర్ ఖాన్ లు మాట్లాడుతూ మావోయిస్టులతో చర్చలు జరిపి భారతదేశంలోని ప్రజలను కాపాడాలని, చర్చలు జరపాల్సిన పాలకులు బేషిజానికి పోరాదని, చర్చలను పాలనలో బాగంగా చూడాలని అన్నారు. ఆపరేషన్ కగార్ ప్రకటించిన తర్వాత మధ్య భారతదేశంలోని ఆదివాసీ ప్రజలను ఇళ్ల నుండి బయటకు రాకుండా నిర్బంధించి కనీస సౌకర్యాలు లేక హింసిస్తున్నారని, ప్రజలను రక్షించాల్సిన పాలకులు మారణహోమానికి పాల్పడుతుంటే పౌర సమాజం మౌనంగా ఉండరాదని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల ఓటు ద్వారా ఎన్నుకోబడిన పాలకులు అదే ప్రజలను చంపడం దుర్మార్గమని, శాంతి చర్చలను సామాన్యుల సమస్యగా చూడాలని అన్నారు. మావోయిస్టు రాజకీయాలకు శాంతి చర్చల కమిటీకి సంబంధం లేదని, సామాన్య ప్రజలను రక్షించడం, మానవ హననాన్ని ఆపడమే శాంతి చర్చల కమిటి లక్ష్యమని అన్నారు. మధ్య భారతంలో జరుగుతున్న పోరాటాన్ని మానవీయ కోణంలో చూడాలని అన్నారు. దాయాది దేశంతో చర్చలు జరపడానికి అఖిలపక్ష కమిటీలను వేసిన కేంద్ర ప్రభుత్వం పట్టింపులకు పోకుండా మావోయిస్టులతో శాంతి చర్చలు జరపడానికి అఖిల పక్ష కమిటీని నియమించాలని డిమాండ్ చేశారు. పౌర సమాజం వివిధ ప్రజా సంఘాల నాయకులు అన్ని ప్రతిపక్ష పార్టీలను సంప్రదించి శాంతి చర్చల కోసం దేశ వ్యాప్త ఉద్యమం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు అబ్దుల్ నబీ, పండుగ శ్రీనివాస్, ఆదినారాయణ, దొమ్మటి ప్రవీణ్ కుమార్, కోండ్ర నర్సింగరావు, మిద్దేపాక ఎల్లన్న, బానోతు మంగీలాల్, ఉదయ్ సింగ్, డాక్టర్ జగదీష్, ముంజాల బిక్షపతి గౌడ్, రాదండి దేవేందర్, నున్న అప్పారావు, సూరం నిరంజన్, ఐతం నగేష్, నలిగింటి చంద్రమోళి, సింగారపు అరుణ, పోతరాజు లక్ష్మీనారాయణ, బౌషెట్టి వెంకన్న, కందుకూరి దేవదాసు, యాకయ్య, వలపదాసు కుమార్, ఆర్ వి చలం, లాజరస్, కల్లెపెల్లి సుభద్ర, వెంకట నాయక్, మర్రి మహేష్, ధబ్బకట్ల సుమన్, పళ్ళకొండ హరికుమార్, చాగంటి కిషన్, ఎర్ర విజయ్, మంగీలాల్ నాయక్, మాన్ సింగ్, బిరుదురాజు శ్రీధర్ రాజు తదితరులు పాల్గొన్నారు.




## ప్రధానోపాధ్యాయులు నాయకత్వ లక్షణాలను పెంచుకోవాలి

*ప్రభాత వార్త, విద్యా విభాగం, హన్మకొండ, మే 21:*

స్థానిక స్కిల్ స్టార్క్ ఇంటర్నేషనల్ పాఠశాల, హనుమకొండలో జరుగుతున్న ప్రధానోపాధ్యాయుల శిక్షణ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి డి. వాసంతి భాగస్వామి అవుతూ శిక్షణ తరగతుల విన్నారు. తదనంతరము ప్రధానోపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగిస్తూ వారు పాఠశాల నాయకత్వ లక్షణాలను పెంచుకోవాలని , పాజిటివ్ ఆటిట్యూడ్ కలిగి ఉంటూ నాయకత్వ లక్షణాలు పునికి పుచ్చుకోవాలని ఆమె కోరారు. తరగతి గది పరిశీలన చేస్తూ, ఉపాధ్యాయులకు మార్గదర్శనం చేయాలని , ప్రతి ప్రధానోపాధ్యాయుడు ఒక తరగతికి బోధన చేయాలని, పాఠశాలలో సదుపాయాల కోసం వారి కృషి అవసరమని ఆమె తెలిపారు. నేషనల్ అచీవ్మెంట్ టెస్టులో మరియు పాఠశాల మోలిక సదుపాయాల కల్పనలో ఉత్తమ మార్గాలు అనుసరించి గుణాత్మక విద్యను పెంచడం మాత్రమే కాక, మోలిక వసతులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించినప్పుడు మన జిల్లా అగ్రగామిగా ఉంటుందని, పర్ఫామెన్స్ గ్రేడ్ ఇండెక్స్ లో కూడా ఉత్తమ స్థానం సాధిస్తుందని ఆమె తెలిపారు. విద్యార్థులకు గుణాత్మక బోధన అందేట్టుగా చూసుకోవడం ప్రధానోపాధ్యాయుల బాధ్యత అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ ఏ. శ్రీనివాస్ , సీఎం ఓ బద్ధం సుదర్శన్ రెడ్డి , రిసోర్స్ పర్సన్ లుగా వ్యవహరిస్తున్న రామకృష్ణ, వేణు ఆనంద్, మనోహర్ నాయక్, రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.






## యువ రాజకీయానికి నవ మార్గదర్శి స్వర్గీయ రాజీవ్ గాంధీ

### కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యుడు సోదా రామకృష్ణ

*పరకాల మే 21 ( ప్రభాత వార్త)*

యువ రాజకీయానికి నవ మార్గదర్శి స్వర్గీయ రాజీవ్ గాంధీ అని కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యుడు సోదా రామకృష్ణ తెలిపారు. బుధవారం రాజీవ్ గాంధీ వర్ధంతిని పరకాల పట్టణంలో ఘనంగా నిర్వహించారు . రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి రాజీవ్ గాంధీ చేసిన సేవలను వారు కొనియాడారు. రాజీవ్ గాంధీ



హయాంలో పేదలకు అండదండగా ఉన్నారని తెలిపారు. నేటి యువత రాజీవ్ గాంధీని ఆదర్శంగా తీసుకొని, దేశ అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. రాజీవ్ గాంధీని స్ఫూర్తిగా తీసుకొని వారి అడుగుజాడల్లో అందరూ నడవాలని పిలుపునిచ్చారు. భారతదేశ ప్రధానిగా రాజీవ్ గాంధీ చేసిన సేవలు మరువలేనివని, దేశంలో యువతకు ఓటుహక్కును కల్పించడంలోను, రాజ్యాంగంలోని 73వ ఆర్టికల్ ద్వారా స్థానిక సంస్థలకు నేరుగా కేంద్ర నిధులు వచ్చే విధంగా కృషి చేశారని, అన్ని కుల, మతాలను సమానంగా ప్రోత్సహిస్తూ పరిపాలన కొనసాగించారని, భారతదేశంలో నెహ్రూ, గాంధీ కుటుంబం చేసిన సేవలను నేడు మోడీ ప్రభుత్వం వక్రీకరించి స్వార్థ బుద్ధితో దేశాన్ని మత పరంగా విభజించి కుల, మతపరమైన పాలన కొనసాగిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి కృష్ణ కాంత్ , జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ బొచ్చు కోమలజెమిని, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మంద శ్యామ్ ,నడికూడ మండల అధ్యక్షుడు అప్పం కుమారస్వామి, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అల్లం శ్రీరామ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, డాక్టర్ బాలకృష్ణ ,మాజీ కౌన్సిలర్ ఏకు రాజు, మాజీ ఎంపిటిసి మల్లారెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బొమ్మ కంటి చంద్రమోళి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మంద నాగరాజ్, మునిగంటి విష్ణువర్ధన్, బొచ్చు మోహన్, బొచ్చు అనంత్, ఒంటేరు వరుణ్, మడికొండ సంపత్, జూపాక కిషన్, బొమ్మకంటిరాజేష్, బొచ్చు సంపత్, బొచ్చు విద్యాసాగర్, బన్నీ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన కమిటీని సన్మానించిన హమాలి సంఘం నాయకులు

*పరకాల మే 21 (ప్రభాత వార్త)*

పరకాల ఎరువులు పురుగుమందులు , విత్తనముల డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని పరకాల పట్టణ హమాలీ సంఘం నాయకులు సన్మానించారు. ఇటీవల అధ్యక్షుడిగాఏకగ్రీవంగాఎన్నికయినా అరుణ ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ సీడ్స్ ప్రొప్రైటర్ గందె వెంకటేశ్వర్లు ,ప్రధాన కార్యదర్శిగా నవత బ్రదర్స్ శివాజీని, కోశాధికారి గా మల్లికార్జున ట్రేడర్స్ ఎర్ర లక్ష్మణ్ ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కమిటీ సభ్యులను పరకాల హమాలి సంఘం తరఫున శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం అధ్యక్షుడు ఆదాము, హమాలీ సంఘం సభ్యులు సామ్యూల్, రమేష్, వెంకట, సుధాకర్, చరణ్ పాల్గొన్నారు.






# భారతీయ ఐటి విప్లవ పితామహుడు రాజీవ్ గాంధీ : మైలా జయరాం రెడ్డి

**మంగపేట మే21, ప్రభాత వార్త :** దివంగత స్వర్గీయ మాజీ ప్రధాన మంత్రి, భారత రత్న రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులఅర్పించిన మంగపేట మండల కాంగ్రెస్ నాయకులు, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌరవ పెద్దలు పైడాకుల అశోక్ సూచనల మేరకు బుధవారం మంగపేట మండల కేంద్రం లో మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు టీవీ హిదాయతుళ్ళ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి హాజరైన మాట్లాడారు. భారతరత్న స్వర్గీయ భారతదేశ మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి రోజున జాతీయ శోక దినంగా పాటిస్తారు ఆగస్టు 20 1944న ముంబైలో జన్మించారు ఆయన ఇందిరా గాంధీ కుమారుడు, నెహ్రూ గాంధీ ఇలా కుటుంబ సభ్యుడు 1984 నుండి 1989 వరకు ప్రధానమంత్రిగా భారతదేశానికి విశిష్ట సేవలు అందించారు అదేవిధంగా రాజీవ్ గాంధీ ఆధునిక భారతదేశ నికి ఆర్కిటెక్గా పేరువొందారు, కమ్యూనికేషన్, టెక్నాలజీ రంగాల్లో విప్లమాత్మకంగా మార్పులు తీసుకొచ్చారు అతని మరణం భారతదేశ చరిత్రలో ఒక మహత్తర నష్టంగా పరిగణించ బడుతుంది అదేవిధంగా భారతదేశంలో కంప్యూటర్లను విస్తృతంగా ప్రవేశపెట్టారు 1984లో కంప్యూటర్ పాలసీ ప్రకటించి ఐటి పరిశ్రమలకు




బీజాలు వేశారు, ఎంటిఎన్ఎల్ టెలికాం డిపార్ట్మెంట్ సోదరులు చేపట్టి ఫోన్ సేవలను మెరుగుపరిచారు, 1980 లోనే ఆర్థిక స్వేచ్ఛకు మార్గం సిద్ధం చేశారు 1991 సంస్కరణలకు పునాది వేశారు, 1985లో ఎస్ ఏ ఏ ఆర్ సి స్థాపనకు కృషి చేశారు స్థానిక సొపరిపాలన బలపరిచారు దేశవ్యాప్తంగా టీవీ ప్రసారాలు ప్రారంభించారు ట్రాక్ మ్యూజిక్ టెలిఫోన్లో వినియోగాన్ని ప్రజాదరణకు తీసుకొచ్చారు, రాజీవ్ గాంధీ ఆధునిక భారతదేశ నిర్మాతగా గుర్తించబడ్డారు ఆయన విధానాలకు 1990లో ఆర్థిక సంస్కరణకు మార్గదర్శ కమయ్యాయి , రాజీవ్ గాంధీ అంటే మార్పు యువశక్తి ఆధునిక భారతదేశ స్వప్నం జయరాం రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమం లోజిల్లా, నియోజకవర్గ, బ్లాక్ కాంగ్రెస్, మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు



## క్రేచ్ పనులను పరిశీలించిన ఏరియా జనరల్ మేనేజర్

**భూపాలపల్లి, మే 21, ప్రభాతవార్త** సంస్థలో మహిళా ఉద్యోగులు రోజు రోజుకు పెరుగుతున్న తరుణంలో వారి సౌకర్యార్థం త్వరలో ప్రారంభించబోయే క్రేచ్ పనులను సంభందిత అధికారులతో కలిసి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి పరిశీలించారు. సంస్థలో మహిళా ఉద్యోగుల సంఖ్య పెరుగుతున్నందున మైన్స్ రూల్స్ ప్రకారం ఈ యొక్క క్రేచ్ ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలియజేశారు. త్వరలో వీటిని ప్రారంభించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం కవింద్ర, డీజీఎం సివిల్ రవి కుమార్, సివిల్ డి వై ఎస్ సి బాలరాజు, పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మృత కుటుంబానికి ఆర్థిక సహాయం



**భూపాలపల్లి, మే 21, ప్రభాతవార్త** భూపాలపల్లి ఏరియాలోనికేటీకే ఫైవ్ ఇంక్లైన్ గని లో జనరల్ మద్దూర్ గా పనిచేస్తున్న పెరుగు రవి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ 19వ తారీకు మణుగూరు రాజీవ్ నగర్ లో రాత్రి మృతి చెందారు. గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ దోర్నాల తిరుపతి ఆధ్వర్యంలో పలువురు నాయకులు పెరుగు రవి కుటుంబా నికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. అలాగే మేనేజ్మెంట్ దాన సంస్కారాలు ఇచ్చే 5000 రూపాయలు వారి కుటుంబానికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వి రాజేందర్, బి వెంకటేష, బి ప్రవీణ్, ఈ శ్రీధ ర్, ఎండి యూసఫ్, శ్రీనివాస్, జి వెంకటేశ్వర్లు, తోటి కార్మికులు పాల్గొన్నారు

## సరిహద్దుల సమస్యలు త్వరగా పరిష్కరించాలి

### సిపిఐ పార్టీ జిల్లా సమితి సభ్యులు ముత్యాల రాజు

**ములుగు, మే 21, ప్రభాతవార్త :** సిపిఐ పార్టీ జిల్లా సమితి సభ్యులు ముత్యాల రాజు, రైతు కంకల రమేష్, లు అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) మహెంధర్జీ కి వినతిపత్రం అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా ముత్యాల రాజు కంకల రమేష్ లు మాట్లాడుతూ వెంకటాపూర్ మండలాన్ని భూభారతి పైలెట్ ప్రాజెక్టుగా ప్రకటించడం అద్భుతం కానీ సరిహద్దుల సమస్యలు పరిష్కరించడంలో అధికారులు అలసత్వం అవలంబిస్తున్నట్లుగా ఉంది అన్నారు దాని మూలాన రైతులు ఘర్షణలకు గురౌతున్నారు అన్నారు, కనుక వెంటనే లింగాపూర్ వద్ద గల భూములకు వెంటనే ఉమ్మడి సర్వే నిర్వహించాలని కోరారు, అలాగే ఆ ప్రాంతంలో గల ఒక చెరువును కబ్జా చేసి పట్టాగా మార్చుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు వెంటనే రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకొని చెరువును రక్షి ంచాలని కోరారు, అలాగే గతంలో 30 సంవత్సరాల క్రితం 1859 సర్వే నంబర్ లో ఎస్సీ కార్పోరేషన్ ద్వారా కొనుగోలు చేసి ఎస్సి రైతులకు పంపిణీ చేశారు. అలాంటి భూమిలోకి పాత పట్టేధారు పేరు మీద ఖబ్జా లోకి రావడానికి కొందరు ప్రయత్నాలు చేస్తున్నారు. కనుక రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి అలాంటి ఖబ్జా రాయుల్ల పై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు లేని పక్షంలో కాస్తులో ఉండే రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుంది అన్నారు. కనుక అధికారులు అవినీతికి తావులేకుండా చర్యలు తీసుకోవాలని




## కలెక్టర్‌ను కలిసిన జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్

**ములుగు, మే 21, ప్రభాతవార్త :** ఇటీవల భూపాలపల్లి జిల్లా నుండి ములుగు జిల్లాకు బదిలీపై వచ్చిన జిల్లా ఉద్యానవన శాఖ అధికారి డి. సంజీవరావు బుధవారం విధుల్లో చేరారు. విధుల్లో చేరిన అనంతరం ఆయన జిల్లా కలెక్టరేట్ కు వెళ్లి ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.



## ఘనంగా హనుమాన్ భక్తుల విరుముడి



**మంగపేట మే 21, ప్రభాతవార్త,** మంగపేట మండలంలోని కమలాపురం గ్రామ శివారులో ఉన్న శ్రీభక్తాంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ భక్తుల మాల విరుమూడి కార్యక్రమాన్ని భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుండే పూజారి ఈశ్వర్ఆనంద్ శర్మ ఆధ్వర్యం లో పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఆంజనేయ స్వామి కి అభిషేకం చేశారు. భక్తులు, వారి కుటుంబ సభ్యులు ఆలయానికి పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. హనుమాన్ భక్తులకు భోజన ఏర్పాట్లు చేశారు ఈ కార్యక్రమంలో గురుస్వామి లింగంపల్లి శ్రీనివాస్, హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.



## దేశానికి సాంకేతికను తీసుకువచ్చింది రాజీవ్ గాంధీ

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ.



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** దేశానికి సాంకేతికతను తీసుకువచ్చింది రాజీవ్ గాంధీనేనని, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణ వద్ద, ఇందిరాగాంధీ విగ్రహం వద్ద మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భముగా కాంగ్రెస్ పార్టీ గోవిందరావుపేట మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ విచ్చేసి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా వెంకటకృష్ణ మాట్లాడుతూ, దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్‌గాంధీ నే అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సరసాన భారతదేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తు చేశారు. దేశంలో బీదరికాన్ని పారద్రోలి సమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికీ మరవలేమని కొనియాడారు. ఆధునిక భావాలు, నిర్ణయాత్మక శక్తి కలిగిన రాజీవ్‌గాంధీ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞాని అని ప్రపంచంలో సుస్థిర స్థానం సంపాదించుకున్నారు. తన ప్రధాన ఆశయాలలో భారత ఐక్యతను పరిరక్షి స్తూనే దేశాన్ని 21వ శతాబ్దంలోకి తీసుకువెళ్ళడం ముఖ్యమైనదని, రాజీవ్ పదేపదే చెబుతూండేవారని అన్నారు. భారత దేశంలో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేశాడని రాజీవ్ గాంధీ ని కొనియాడా రు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖా జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎస్.సి.సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, కాంగ్రెస్ పార్టీ మండల రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, యూత్ నాయకులు, మహిళా నాయకు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## కాలువ పనుల్లో నాణ్యత పాటించాలి

**ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం),ప్రభాత వార్త:** ములుగు జిల్లా వెంకటాపురం(నూగూరు) మండలంలో కల్లెక్టర్ దివాకర టి ఎస్ బుధవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా పాలెం వాగు ప్రాజెక్టు ప్రధాన కాలువ నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రధాన కాలువ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులను ఆదేశించారు. త్వరిత గతిన కాలువ నిర్మాణ పనులు పూర్తి చేయాలని సంబందిత అధికారులను ఆదేశించారు. నిర్దేశించిన గడువు లోపు పనులను పూర్తి చేసి నివేదిక సమర్పించాలన్నారు. పాలెం వాగు ప్రాజెక్టు ప్రధాన కాలువ నిర్మాణం పనుల్లో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సంబంధిత అధికారులకు సూచించారు. రైతులకు నీటి సమస్య రాకుండా అధికారులు ముందస్తు ప్రణాళిక, అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ సాయి ప్రసాద్, కాంట్రాక్టర్లు, సంబంధిత అధికారులు ఉన్నారు.



# నేడు హనుమాన్ జయంతిపూజలకు సిద్ధమైన హనుమాన్ ఆలయాలు

### హనుమాన మాలదారులతో కిక్కిరిసిన ఆలయాలు

పరకాల మే 21 (ప్రభాత వార్త)



హనుమాన జయంతి సందర్భంగా గురువారం పరకాల డివిజన్ పరిధిలోని హనుమాన్ ఆలయాలు వేడుకలకు సిద్ధమయ్యాయి. హనుమానజయంతి రోజును వాయుపుత్రుడు హనుమంతుడికి ఆకుపూజ చేయడం వల్ల జయం కలుగుతుందని భక్తుల నమ్మకం. ఆరోజు హనుమాన చాలీసా పారాయణం చేసి ఆయనకు ఇష్టమైన నైవేద్యాన్ని స్వామివారికి సమర్పిస్తారు. సింధూర వర్ణ వస్త్రము ధరించి హనుమాన దీక్షాదారులు స్వామివారి శోభాయాత్ర ఘనంగా నిర్వహిస్తారు. పట్టణంలోని భక్తాంజనేయస్వామి ఆలయం, రామాలయం, దక్షి ణ ముఖ ఆంజనేయస్వామి ఆలయం తో పాటు డివిజన్ లోని పలు ఆలయాల్లో హనుమానజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు. ఆలయాల్లో చలువ పందిళ్లు, మంచినీటి సదుపా యాన్ని భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేశారు.

# హనుమకొండ జిల్లా బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్

### చీఫ్ పాట్రన్ గా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

ప్రభాతవార్తా సుబేదారి:

మంగళవారం రోజు హనుమకొండ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి ని మర్యాద



పూర్వకంగా కలిసి హన్మకొండ జిల్లా బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ కు చీఫ్ పాటర్న్ గా నిర్వహించే బాధ్యతను తీసుకొని అసోసియేషన్ కు అండగా నిలబడినందుకు అసోసియేషన్ పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తూ పుష్ప గుచ్చం శాలువాతో సత్కరించి మర్యాదపూర్వకంగా కలిశారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రెసిడెంట్ రవీంద్ర కుమార్ సెక్రెటరీ బి వీరన్న ప్రొఫెసర్ సీనియర్ క్రీడాకారులు ఎర్రగట్టు స్వామి హనుమకొండ జిల్లా బాల్ బ్యాట్మెంటన్ అధ్యక్షులు మల్లారెడ్డి సెక్రటరీ రడం శ్రీనివాస్ ఉపాధ్యక్షులు సుదర్శన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గడ్డం అనిల్ తోపాటు అసోసియేషన్ బాధ్యులు సీనియర్ క్రీడాకారులు తిరుపతి సాత్విక్ ఎల్ల స్వామి తదితరులు పాల్గొన్నారు

# 26 నుండి లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ ప్రారంభం

### స్థానిక CJIT లో శిక్ష ఒరిజినల్ సర్టిఫికెట్ లు తప్పనిసరి

### జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ, మే 21 ప్రభాతవార్త:

తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ (తాలిమ్) నుండి లైసెన్స్ సర్వేయర్ శిక్షణకు అర్హత కలిగిన అభ్యర్థులు జిల్లా నుండి మొత్తం 225 మంది దరఖాస్తు చేసుకున్నారని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. మొత్తం 50 పని దినాల శిక్షణ లో భాగంగా ఈ నెల 26 వ తేదీ నుండి ఉదయం 8 గంటలకు స్థానిక దిరిగి కలెజ్ లో శిక్షణ ప్రారంభం అవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. అయితే అభ్యర్థులు ఈ శిక్షణ కి ఒరిజినల్ డాక్యూమెంట్ లతో హాజరు కావాలని.. లేని యెడల వారు కట్టిన ఫీజు వ్యర్థం అవుతుందన్నారు.



# నారాయణ్‌పూర్‌లో భారీ ఎన్‌కౌంటర్..

మొదటిపేజీ తరువాయి

చూస్తుంటే దేశంలో ఏదో జరిగిపోతుందన్న భయందోళనలు చెలరేగుతున్నాయి. అందులో భాగంగానే గత రెండు రోజులుగా చత్తీస్‌ఘడ లోని నారాయణపూర్, అంబుజ్‌మడ్ అటవి ప్రాంతంలో నిరంతరంగా మావోయిస్టుల కు, భద్రత బలగాలకు జరుగుతున్న ఎదురుకాల్పుల్లో బుధవారం 27మంది మావోయిస్టులు మృతి చెందినట్లు చత్తీస్‌ఘడ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి విజయ్‌శర్మ మీడియాకు వెల్లడించారు. మృతుల్లో నాటి పీపుల్స్ వార్ పార్టీ ఏర్పాటు చేసిన 17మందిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం జీయన్నపేట గ్రామానికి చెందిన నంబాల కేశవరావు (74) అలియాస్ బస్వరాజు కాల్పుల్లో మృతి చెందినట్లు సాక్షాత్తుగా కేంద్ర హోంశాఖ మంత్రి వెల్లడించడం గమనార్హం. ఈ భీకర ఎన్‌కౌంటర్‌లో భారీ ఎత్తున మందుగుండు సామాగ్రి, ఆధునాతన ఆయుదాలు



లభ్యమైనట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. కేశవరావు ప్రాథమిక విద్య వరకు ఆంధ్రప్రాంతంలో పూర్తి చేసి, అనాడు దేశంలోనే అగ్రగామిగా ఉన్న వరంగల్ ఆర్ఈసిలో ఇంజనీరింగ్ పూర్తిచేసి, ఎంటెక్ చేస్తుండగా, ర్యాడికల్ విద్యార్థి సంఘంలో చేరి ఆ పార్టీ పట్ల ఆకర్షితులై అజ్ఞాతంలోకి వెళ్లి అంచలంచెలుగా గ్రామస్థాయి నుండి కేంద్ర సెంట్రల్ బ్యూరో ఛీఫ్‌గా 43 ఏళ్లుగా వివిధ హోదాలలో నంబాల కేశవరావు పనిచేసినట్లు తెలుస్తుంది. గణపతి మావోయిస్టు పార్టీలో బాధ్యతల నుండి తప్పుకున్న అనంతరం నంబాల కేశవరావు పూర్తి బాధ్యతలు చేపట్టి మావోయిస్టు పార్టీని చత్తీస్‌ఘడ్, జార్ఖండ్, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రాంతాలలో పార్టీని బలోపేతం చేసారు. మావోయిస్టు పార్టీ మూడు దశాబ్దాల పోరాటంలో ఆయన పలు హోదాలలో పనిచేసారు. భద్రత బలగాలు జరుపుతున్న అపరేషన్ కగార్‌లో 24గంటల్లో దండకారణ్యంలో 54మంది నక్సలైట్లు అరెస్టు అయ్యారని, మరో 84మంది లొంగిపోయారని చత్తీసగఢ్ ప్రాంతం ప్రకటిస్తుంది. నంబాల కేశవరావు అపరేషన్ కగార్ ప్రారంభమైనప్పటి నుండి చత్తీస్‌ఘడ్ దండకారణ్యంలో మావోయిస్టు పార్టీ దళాలకు మొక్కవోని దీక్షతో వారికి అండగా ఉంటూ, ఎప్పటికప్పుడు వారికి దైర్యం నూరిపోస్తూ, పోలీసు బలగాల నుండి ప్రాణాలు కాపాడుకుంటూ రెండు సంవత్సరాలుగా దండకారణ్యంలో వేలాది మంది పోలీస్ బలగాలు దండకారణ్యాన్ని జల్లెడ పట్టిన పోలీసుల కళ్లుకప్పి అనేక మార్లు తప్పించుకున్న మావోయిస్టులు కేశవరావు అలియాస్ బస్వరాజు సారధ్యంలో మందుపాతరలు అమర్చడం, ఐఈడీలు పేల్చడం, రాకెట్ లాంచర్ల ఉపయోగించడం, శత్రువులను పసిగట్టి ముందుకుసాగిపోవడంలో నంబాల కేశవరావు అత్యంత శక్తివంతమైన వ్యక్తి అని పోలీసు వర్గాలు పేర్కొంటున్నాయి. 1990 నుండి మిలటరీ చీఫ్‌గా ఆయన వ్యవహరిస్తున్నారు. 2010లో దంతెవాడ మందుపాతరలు పేల్చి 76మంది భద్రత సిబ్బంది మృతికి ఆయనే కారణమని పోలీస్ వర్గాలు పేర్కొంటున్నాయి. తిరుపతి అలుపెరి ప్రాంతంలో అనాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని మట్టుపెట్టడానికి ప్రధాన వ్యూహకర్త అని, ఎన్ఐఏ ఇప్పటికే వెల్లడించింది. వ్యూహాత్మక 27దాడుల వెనుక కేశవరావు హస్తం ఉందని తెలిపారు. గెరిల్లా పోరాటాలు ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, తెలంగాణ సరిహద్దుల్లో గెరిల్లా పోరాటాలలో ఇచ్చిన శిక్షణ నిపుణుడని, ఎమ్మెల్యేలను ఆంధ్రప్రదేశ్‌లో హతమర్చిన సంఘటనలో కేశవరావు ఆదేశాలు ఉన్నాయని పోలీసు వర్గాలు పేర్కొంటున్నాయి. శ్రీకాకుళం రైతాంగం పోరాటంలో కేశవరావు అనాడే ప్రధాన పాత్ర పోషించాడు. ఎన్ఐఏ సంవత్సరాల తరబడి నంబాల కేశవరావుపై ప్రత్యేక దృష్టి సారించి, ఆయనపై నమోదైన 35కేసులలో నాటి నుండి నేటి వరకు నిరంతరం రహస్య విచారణ జరుగుతునే ఉంది. మావోయిస్టు పార్టీలో గత మూడు దశాబ్దాల కాలంలో ఎన్నో ఎన్‌కౌంటర్‌లు జరిగినప్పటికి, ఎంతో మంది ప్రముఖ నేతలు హతమైనప్పటికి బుధవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో నంబాల కేశవరావు మృతి చెందడం ఆ పార్టీకి చరిత్రలో కోలుకోలేని దెబ్బగా పోలీసు ఉన్నతాధికారులు వెల్లడిస్తున్నారు. కేంద్ర, రాష్ట్రాల పరిధిలో మావోయిస్టు సుప్రీమ్ కమాండర్‌గా విధులు నిర్వర్తిస్తున్న నంబాల కేశవరావు అనేక సంఘటనలకు కేంద్ర బిందువుగా పనిచేసాడని, పోలీస్ ఇంటలిజెన్స్ వర్గాలు పేర్కొంటున్నాయి. కేంద్రమావోయిస్టు సెంట్రల్ కమిటీలో వ్యూహాకర్తగా, మిలిట్రీ శిక్షణ నిపుణుడుగా పేరున్న నంబాల మృతి ఆ పార్టీ మనుగడకు తీవ్ర విఘాదం కల్గించింది. ఇంత వరకు మృతి చెందిన మావోయిస్టు అగ్రనేతలలో 50లక్షల నుండి కోటి రూపాయల వరకు మాత్రమే రివార్డులు ఉండగా, నంబాల కేశవరావుపై కోటి 50 లక్షల రివార్డు ఉండడం ఇది అతిపెద్ద రివార్డు అని పోలీస్ ఉన్నతాదికారులు వెల్లడిస్తున్నారు. ఏదిఏమైనప్పటికి కేంద్ర కమిటీ నాయకుడు నంబాల కేశవరావు మృతి మావోయిస్టు పార్టీకి కోలుకోలేని దెబ్బ అని ప్రజాసంఘాలు వాపోతున్నాయి.

### కేశవరావు మృతి.. నిజం కాదు.. ఏపి పౌరహక్కుల సంఘం

చత్తీస్‌ఘడ్ నారాయణ్‌పూర్ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు మృతి చెందిన వార్తను ఏపి పౌరహక్కుల సంఘం తీవ్రంగా ఖండించింది. ఆయన క్షేమంగా ఉన్నారని ఆ ప్రచారం అవాస్తవమని సంఘం కార్యదర్శి చంద్రశేఖర్ మీడియాకు ప్రకటన విడుదల చేసారు. ఈ ప్రకటనను పోలీసు అధికార యంత్రాంగం కొట్టిపారేసింది.

### 2026 మార్చి 31లోపు నక్సలిజం హతం.. హోంమంత్రి అమిత్‌షా

దేశంలో అంతర్గత తీవ్రవాదం వల్ల ప్రజాభివృద్ధి కుంటుపడుతుందని, దాని వల్ల విధ్వంసం తప్ప ప్రజలకు ఒరిగిందేమిలేదని, దేశంలోని మావోయిస్టు పార్టీ నక్సలిజాన్ని వచ్చే యడాది మార్చి 31లోపు అంతం చేయాలని సంకల్పించినట్లు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ఎక్స్‌లో ట్వీట్ చేసారు. చత్తీస్‌ఘడ్‌లో బుధవారం భద్రత దళాలు, మావోయిస్టులకు జరిగిన ఎదురుకాల్పుల్లో 27మంది మావోయిస్టులు మృతి చెందారని వీరిలో సిపిఐ మావోయిస్టు పార్టీ జనరల్ సెక్రటరి నంబాల కేశవరావు అలియాస్ బస్వరాజు హతమైనట్లు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా స్వయంగా ప్రకటించారు. గత మూడు దశాబ్దాల కాలంలో ఇంత పెద్ద మావోయిస్టు నేతను హతమార్చడం ఇదే తొలిసారి అని, చత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర, తెలంగాణలో 54 మంది నక్సల్స్ అరెస్టు అయ్యారని, 84మంది మావోయిస్టులు లొంగిపోయారని హోంమంత్రి అమిత్‌షా పేర్కొన్నారు.

# దేశం కోసం ప్రాణాలర్పించిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ..

### ఘనంగా రాజీవ్ గాంధీ వర్దంతి..

### రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళులు అర్పించిన ప్రణవ్

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

భారతదేశం కోసం ఎనలేని సేవలు చేసి, తన ప్రాణాలను కూడా అర్పించిన గొప్ప నేత రాజీవ్ గాంధీ అని, వారు చేసిన సేవలు మరవలేనివని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ అన్నారు. బుధవారం రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా హుజురాబాద్ పట్టణంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ దేశంలో నూతన విద్యావిధానాన్ని తీసుకువచ్చి, అందరికి విద్యను అందించారన్నారు. జవహార్ నవోదయ విద్యాలయాలను ప్రారంభించి ప్రతి ఒక్కరికి నాణ్యమైన విద్యను అందించేలా కృషి చేసారని, ఇప్పటికి టెక్నాలజీ వ్యవస్థ ముందుకు పోతుందన్నారు. దేవంలోని పరిశ్రమలకు రాయితీలను కల్పించి అనేక సంస్కరణలను తీసుకువచ్చారని ఆయన అన్నారు. రాజీవ్ గాంధీ చేసిన ఎన్నో సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు ఎన్నటికి మరవలేనివని ప్రణవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి, హుజురాబాద్ పట్టణ అధ్యక్షులు కిరణ్, మండల అధ్యక్షులు తిరుపతి, మహిళా అధ్యక్షులు పుల్ల రాధ, పుష్పలత, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాజేశ్వరి స్వామి రెడ్డి, డైరెక్టర్లు హనుమాన్ దేవాలయ ఛైర్మన్ కొలిపాక శంకర్, డైరెక్టర్లు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ వడ్లూరి విజయ్, చెల్పూర్ మాజీ సర్పంచ్ నేరేళ్ల మహేందర్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సొల్లు బాబు, దశరథం, ఎస్సి సెల్ అధ్యక్షుడు రవీందర్, సోషల్ మీడియా ఇంచార్జి రాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మాజీ ప్రధాని, దివంగత రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం

### -- ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయని కాంగ్రెస్ పార్టీ నాయకులు కొనియాడారు. బుధవారం జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ ఆరవ ప్రధానమంత్రిగా గాంధీ నెహ్రూ కుటుంబం నుంచి మూడవ వ్యక్తిగా 40 సంవత్సరాల వయసులో ప్రధానమంత్రి అయిన రాజీవ్ గాంధీ భారత ప్రధానమంత్రి పదవి నిర్వహించిన వారిలో అతిపిన్నవయస్కుడు అని తెలిపారు. శ్రీలంక దేశానికి చెందిన తమిళ తీవ్రవాదులు ఎల్టిటిఈ చేసిన మానవ బాంబు దాడిలో మృతి చెందాడని, అతని వర్ధంతి రోజైన మే 21 నాడు జాతీయ తీవ్రవాద వ్యతిరేక దినోత్సవంగా నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పరుశరామారావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మెలుగూరి సదయ్య, పిసిసి ప్రచార సభ్యులు సాయిని రవి, దేవస్థానం మాజీ ఛైర్మన్ దేశిని కోటి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజేశ్వరరావు, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్, మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తోట స్వప్న, పిడుగు భాగ్యక్క, ముద్దమల్ల రవి, మండ అశోక్, యోజన కాంగ్రెస్ నాయకులు పంజాల అజయ్ గౌడ్, పోతుల శ్రీనివాస్, ఎండి. సజ్జు, పర్లపల్లి నాగరాజు, మైస మహేందర్, చిలువేరు రాజమౌళి, తిరుపతి, శ్రీనివాస్, ఆడెపు కిరణ్, దొడ్డె నవీన్, రాజ్ కుమార్, అశోక్, కలీం, అనిల్, సుధాకర్, మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల బెస్ట్ ప్రాక్టీసెస్ నమోదు గడువు తేదీ పొడగింపు

*ప్రభాత వార్త, విద్యా విభాగం, హన్మకొండ, మే 21:*

హన్మకొండజిల్లా లోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు, తమ తమ పాఠశాలలో ఆచరించే బెస్ట్ ప్రాక్టీస్ ల వివరాల నమోదు గడువు తేదిని ఎస్సీఈఆర్టీ పెంచినట్లు జిల్లా విద్యాశాఖ



అధికారిణి శ్రీమతి డి. వాసంతి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ, స్థానిక సంస్థల, కే. జి. బి. వి.ల, తెలంగాణ మోడల్ పాఠశాలల, తెలంగాణ గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలకు సంబంధించిన ఉపాధ్యాయులు మరియు ప్రధానోపాధ్యాయులు ఈనెల 22వ తేదీలోగా ఎస్సీఈఆర్టీ వెబ్సైట్ అయిన https://scert.telangana.gov.in లో నమోదు చేసుకోవాలని ఆమె తెలిపారు. దీనికి సంబంధించి ఏమైనా సందేహాలు ఉంటే ఎస్సీఈఆర్టీ ఫ్యాకల్టీ మెంబర్ ఈ .డి. మధుసూదన్ రెడ్డిని 970 5806579 మొబైల్ నెంబర్ లో సంప్రదించాలని తెలిపారు.

## వన్ నేషన్, వన్ ఎలక్షన్ పై ఇగ్నోలో నిర్వహించిన ప్రత్యేక ఉపన్యాసాన్ని వీక్షించిన ఇగ్నో సిబ్బంది

*ప్రభాత వార్త, విద్యా విభాగం, హన్మకొండ, మే 21:*

డిల్లీలోని ఇందిరా గాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ (ఇగ్నో)లో మే 21 బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించిన"వన్ నేషన్ , వన్ ఎలక్షన్ " అనే అంశంపై ప్రత్యేక అతిథి,భారత ప్రభుత్వ వ్యవసాయ, రైతు సంక్షేమ మరియు గ్రామీణాభివృద్ధి మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ముఖ్యోపన్యాసం చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన్ నేషన్ వన్ ఎలక్షన్ యొక్క ప్రాధాన్యతను, భవిష్యత్ ఉపయోగాలను వివరించారు. దేశంలో అన్ని రాష్ట్రాలకు ఒకేసారి ఎన్నికలను నిర్వహించవచ్చని, దానికి మానవ వనరులు ఉపయోగం తగ్గుతుందని, ఇంకా అధిక ఖర్చును కూడా తగ్గించవచ్చని తెలిపారు. ఇగ్నో వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ ఉమా కాంజిలాల్ సమక్షంలో నిర్వహించిన ఈ ఉపన్యాసాన్ని దేశవ్యాప్తంగా జ్ఞాన్ దర్శన్ టీవీ ఛానల్, మరియు పలు సామాజిక మాధ్యమాల ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయబడింది. ఈ ఉపన్యాసాన్ని ఇగ్నో,లాల్ బహదూర్ కళాశాల వరంగల్ అధ్యయన కేంద్రం నుంచి ప్రిన్సిపల్ డాక్టర్ అరుణ మరియు స్టడీ సెంటర్ కో ఆర్డినేటర్ ఎస్వీ రమణారెడ్డి, ఇగ్నో సిబ్బంది, అకాడమిక్ కౌన్సిలర్లు,విద్యార్థులు వీక్షి ంచారు.

## మహనీయుడి ఆశయాలు కొనసాగిస్తాం

*రాయపర్తి ప్రభాతవార్త మే 21*

ఘనంగా స్వర్గీయ రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.గౌరవ పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోభారత దేశ ఐటీ రంగానికి ఆద్యులు, భారతరత్న,దివంగత ప్రధాని స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ !!!!! వ వర్ధంతి సందర్భంగా,మహనీయుడీ చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘనంగా నివాళులర్పించి ఘనంగా వర్ధంతి వేడుకలు నిర్వహించిన కార్యక్రమం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు అందరూ స్వర్గీయ రాజీవ్ గాంధీ గారికి నివాళులర్పించి, ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ. భారతదేశాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి చేసిన ధృవతార ఐటీ రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి,నిరుపేదలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు రాజీవ్ గాంధీ అని మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి అన్నారు,భారతదేశ సాంకేతిక అభివృద్ధి ఆద్యుడు, ఆయన పరిపాలనలో సంస్కరణలు తెచ్చిన నాయకులు,దేశ సౌభ్రాతృత్వం కాపాడటం కోసం తన ప్రాణాన్ని త్యాగం చేశారని చెప్పారు, మహనీయుని ఆశయాలు కొనసాగిస్తామని,తలిపారు.

## ఖరీఫ్ కు సన్నద్ధమతున్న రైతన్నలు!!

### పంట పొలాల్లో దుక్కిదున్నే పనులకు శ్రీకారం

*(పరకాల ప్రభాత వార్త)*

ఈ ఏడాది మే నెలలోనే అకాల వర్షాలు కురవడంతో రైతన్నలు జూన్ నెలలో ప్రారంభించనున్న ఖరీఫ్ పంట సాగు పనులకు సన్నద్ధమవుతున్నారు. వర్షాలను దృష్టిలో పెట్టుకొని రైతులు తమ పంట పొలాలను చదును చేస్తూ దుక్కి దున్నుతున్నారు. గత ఏడాది పంట పొలాల్లో సాగు చేసిన పత్తి మొక్కలను తొలగించే పనులు చేస్తున్నారు. అకాల వర్షాలు కురవడంతో పంట పొలాల్లోని పత్తి మొక్కలు తొలగించడానికి కొంత సులభంగా అవుతుందని రైతులు పేర్కొంటున్నారు. ఈ పరిస్థితులను బట్టి చూస్తే జూన్ మొదటి వారంలోనే ఖరీఫ్ సాగు పనులు ప్రారంభమవుతాయని విత్తనాలు నాటే పరిస్థితులు నెలకొన్నాయని చాలామంది రైతులు పేర్కొంటున్నారు.సబ్సిడీ విత్తనాల కోసం రైతులు ఎదురుచూపులు వచ్చే జూన్ మాసంలో రైతులుసాగు చేసే ఖరీఫ్ పంట సాగుకై ప్రభుత్వ పరంగా అందించే సబ్సిడీ రుణాలపై రైతులు ఎదురు చూస్తున్నారు. వర్షాలను దృష్టిలో పెట్టుకొని ఇప్పటికే విత్తన, ఎరువుల దుకాణాల విక్రయదారులు విత్తనాలు ఎరువుల కోసం ముందస్తుగా ఆర్డర్లు పెట్టుకుంటున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ పరంగా రైతులకు ఇచ్చే విత్తనాలు ఎరువులను సకాలంలో అందించేలా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని చాలా మంది రైతులు కోరుతున్నారు. ప్రభుత్వ పరంగా అందే విత్తనాలు ఎరువులు రాక పోతే ప్రైవేట్ డీలర్ల వద్ద సబ్సిడీ లేకుండా అధిక ధరలకు కొనుగోలు చేయాల్సి వస్తుందని రైతులు పేర్కొంటున్నారు.వ్యవసాయ అధికారుల అవగాహన కార్యక్రమాలు ప్రారంభం జూన్ నెలలో ప్రారంభమయ్యే ఖరీఫ్ సాగు విషయంలో మండల వ్యవసాయ అధికారులు వ్యవసాయ కార్యాలయానికి వచ్చే ఇప్పటినుండే రైతులకు పంటల సాగుపై అవగాహన కల్పిస్తున్నారు. వాణిజ్య పంటలు తగ్గించాలని పంటల మార్పిడి చేయాలని అవగాహన కల్పిస్తున్నట్లు తెలుస్తోంది. పంటల మార్పిడి వల్ల అధిక దిగుబడి వస్తుందని వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన ఇస్తూ పలు సూచనలు ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఏడాది వర్షం రుతుపవనాలు ముందుగానే వస్తున్నాయని వాతావరణ శాఖ తెలపడంతో పాటు అకాల వర్షాలు కురవడం వల్ల రైతులు ఖరీఫ్ పంటల సాగు పనులపై దృష్టి పెట్టారు. గ్రామాల్లో పంట పొలాల్లో చదును చేసి పంట భూములను సిద్ధం చేస్తున్నారు.



## పరకాలలో ట్రాఫిక్ సమస్య

### జ్యరిమానాలకే పరిమితమైన పోలీసులు..!!!

### అడ్డదిడ్డంగా వాహనాలను పార్కింగ్ !!

### దుకాణాలకు అడ్డంగా వాహనాలను పార్క్ చేయడంతో లబోదిబోమంటున్న వ్యాపారులు.

*( పరకాల ప్రభాత వార్త)*

పరకాల పట్టణంలో ట్రాఫిక్ బాధలు తీరేది ఎన్నడు, ట్రాఫిక్ సమస్యలతో వ్యాపారస్తులు లబోదిబోమంటున్నారు. దుకాణాల ముందు ద్విచక్ర వాహనాలను నిలపడంతో వ్యాపారాలు దెబ్బతింటున్నాయని భారీగా ఉన్న అద్దెలు చెల్లించలేకపోతున్నామని వ్యాపారులు వాపోతున్నారు. ఎక్కడబడితే అక్కడ వాహనాలను పార్కు చేయడం వల్ల రోడ్డుపై తీవ్రమైన ట్రాఫిక్ సమస్యలు ఏర్పడి ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఈ స్థాయిలో సమస్యలు ఏర్పడుతున్నప్పటికీ పోలీసులు కెమెరాలకు పని చెప్పడం తప్ప కార్యరూపం దాల్చడం లేదు. పరిస్థితి ఇలాగే కొనసాగితే రోడ్డు ఎక్కడ ఉందో వెతకాల్సి న పరిస్థితి ఏర్పడుతుంది. బస్టాండ్ పరిసర ప్రాంతంలో ఈ పరిస్థితి మరీ దారుణంగా మారింది. పోలీసులు స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసి వాహనదారులకు అవగాహన కల్పించినట్లయితే కొంతలో కొంత మేలు జరగడానికి అవకాశం ఉంది. జయా ధియేటర్ రోడ్డులో దర్జాగా వాహనాలను రోడ్డుకు రెండు వైపులా పార్కు చేసుకొని వ్యవహారాలు కొనసాగిస్తూ ఉంటే కూడా పోలీసుల దృష్టి అటువైపు వెళ్లడం లేదు. జయా ధియేటర్ రోడ్డు లో పరిస్థితి అలా ఉంటే హుజూరాబాద్ రోడ్డులో మరి దారుణంగా మారింది. రోడ్డు కొంత భాగం పూర్తిగా పార్కింగ్ కోసమే ఉపయోగిస్తూ కొనసాగుతున్నారు. వాహన దారులపై జరిమానాలు విధించడం మానివేసి వాహనాలను పెట్టిన ప్రదేశం నుంచి తీసేస్తే కానీ సమస్యకు పరిష్కారం లభించదని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఏది ఏమైనా ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపెట్టాలని పలువురు వాహనదారులు మున్సిపల్ , పోలీసులను వేడుకుంటున్న పరిస్థితి నెలకొని ఉన్నది. వాస్తవ పరిస్థితులను ఒకటికి రెండు రోజులు దగ్గరుండి పరిశీలన చేసి కనీసము వారం నుంచి పది రోజులు నిరంతరం ట్రాఫిక్ సమస్యపై దృష్టి కేంద్రీకరిస్తే పట్టణ పరిధిలో ఉన్న ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టడానికి అవకాశం ఉందని పలువురు సూచిస్తున్నారు.



## పింగిళి ప్రభుత్వ కళాశాల పీజీ ఫలితాల విడుదల

*ప్రభాత వార్త, విద్యా విభాగం హన్మకొండ,21:*

స్థానిక పింగిళి ప్రభుత్వ కళాశాల (అటానమస్)లో ఏప్రిల్ 2025 లో జరిగిన పీజీ మొదటి మరియు మూడవ సెమిస్టర్ సబ్జెక్టు వారిగా ఫలితాలను బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమోళి విడుదల చేశారు. ఓవరాల్ గా ప్రథమ సెమిస్టర్ లో 85శాతం, మూడవ సెమిస్టర్లు 93 శాతం పాస్ అయినారు. ఫలితాల వివరాలు : ఎంఏ ఇంగ్లీషు మొదటి సెమిస్టర్ లో 83.33!!, మూడవ సెమిస్టర్ లో 100!!, హిస్టరీ మొదటి సెమిస్టర్ లో 90 శాతం, మూడవ సెమిస్టర్ లో 100!!, ఎంఏ తెలుగు మొదటి సెమిస్టర్లో 73 శాతం, మూడవ సెమిస్టర్ లో 83!!, ఎంఎస్సీ బాటనీలో 100 శాతం, ఎంఎస్సీ మైక్రో బయాలజీ ప్రథమ సెమిస్టర్లో 78 శాతం, మూడవ సెమిస్టర్ లో 94!!, ఎం ఎస్ సి జువాలజీ లో 89శాతం, మూడవ సెమిస్టర్ లో 91!!, ఎంఎస్సీ కంప్యూటర్ సైన్స్ లో 57!!, ఏం ఏ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ మొదటి సెమిస్టర్ లో 100!!, ఏం కామ్ లో ప్రథమ సెమిస్టర్ 88!!, మూడవ సెమిస్టర్ 80!! అయ్యారు. ఫలితాలను తెలుసు కోవడానికి కళాశాల వెబ్సైట్ గాని, కళాశాలలోని ఎగ్జామినేషన్ బ్రాంచ్ ని కానీ, సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ సుహాసిని, అడిషనల్ కంట్రోలర్లు డాక్టర్ కొలిపాక శ్రీనివాస్, డాక్టర్ పి. రాజిరెడ్డి, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ సురేష్ బాబు, వివిధ విభాగాల అధిపతులు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ నేతలకే ఇందిరమ్మ ఇళ్లు !!

### ప్రజాపాలనలో అర్హులకు అన్యాయం !!

### మాజీ కౌన్సిలర్ శనిగరపు రజిని నవీన్

*పరకాల మే 21 (ప్రభాత వార్త)*


కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలో భాగంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులకు కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేస్తోందని పరకాల పురపాలక సంఘం మాజీ కౌన్సిలర్ శనిగరపు రజినీ నవీన్ కుమార్ ఓ ప్రకటనలో కాంగ్రెస్ నాయకులను విమర్శించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపికలో కాంగ్రెస్ నేతలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఏకపక్షంగా వ్యవహరిస్తూ అర్హులైన పేదలకు ఇవ్వకుండాకాంగ్రెస్ నేతలకే ఇస్తామంటూ అర్హులైన పేద కుటుంబాలకు చెందిన లబ్ధిదారులను మోసం చేస్తున్నారని అన్నారు. అధికారులు కూడా గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించకుండా ఇష్టానుసారంగా పేర్లను సిఫార్సు చేస్తూ కాంగ్రెస్ పార్టీ నేతలు ఎవరు చెప్తే వారి అనుచరులకే ఇదివరకే ఇండ్లు ఉన్న లబ్దిదారులను పథకానికి అర్హులుగా ఎంపిక చేస్తున్నారని ఆరోపించారు. అర్హులకు అన్యాయం చేస్తూ దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులను గుర్తించకుండా... అన్యాయానికి పాల్పడితే కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్తామని అన్నారు. అధికారులైన వారిని గ్రామ సభలు నిర్వహించి నిజమైన లబ్దిదారులను గుర్తించి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలన్నారు. అదేవిధంగా రాజీవ్ యువ వికాసం పథకంలో కూడా సమగ్రసర్వే నిర్వహించి అర్హులైన వారికి సాయం అందించాలని డిమాండ్ చేశారు. ఇందులో ఏదైనా అవకతవకలకు పాల్పడితే బీఆర్ఎస్ పార్టీ నుంచి ఆందోళనలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులను హెచ్చరించారు.

# నా పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చెయ్యాలి.......

## బాధితుడు జెల్లి సారయ్య

ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండల కేంద్రములో బాధితుడు జెల్లి సారయ్య విలేకర్ల సమావేశంలో మాట్లాడారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ (ఎల్కతుర్తి శివారు లోని భూమి ) 1988లో దామేర నివాసి అయిన చింతల పాని" "క్రీస్తు శేషులు" శ్రీమతి అనసూర్యమ్మ దగ్గర భాటతో సహ 8 ఎకరాలను



కొనుగోలు చేయ్యగా అప్పటినుండి నేటి వరకు సేద్యం చేసుకుంటూ జీవిస్తున్న క్రమములో మల్కనూర్ గ్రామానికి చెందిన డాక్టర్ తిప్పని సుధాకర్ అనేవారు దామేరా శివారు లోని భూమి ఆయన ఈ మధ్య కొనుగోలు చెయ్యగా అతనికి భాట లేనందున మేము కొన్న భాటా నుండే వెళుతూ నన్ను ఇబ్బందులు పెడుతూ నన్ను నాపై గొడవలు చేపిస్తూ మల్కనూర్ ఇంద్రణగర్ ఏరియ వాసులతో గొడవలు చెపిస్తూన్నారు హైకోర్టులో కేసున్నా కూడా రైట్ పిటిషన్ 12558 ఆఫ్ 2024 ఫైల్ ఉన్నప్పటికీ నాపై స్థానిక పోలీస్ స్టేషన్లో తప్పుడు కేసులు బనాయించి ఈనెల సాయం కాలం 13న 4గంటల కు నా టూ వీలర్ బైక్ ను వారి అనుచరులు ధ్వంసం చేసి నన్ను ఛావు దెబ్బలు కొట్టించిన తిప్పనీ సుధాకర్ మరియు మాదుగుల రమేష్ కడారీ.ఐలయ్య కడారి. సుధాకర్ మల్కనూరు గ్రామానికి చెందిన ప్రకాశ్ సదానందం రమేష్ అప్పాని భిక్షపతి అను వారు నాపై దాడులు చేసినట్లు రుజువైందని కావున వారిపై చట్టరీత్య చర్యలు తీసుకొని నాకు న్యాయం చెయ్యాలని మీడియా ముందు అధికారులనువేడుకున్నారు..సుధాకర్.తక్షణమే నేను కొన్న భాటనుండీ వెళ్లకుండా నాపై దాడి చేసిన వారినీ అరెస్టు చేసి నాకు న్యాయం చెయ్యాలని ఆయన. డిమాండ్ చేసినారు...

# అందరి సహకారముతో సంఘాన్ని మరింత అభివృద్ధి చెపిస్తా....

**పాదుపు సంఘం అధ్యక్షులు.దాసారపు రాజమౌళి**

ప్రభాత వార్త ఎల్కతుర్తి..

మండలములోని ఇంద్రనగర్ గ్రామ పురుషుల పొదుపు సంఘం నూతన అధ్యక్షులుగాదాసారపు రాజమౌళిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం



డైరెక్టర్లు తెలిపారు ఉపాధ్యక్షులుగా, మిట్టపల్లి పవన్, పాలకవర్గ సభ్యులుగా, తాడూరి, కుమారస్వామి, కడారి మురళి, అంబాల రాజు, కడారి ఎల్లయ్య, అంబాల రమేష్ మిట్టపల్లి, దినేష్ కడారి అనిల్, కడారి సుధాకర్,సాతూరి సురేష్, మొదలగువారు పాలకవర్గం కాగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సమితి అధ్యక్షులు , దేవారి కిష్టయ్య,, ఎన్నికల అధికారి, కంచర్ల, కిష్టయ్య,సమితి, గణకులు, పోలు పూర్ణచందర్,సంఘ, గణకుడు, కోరే,రవి, గొర్రె,అశోక్,రత్నాకర్ రెడ్డి,అల్లి, కిరణ్, రాజు, సంఘ,సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# రాజీవ్ కు ఘన నివాళులు

భీమదేవరపల్లి మే 21 ప్రభాతవార్త:

మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్ లో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి కాంగ్రెస్ కార్యకర్తలు ఘన నివాళులు అర్పించారు. బుధవారం రోజున అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఏర్పాటుచేసిన రాజీవ్ వర్ధంతి కార్యక్రమానికి సీనియర్ కాంగ్రెస్ నాయకులు హాజరై రాజీవ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో విద్యా ప్రమాణాలు పెంచేందుకు దేశవ్యాప్తంగానవోదయ విద్యాలయాల ఏర్పాటు, సైన్స్ అండ్ టెక్నాలజీ అభివృద్ధి చేసి ప్రపంచవ్యాప్తంగా దేశానికి గుర్తింపు తెచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టెంపల్లి ఐలయ్య మాజీ ఉప సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలుగూరిరాజు ఆదరి రవీందర్ మాచర్ల సదానందం దస్తరి కిషోర్ గుడి కందుల రాజు పోగుల శ్రీకాంత్ తదితర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# సైదాపూర్ లో దళిత యువకున్ని చితక బాదిన ట్రైనింగ్ ఎస్సై భార్గవ్...

ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండల కేంద్రంలో పీపుల్స్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు గద్దం రఘు ఈ సందర్భంగా మాట్లాడుతూ.సైదాపూర్ ట్రైనింగ్ ఎస్సై



బి భార్గవ్ దళిత యువకున్ని చితకబాదిన సంఘటన చోటుచేసుకుంది ఈ ఘటన ప్రతి దళిత కుటుంబాన్ని కంటతడి పెట్టిందని గద్దం రఘు మీడియాతో వివరించారు.. సైదాపూర్ ఎస్సై నీ హైకోర్టు జడ్జి ద్వారా విచారించి వారిపై తగి న చర్యలు తీసుకోని భాధితునికి న్యాయం చెయ్యాలని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో యండి రఫీ న్గధ మొగిలి సమ్మయ్యా తదితరులు పాల్గొన్నారు..

# రాజీవ్ వర్ధంతి వేడుకల్లో యూత్ కాంగ్రెస్

భీమదేవరపల్లి మే 21 ప్రభాతవార్త:

రాజీవ్ వర్ధంతి వేడుకలు యూత్ కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. బుధవారం రోజున యూత్ కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు



చేసిన వర్ధంతి వేడుకల్లో రాజీవ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కుల అనిల్ మాజీ మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు ఊస కోయిల ప్రకాష్ జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు గజ్జల రమేష్ తాళ్లపల్లి సదానందం ఆర్ వెంకట్ రెడ్డి షెడ్రిక్ తాళ్లపల్లి మధుకర్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

రఘునాథపల్లి, మే 21 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ఏఎస్ ఆర్ గార్డెన్స్ నందు జరిగిన మండలం లోని జఫర్ గూడెం గ్రామ వాస్తవ్యులు కావటి కొమురయ్య యాదవ్ కుమారుని వివాహ మహోత్సవానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.






# వధకు తరలిస్తున్న ఆవులను పట్టుకున్న ఎస్సై .. ప్రవీణ్ కుమార్..

**.పట్టుకున్న పశువులను మహర్షి గోశాల ఆశ్రమానికి తరలింపు..**

ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండలంలోని పెంచికలపేట చెక్పోస్ట్ వద్ద టీఎస్ 02 యుసి 17 83 రిజిస్ట్రేషన్ నంబర్ గల టాటా ఏసీ ట్రాలీలో రెండు ఆవులు ఒక దూడను తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించగా నిందితుడు రాజయ్య 30



సంవత్సరాలు యాదవ కులానికి చెందిన శ్రీకాంత అతని నుండి వివరాలు అడగగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం ఆరేపల్లి గ్రామానికి చెందినవాడు అతను కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందర గిరి గ్రామంనుండి వరంగల్ కు వధ కోసం ఆవులను తరలిస్తున్నట్లు తన విచారణ తెలిపినట్లు స్థానిక ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు రక్షి ంచబడిన రెండు ఆవులు ఒక దూడను చింతగట్టు లోని మహర్షి గోశాలకు సురక్షి తంగా తరలించి ముద్దాయిల పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు వారితోపాటు ప్రొవిజనల్ ఎస్సై సుజిత్ పశువుల వైద్యాధికారి దీపిక మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు....

# వేసవి శిక్షణ శిబిరాలు విద్యార్థుల ప్రతిభకు వేదికగా మారాలి....

**40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి ..**

వరంగల్ కలెక్టరేట్ మే 21 ప్రభాత వార్త :..

కరీమాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వేసవి శిక్షణ శిబిర ముగింపు కార్యక్రమం బుధవారం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉచితంగా నిర్వహిస్తున్న శిక్షణ శిబిరాలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి దోహదపడుతున్నాయని అభిప్రాయపడ్డారు. విద్యార్థులు కేవలం పాఠశాల పాఠాలతోనే కాదు, ఇతర శారీరక, సృజనాత్మక రంగాలలోనూ ప్రావీణ్యం సాధించాలని సూచించారు. క్రాఫ్ట్, డ్రాయింగ్ వంటి కళలు భవిష్యత్‌లో స్వయం ఉపాధికి మార్గం చూపుతాయని తెలిపారు. కరాటే శిక్షణ ద్వారా ఆత్మరక్షణ నైపుణ్యాలు పెరుగుతాయని వివరించారు. ఈ శిక్షణల వల్ల పిల్లలు బాధ్యతతో కూడిన జీవన విధానాన్ని అలవర్చుకుంటారని పేర్కొన్నారు. వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండటంలో ఇలాంటి శిబిరాలు ముఖ్యపాత్ర పోషిస్తున్నాయని అన్నారు. క్రీడలు బాల్యంలోనే శారీరక ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ శిక్షణల వల్ల విద్యార్థుల్లో నైపుణ్యాల అభివృద్ధితో పాటు ఆత్మవిశ్వాసం పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు రావూరి మాధవి అధ్యక్షత వహించగా, ఉపాధ్యాయులు గాడిపెల్లి పద్మ, కరుణకుమారి, బిక్షపతి, పరమేశ్వర్, అశోక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ అందరి ప్రశంసలు అందుకున్నారు. చివరగా కార్పొరేటర్ రవి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు...



జనగామ వార్త

## రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా పండ్లు పంపిణీ..

**రఘునాథపల్లి, మే 21 ప్రభాతవార్త:**

భారతరత్న, దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ 34 వర్ధంతి సందర్భంగా బుధవారం రఘునాథపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోల్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులుఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా



గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి మాట్లాడుతూ 18 సంవత్సరాల ఓటు హక్కు కల్పించిన ఘనత, భారతదేశ చిత్రపటాని ఐటి రంగంలో ప్రపంచ చిత్రపటంలో ఉంచిన ఘనత ,గ్రామాల అభివృద్ధికి ఎంతో అభివృద్ధి చేసిన రాజీవ్ గాంధీ ఆశయాలను ఎప్పటికీ గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మేకల నరేందర్, బొల్లం అజయ్ ,గాదే మహేందర్ రెడ్డి, నామాల బుచ్చయ్య, గుగులోతు కొమురెల్లి , గొరిగి రవి , మినుముల వెంకట్ రెడ్డి, మొహమ్మద్ ఇబ్రహీం భాషా , కుయ్యడ ప్రభాకర్ , మార్కెట్ డైరెక్టర్లు లు తోటకూరి రమేష్ , ఎండి బాష్మియా, సిద్దేశ్ ,లోనే శ్రవణ్, బీరు మధు ,గ్రామ అధ్యక్షుడు కడారి రవి, ఐల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి బోనాలకు హాజరైన ఎమ్మెల్యే

**రఘునాథపల్లి, మే 21 ప్రభాతవార్త:**

రఘునాథపల్లి మండలంలోని మండల గూడెం గ్రామంలో నిర్వహించిన పెద్దమ్మ తల్లి బోనాల పండుగకు బుధవారం మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు. ఈ సందర్భంగా పెద్దమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి ఆశీస్సులు, దీవెనలు గ్రామస్తులందరిపై ఉండాలని, గ్రామ ప్రజలందరూ సుఖ శాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలంటూ కోరారు.



## వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష..

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:**

గ్రామ పాలనా అధికారుల నియామకంలో భాగంగా ఈ నెల 25వ తేదీన అర్హత పరీక్ష నిర్వహించనున్నారని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. ఇందుకు సంబందించి వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ బుధవారం జూమ్ మీటింగ్ ద్వారా సమీక్షి ంచి పరీక్ష నిర్వహణ పైన పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ భాషా మాట్లాడుతూస్థానిక ఏబీ వి కాలేజ్ లో ఈనెల 25న ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్ష ఉంటుందని, పరీక్ష కేంద్రాల వివరాలకు, ఇతర సమాచారం కోసం అధికారిక సీసీఎల్ వెబ్‌సైట్ చూడొచ్చని, అలాగే!!వెబ్‌సైట్ ద్వారా అభ్యర్థులు హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకువచ్చని కలెక్టర్ తెలిపారు.జీపీవోల నియామకంలో భాగంగా పూర్వ వీఆర్వో, వీఆర్ఏలకు ఆప్షన్ల కింద అవకాశం కల్పించి వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానించగా జిల్లా లో 97మంది పరీక్ష రాయనున్నారని కలెక్టర్ తెలిపారు. ఆయా మండలాల పరిధిలోని అభ్యర్థులు పరీక్ష రాసేందుకు హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకునేలా తహసీల్దార్ లు సహకరించాలని, వారికి ఏమైన సందేహాలు ఉంటే నివృత్తి చేయాలనీ కలెక్టర్ తెలిపారు. పరీక్ష నిర్వహణ పక్కాగా ఉండాలని, ప్రభుత్వ ఆదేశాల మేరకు పరీక్ష కేంద్రంలో తగు ఏర్పాట్లు చేయాలనీ.. రెవెన్యూ, పోలీస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు



## ఘనంగా శ్రీ కంఠమహేశ్వర స్వామి పండుగ మహోత్సవం

**పాలకుర్తి, మే 21 ప్రభాతవార్త:**

పాలకుర్తి మండలం ధర్దేపల్లిలో శ్రీ కంఠమహేశ్వర స్వామి, సురమాంబ దేవి కళ్యాణ మహోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. సంఘం ఆధ్వర్యంలో గౌడ కులస్తులు అందరూ మాల ధారణ వేసి వారి కుటుంబ సభ్యులతో కంఠమహేశ్వర స్వామికి ఎల్లమ్మ దేవత, మైసమ్మకు జలాభిషేకములు చేశారు. ప్రత్యేక పట్నాలతో మొక్కులు చెల్లించారు. కుంకుమార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రెసిడెంట్ గిరగాని నరసయ్య, సొసైటీ కార్యదర్శి తాళ్లపల్లి మదర్ గౌడ, సంఘం పెద్దమనుషులు పిచ్చయ్య, యాకయ్య, సుధాకర్, తాళ్లపల్లి కుమార స్వామి, మాజీ ఎంపిటిసి సుధా, సమ్మయ్య, ఆకయ్య, మెరుగు పెద్దాపురం, సుధాకర్, నాగన్న, ముప్పిడి రాజు, రవి, ఆకయ ఇరగని రాజు మెరుగు చంద్రయ్య, కుమార్ కుమారస్వామి, యాదగిరి, తాళ్లపల్లి సమ్మయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే..

**పాలకుర్తి, మే 21 ప్రభాతవార్త:**

పాలకుర్తి మండలం చెన్నూరు గ్రామంలో ఏర్పాటు చేసిన నీళీదిళీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి రైతులతో మాట్లాడుతూ ప్రభుత్వ ధాన్యం కొనుగోలు విధానం, మద్దతు ధర అమలు పరిస్థితులు, కేంద్రంలో ఉన్న సౌకర్యాలపై సమీక్ష నిర్వహించారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న కార్యక్రమాలను పరిశీలించిన ఎమ్మెల్యే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేగవంతమైన ధాన్యం కొనుగోలు జరగాలని అధికారులను ఆదేశించారు. తూకంలో పారదర్శకత ఉండాలని, తడిచిన ధాన్యాన్ని తిరస్కరించకూడదని స్పష్టం చేశారు. అలాగే తక్షణమే ధాన్యం డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేయాలన్నదే ప్రభుత్వ లక్ష ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.



## నేటి నుంచి ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభం

### డిఐఈఓ కే. జితేందర్ రెడ్డి

**జనగామ టౌన్, మే 21 ప్రభాతవార్త:**

ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు ఈనెల 22 (గురువారం) నుండి ప్రారంభమవుతాయని జిల్లా విద్యా విద్యాశాఖ అధికారి కే. జితేందర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతిరోజు మొదటి సంవత్సరం విద్యార్థులకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు మధ్యాహ్నం 2.30 సాయంత్రం 5.30 వరకు మొత్తం ప్రతిరోజు రెండు స్సెషన్స్ లోపరీక్ష జరుగుతాయి అని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 10 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 10 మంది చీఫ్ సూపర్డెంట్ ఆఫీసర్లు,10 మంది డిపార్ట్మెంట్ ఆఫీసర్లను, ఒక ఫ్లయింగ్ స్క్వాడ్ ను, సిట్టింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మొదటి సంవత్సరం విద్యార్థులు 2383మంది కాగా, రెండవ సంవత్సరం విద్యార్థులు 1560 మంది పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం జరగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత పరీక్షా కేంద్రాల చీఫ్ సూపర్డెంట్ లకు ఆదేశాలు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులు నిర్ణీత పరీక్ష సమయానికి కంటే 30 నిమిషాల ముందుగా పరీక్ష కేంద్రానికి చేరాల్సిందిగా కోరారు. అదేవిధంగా డెక్ సభ్యులుగా ఎస్. శ్రీనివాస్, ఎస్. కృష్ణయ్య లను నియమించడం జరిగిందని డిఐఈ ఓ జితేందర్ రెడ్డి తెలియజేశారు.

# నిలువ నీడలేని నిర్భాగ్యులు.!

**కాలం చేసిన భర్త..**

**అంతిమ కార్యక్రమాలు టెంట్ కిందే..**

**గాలి దుమారం వర్షంలో కూడా టెంట్ వదలని కుటుంబం..**

**రెక్కాడితే కానీ డొక్కాడని బీద కుటుంబం**

**దీన స్థితిపై దాతలు స్పందించాలని వినతి**

**పాలకుర్తి, మే 21 ప్రభాతవార్త:**

జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రం చుట్టు ప్రక్కల గ్రామాల్లో ఇన్ టైలర్ దార లక్ష్మీ ్మ నారాయణ సుపరిచితులు. అయితే గత పది రోజుల క్రితం భర్త కాలం చేశారు. దహన సంస్కారాలకు కూడా చిల్లిగవ్వలేదు. సంప్రదాయాలకు, యోగా కు పెట్టింది పేరు లక్ష్మీ ్మనారాయణ. డబ్బుకు ప్రాధాన్యత ఇవ్వకుండా మనుషుల కష్ట సుఖాల్లో పాలు పంచుకొని, వారి జీవితానికి ఒక బాట వేయడానికి ఎంతో శ్రమించారు. ఎందరినో తను ఒక పూట తిండి తిని ఇంకో పూట పస్తులుండి కూడా జీవితాల్లో వెలుగు నింపాలని, (తను తినే తిండి ఇంకొరికి పంచి) కుటుంబాన్ని సైతం పక్కన పెట్టి ప్రయత్నించారు. అలాంటి ఒక సమాజ సేవకుడు గత పది రోజుల క్రితం కాలం చేయడంతో కుటుంబం రోడ్డున పడింది. దహన సంస్కారాలు జరుపుకోని, ఉండడానికి ఎవరు అంగీకరించలేదు. వారికున్న ఒకే ఒక (ప్లాట్) జాగాలో టెంట్ వేసుకొని చుట్టూ పరదాలు కట్టుకొని కాలం వెళ్లదీస్తూ, సంప్రదాయాలకు కట్టుబడి ఉన్నారు. రెక్కాడితే కానీ డొక్కాడని బతుకుల మద్యలో సంప్రదాయాన్ని వీడని కుటుంబం రోడ్డు మీద ఉంటున్నారు. వర్షాలకు వారు పడుతున్న ఆవేదన చుట్టూ ప్రక్కల వాళ్లను, అది చూసే వారిని కలిచి వేస్తుంది. ఇల్లు లేదు, చేతిలో చిల్లి గవ్వ లేదు. ఏం చేయాలో పాలు పోని స్థితిలో ఆపన్న హస్తం కోసం, ముందుకు వచ్చి సాయం చేసే వారి కోసం ఆ మొత్తం కుటుంబం ఎదురుచూస్తుంది. సమాజంలో మనసున్న మహారాజులు, దాతలు స్పందించాలని వేడుకుంటున్నారు.



# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

నర్సంపేట, మే 21, (ప్రభాతవార్త)

మే 21 రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం బుధవారం నర్సంపేట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ ఆఫీస్‌లో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని,భారతరత్న స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ 90వ దశకంలోనే భారత దేశంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని భారత దేశానికి తీసుకొచ్చారని,మన దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత వారికే దక్కుతుందన్నారు.అలాగే మన దేశంలో 18 సంవత్సరాలకే ఓటు హక్కును కల్పించిన గొప్ప వ్యక్తి రాజీవ్ గాంధీ గారని అన్నారు.ఆయన అడుగుజాడల్లో మనమందరం నడవాల్సిన అవసరం ఉందని అన్నారు.



నెక్కొండలో...

మే 21 రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం బుధవారం నెక్కొండ పట్టణంలోని రాజీవ్ గాంధీ సెంటర్లో నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని,భారతరత్న స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ 90వ దశకంలోనే భారత దేశంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని భారత దేశానికి తీసుకొచ్చారని,మన దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత వారికే దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, దేవాలయల కమిటీల చైర్మన్లు కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, బెజ్జంకి సుధాకర్ రెడ్డి, బెజ్జంకి వెంకటేశ్వర్లు, ఓబిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మండల ఓబిసి సెల్ అధ్యక్షులు మాదాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలి

నర్సంపేట, మే 21, (ప్రభాతవార్త)

అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని కొనుగోలు కేంద్రాలలో కాంటాలు పెంచి తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు అన్నారు.బుధవారం తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నర్సంపేట వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించారు.నర్సంపేట మార్కెట్లో ధాన్యం రైతులను కలుసుకొని మాట్లాడారు.నర్సంపేట మార్కెట్లో ధాన్యం సరిపడ కాంటాలు పెట్టకపోవడం పెట్టిన ధాన్యాన్ని వెంటనే షిఫ్ట్ చేయకపోవడం వలన మందకోడిగా కాంటాలు జరుగుతున్నట్లు రైతులు రైతు సంఘం నేతలతో వాపోయారు.ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు మాట్లాడుతూ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వల్ల వస్తున్న అకాల వర్షాలకు జిల్లాలోని వేలాది ఎకరాలలో రైతాంగము వరి పంట నూర్పిడి చేసి కల్లాలు తీసుకొచ్చి అమ్ముకోవడం కోసం ఎదురుచూస్తున్న క్రమంలో ఖరీదుదార్లు బార్దాన్ సప్లై చేయక కాంటాలు సక్రమంగా పెట్టకపోవడం వల్ల సుమారుగా రెండు వారాల నుంచి కల్లాల మీద ధాన్యాన్ని పోసుకొని రైతులు ఎదురుచూస్తున్నారన్నారు.ఈ క్రమంలో వర్షాలు రావడంతో కల్లాల మీద ధాన్యాన్ని తడవకుండా కాపాడుకునే ఏర్పాట్లు లేకపోవడం వలన వర్షానికి ధాన్యం తడిసి ముద్దయిందని దీనివలన రైతాంగం ఏం చేయాలో అర్థంకాక దిక్కుతోచని స్థితిలో ఉన్నారని అన్నారు.ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం వలన రైతులు నిండా మునిగే పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు.కావున ప్రభుత్వం మంత్రులు చెబుతున్నట్లుగా తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయడమే కాకుండా బోనస్ కూడా రైతాంగానికి చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో క్రైస్తవ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల కృష్ణారెడ్డి, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కోరబోయిన కుమారస్వామి, సిపిఎం నర్సంపేట పట్టణ కార్యదర్శి హనుమకొండ శ్రీధర్, గొర్రెల మేకల సంఘం జిల్లా కార్యదర్శి పరికి మధుకర్, కుక్కల సతీష్, గడ్డమీది బాలకృష్ణ, కలకోట్ల అనిల్, దాసరి నరేష్, జెట్టి రాజు జగన్నాధం, కార్తీక్, జాటోతు వీరన్న, కందికొండ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## చిన్నపిల్లలకు టీకాలు వేయించాలి

దుగ్గొండి, మే 21, (ప్రభాతవార్త)

చిన్నపిల్లలకు టీకాలు తప్పకుండా వేయించాలని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండలంలోని వెంకటాపురం గ్రామంలో ఉపకేంద్రాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా వ్యాక్సిన్‌లను రికార్డులను పరిశీలించారు. ప్రత్యేక టీకాల కార్యక్రమం 21 నుండి 28 వరకు జరుగుతుందన్నారు. 0 నుండి 5 సంవత్సరాల పిల్లలకు టీకాలు తప్పిపోకుండా చూసుకోవాలన్నారు. వ్యాధి నిరోధక టీకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. 8 ప్రాణాంతక వ్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. ఎన్‌సిడి బీపీ, షుగర్ పరీక్షలు చేయించి మందులు ఇవ్వాలన్నారు. క్షయ వ్యాధిపై గ్రామాల్లో సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గర్భిణీస్త్రీల నమోదు పరీక్షలు చేయించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈవో సాంబయ్య, సూపర్‌వైజర్ సంధ్యారాణి, ఏఎన్ఎం సరిత, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల అభ్యున్నతికి ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలి

ఖానాపురం, మే 21, (ప్రభాతవార్త)

విద్యార్థుల అభ్యున్నతి అభివృద్ధి కోసం ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని శిక్షణ రాష్ట్ర పరిశీలకులు బొమ్మెర కుమారస్వామి, మండల విద్యాధికారిణి శ్రీదేవి అన్నారు. బుధవారం మండలంలోని మోడల్ పాఠశాలలో నిర్వహిస్తున్న ఐదు రోజుల శిక్షణ శిబిరాన్ని ఆయన సందర్శించారు.

ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి కోర్స్ డైరెక్టర్ శ్రీదేవిలతో కలిసి శిక్షణ నిర్మాణ వివరాలను తెలుసుకున్నారు. మండల స్థాయి ప్రాథమిక ఉపాధ్యాయులు వృత్యంతర శిక్షణ ఐదు రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులను ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేసేతున్నారని తెలిపారు. శిక్షణ ద్వారా విద్యార్థులకు మెరుగైన సులభమైన బోధన అందించేందుకు అవకాశం ఉందన్నారు. ఈ శిక్షణలో 59మంది ఉపాధ్యాయులు, 8మంది మండల రిసోర్స్ పర్సన్స్ పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆర్పీలు వాగ్య, కిరణ్, బిక్షపతి, శ్రీనివాస్, చంద్రమౌళి, సారయ్య, కరుణాకర్, భద్రులతో పాటు ఉపాధ్యాయులు, ఎంఆర్‌సి సిబ్బంది, శశిధర్, రాజేందర్, రమేష్, భాస్కర్, శ్రీను, వమేందర్, రజని తదితరులు పాల్గొన్నారు.






నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట,
దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## గోక రామస్వామికి చిత్ర కళామిత్ర అవార్డుతో సన్మానం

నర్సంపేట, మే 21, (ప్రభాతవార్త)





నర్సంపేట పట్టణానికి చెందిన వన ప్రేమి, పర్యావరణ వేత్త,చిత్రకారుడు అయిన గోక రామస్వామిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కోనసీమ, అమలాపురంలో జరిగిన 35వ జాతీయ చిత్ర కళా ప్రదర్శనలో గోకా రామస్వామి చెక్కిన శిల్పాలకు ఆంధ్రప్రదేశ్ ఎమ్మెల్యే మాజీ ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చిన రాజప్ప చిత్ర కళా మిత్ర అవార్డుతో సన్మానించారు.ఈ చిత్ర కళ ప్రదర్శనలో వివిధ రాష్ట్రాల నుండి 100 మంది కళాకారులు పాల్గొన్నారు.గోకా చెక్కిన శిల్పాలు సందేశాత్మకంగా ఉన్నాయని సంస్థ వ్యవస్థాపకులు కొరసాల సీతారామస్వామి కొనియాడారు.రాష్ట్రపతి,ప్రధాన మంత్రుల ప్రశంసలు పొందిన గోకా రామస్వామి యునెస్కో, న్యూ ఢిల్లీ ఉపాధ్యక్షులుగా కొనసాగుతున్నారు.పొయ్యిలోకి వెళ్లే కర్రలను మూర్తులుగా చిత్ర కళతో తయారు చేస్తున్న తెలంగాణా రాష్ట్రానికి చెందిన గోకా రామస్వామి అభినందనీయులని కార్యక్రమానికి వచ్చిన ఆహుతులు కొనియాడారు.

## ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు



నర్సంపేట, మే 21, (ప్రభాతవార్త)

శ్రీ ఆంజనేయ స్వామి మండల దీక్షలో భాగంగా బుధవారం నర్సంపేట శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి సన్నిధిలో ఇరుముడి కట్టుకున్న కన్నెస్వామి నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, కత్తి స్వామి నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి చిప్ప నాగ, కన్నె స్వాములు చెన్నబోయిన సాయి శ్రావణ్ దాస్, గద్దం భీష్మ, స్వాముల మాల విరమణ ఇరుముడి కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంబి వంశీకృష్ణ, నర్సంపేట వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, మాజీ కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శులు మోటం రవికుమార్, నాడెం నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## విత్తనం దుకాణాలను తనిఖీ చేసిన సీడ్ టాస్క్ ఫోర్స్ బృందం

నర్సంపేట, మే 21, (ప్రభాతవార్త)



సీడ్ టాస్క్ ఫోర్స్ బృందం బుధవారం నర్సంపేటలోని విత్తనం దుకాణాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వ్యవసాయ సహాయ సంచాలకులు నర్సంపేట దామోదర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు విత్తనం కొనుగోలు చేసేటప్పుడు అధికృత డీలర్ దగ్గరే కొనాలన్నారు.సీడ్ ప్యాకెట్‌పై అన్ని వివరాలు సరిగ్గా ఉన్నాయో చూసుకోవాలన్నారు.పూర్తి వివరాలతో బిల్లు తీయాలన్నారు.బిల్లు మరియు కాళీ ప్యాకెట్లు పంటకాలం పూర్తి అయ్యే వరకు భద్ర పరచుకోవాలన్నారు.ఈ తనిఖీలో సబ్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, వ్యవసాయ అధికారులు కృష్ణకుమార్, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## శిక్షణ శిబిరము తనిఖీ చేసిన డిఇఓ



**భూపాలపల్లి, మే 21, ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ఐదు రోజుల వృత్యంతర శిక్షణ శిబిరాలను జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్ తనిఖీ చేశారు. మలహర్రావు మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తాడిచెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మహాముత్తారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాటారం శిక్షణ కేంద్రాలను పరిశీలించి అనంతరం మాట్లాడుతూ ఉపాధ్యాయులు శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాఠశాలలో వినియోగించాలని పోటీ పరీక్షలకు విద్యార్థులను సమయత్వం చేసే విధంగా వారిని తీర్చిదిద్దాలని, తరగతి గదిలో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ బోర్డులను వినియోగించి విద్యార్థులకు సులువుగా బోధించాలని రానున్న రోజుల్లో కంప్యూటర్ బోధకులు వస్తున్నారని విద్యార్థులకు కృత్యాధార బోధన చేయాలన్నారు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని తల్లిదండ్రుల సమావేశం తరచూ నిర్వహించి చదువు యొక్క ప్రాముఖ్యతను తెలియజేసి బడి మానివేసిన పిల్లలను కూడా బడికి రప్పించే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో క్వాలిటీ కోఆర్డినేటర్ కాగిత లక్ష్మణ్, మండల విద్యాధికారులు మందల రవీందర్ రెడ్డి, శ్రీదేవి, లక్ష్మణ్ బాబు, మండల రిసోర్స్ పర్సన్లు, జిల్లా రిసోర్స్ పర్సన్లు , ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నూతన బదిలీ విధానము రద్దు చేయాలి

**భూపాలపల్లి, మే 21, ప్రభాతవార్త** ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల రాజేందర్ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బేతెల్లి మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పశునుటి రాజేందర్ మాట్లాడుతూ సింగరేణి మేనేజ్‌మెంట్ తీసుకొచ్చిన కొత్త బదిలీ విధానం కార్మికుల్లో తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటోందని. పర్చేజ్, కోల్ బ్రాంచ్, స్టోర్స్, రిక్రూట్‌మెంట్ సెల్, అకౌంట్స్ వంటి కీలక పోస్టుల్లో బదిలీకి 4 సంవత్సరాల సేవ, పర్మనెంట్ ఉద్యోగులకు 3 సంవత్సరాల సేవ తప్పనిసరి చేయడం, కీలక పోస్టుల్లో గతంలో పనిచేసిన వారిని తిరిగి నియమించకపోవడం, ఉద్యోగ జీవితంలో కేవలం రెండు సార్లు మాత్రమే రిక్వెస్ట్ ట్రాన్స్‌ఫర్‌కు అవకాశం ఇవ్వడం, మ్యూచువల్ ట్రాన్స్‌ఫర్‌కు 10 సంవత్సరాల లోపు సంబంధిత ఏరియాలో పని చేసిన అనుభవం ఉండకూడదనే నిబంధనలు ఉద్యోగుల్లో మానసిక ఒత్తిడిని, కుటుంబ జీవితం, ఉద్యోగ భద్రతపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని పసునూటీ రాజేందర్ పేర్కొన్నారు. కార్మికుల మనోభావాలను, కార్మిక సంఘాలను సంప్రదించకుండా తీసుకొచ్చిన ఈ కఠిన నిబంధనలు సంస్థ ఉత్పత్తి సామర్థ్యాన్ని కూడా ప్రభావితం చేస్తాయని, అందుకే ఈ సర్క్యులర్‌ను వెంటనే రద్దు చేయాలని రాజేందర్ డిమాండ్ చేశారు. ఈ పత్రిక సమావేశం లో పాల్గొన్నవారు ఐ ఎన్ టి యు సి మహిళా అధ్యక్షరాలు ఎం.శేషారత్నం, కేంద్ర వైస్ ప్రెసిడెంట్ జోగ బుచ్చయ్య, డిప్యూటీ జనరల్ సెక్రటరీలు రత్నం సమ్మి రెడ్డి , వేణు గోపాల్ యాదవ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజేశ్ టకూర్ , బ్రాంచ్ సెక్రటరీ లు బొడ్డు అశోక్, ఎండి హుస్సేన్, కుడుదుల శంకర్ , చిప్పకుర్తి రమేష్ , ఎండి అలీం, రవి కిరణ్ ,సజ్జనపు అశోక్ , కోట శ్రీనివాస్ ,నరేష్ , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు




# సరస్వతి పుష్కరాలకు ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు..

### ప్రయాణికుల నుంచి మంచి స్పందన..
### టీజీఎస్ఆర్టిసి మేనేజింగ్ డైరెక్టర్ వి.సజ్జనార్

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో** సరస్వతి పుష్కరాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసిందని ప్రయాణికుల నుంచి మంచి స్పందన వస్తుందని ఆర్టీసీ సంస్థ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రోడ్ ట్రాన్స్పోర్ట్ కార్పొరేషన్ సంస్థ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ ప్రెస్ నోట్ రిలీజ్ చేశారు. కాలేశ్వరం సరస్వతి పుష్కరాల సందర్భంగా వరంగల్ రీజియన్, కరీంనగర్ రీజియన్, ఆదిలాబాద్ రీజియన్, ఖమ్మం రీజియన్, మరియు వివిధ ప్రాంతాల నుండి సరస్వతీ పుష్కరాలకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నామని ఆర్టీసీ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వి. సజ్జనార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చక్కటి రవాణా సౌకర్యం అందించేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రత్యేక ఏర్పాటు చేసిందని అన్నారు. ప్రత్యేక బస్సుల కు ప్రయాణికుల నుంచి మంచి స్పందన లభిస్తుందని అన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు ఆర్టీసీ బస్సు సేవలను వినియోగించుకుంటున్నారని అన్నారు. పుష్కరాల సమయంలో భారీగా ఏర్పడుతున్న ట్రాఫిక్ ను క్లియర్ చేయడంలో ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సేవలు అందించడంలో ఆర్టీసీ డ్రైవర్లు, మరియు కండక్టర్లు ఎంతో కృషి చేస్తున్నారని వారికి ప్రత్యేక అభినందనలు తెలపడం జరుగుతుందని సజ్జనార్ అన్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా మరింత ప్రత్యేక బస్సులను అందుబాటులోకి తీసుకురావడానికి సంస్థ సిద్ధంగా ఉందని, తాత్కాలిక బస్ స్టేషన్ నుంచి సరస్వతి ఘాట్ దాకా ఉచిత బస్సులు సింగరేణి వారి సౌజన్యంతో భక్తులకు సౌకర్యంగా ఉండేందుకు టీజీఎస్ఆర్టిసి ప్రత్యేక ఉచిత బస్సులు నడుపుతోందని అన్నారు. ఈ ప్రత్యేక సేవలు ప్రయాణికులకు అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ముఖ్యంగా వరంగల్ రీజియన్ హనుమకొండ నుండి బస్సుల నిర్వహణను ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి విజయభాను పర్యవేక్షిస్తున్నారని బస్సుల ఆపరేషన్ ను సమర్థవంతంగా నిర్వహించేందుకు సీనియర్ అధికారులు 24 X 7 విధులు నిర్వహి స్తున్నారని సజ్జనార్ అన్నారు. ప్రతి ఐదు నిమిషములకు ఒక బస్సు తాత్కాలిక బస్ స్టేషన్



నుండి బయలుదేరి సరస్వతి ఘాట్ వరకు వెళుతుందని ఈ సేవలు ఉదయం 5 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు అందుబాటులో ఉంటాయని భక్తుల ఈ అవకాశాన్ని సద్విని చేసుకోవాలని అధికారులు సూచించారు . అలాగే ప్రయాణికులు ఎటువంటి అసౌకర్యాలకు గురికాకుండా ఉండేందుకు ఆర్టీసీ ప్రత్యేక వైద్య శిబిరాన్ని కూడా ఏర్పాటు చేసిందని అన్నారు. అవసరమైన సందర్భంలో ఆర్టీసీ వైద్యులతో ప్రయాణికులకు వైద్యశాల అందిస్తుందని అన్నారు. ప్రయాణికులు తమ సొంత వాహనాలను వినియోగించుకోకుండా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి తమ గమ్యస్థానాలకు సురక్షితంగా చేరాలని అలాగే " మహాలక్ష్మి పథకం " ద్వారా ఉచిత ప్రయాణ సేవలను మహిళలందరూ వినియోగించుకోవాలని ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి విజయభాను అన్నారు. సొంత వాహనాల వల్ల ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుందని కాబట్టి ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ప్రజలందరూ సురక్షితంగా తమ గమ్యస్థానం చేరాలని వరంగల్ రీజినల్ మేనేజర్ డి విజయభాను అన్నారు.




## భూపాలపల్లి మున్సిపాలిటీని అన్ని విధాలా అభివృద్ధి చేస్తా : ఎమ్మెల్యే జీఎస్సార్

**భూపాలపల్లి, మే 21, ప్రభాతవార్త** భూపాలపల్లి మున్సిపాలిటీని అన్నివిధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. ఈరోజు బుధవారం సాయంత్ర భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పుల్లూరిరామయ్యపల్లి తో పాటు వేశాలపల్లి లో వివిధ అభివృద్ధి పనులకు మున్సిపల్ కమిషనర్ బిర్రు శ్రీనివాస్, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నేతలతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపనలు చేశారు. ముందుగా పుల్లూరిరామయ్యపల్లిలో పెద్దకుంటపల్లి నుండి పుల్లూరిరామ య్యపల్లి వరకు టీయూఎఫ్ఐడీసీ నిధులు రూ.355 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న కల్వర్టులు, బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం వేశాలపల్లి లో రూ.100 లక్షలతో సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులను శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడారు. భూపాలపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేస్తున్నాన్నని తెలిపారు. అదేవిధంగా, భూపాలపల్లి పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కొరకు సుమారు రూ.400 కోట్లతో ప్రతిపాదనలు ఇదివరకే సీఎం రేవంత్ రెడ్డి, మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీదేవి కి పంపినట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. త్వరలోనే మంజూరు అయితే, అట్టి పనులను కూడా ప్రారంభించనున్నట్లు తెలిపారు.

## రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగించాలి. ..

**చిట్యాల, మే 21 ప్రభాతవార్త:** మాజీ ప్రధా ని స్వర్గీయ రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగించాలని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్



మూల శంకర్ గౌడ్ ఉన్నారు. మండల కేంద్రంలో టౌన్ అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మూల శంకర్ గౌడ్ మాట్లాడుతూ స్వర్గీయ రాజీవ్ గాంధీ భారతదేశానికి ఏడవ ప్రధానిగా ఉత్తమ సుపరిపాలనను అందించారని గుర్తు చేశారు. ప్రధానంగా దేశంలో శాస్త్ర సాంకేతిక రంగానికి పునాదులు వేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఆయన నేటి తరానికి ఆదర్శప్రాయుడని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ కార్యదర్శి చిలుకల రాజ కొమురయ్య, జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, నాయకులు ఉమ్మడి సత్యనారాయణ, చిరుముల రాజమోళి, బుర్ర మల్లేష్ గౌడ్, గుర్రపు తిరుపతి, బుర్ర కరుణాకర్, శనిగరపు మొగిలి, గుర్రపు నరసయ్య, సదయ్య, నరసింహా రా ములు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చైల్డ్ హెల్ప్ లైన్ పై ట్రైనింగ్ క్లాస్..

**భూపాలపల్లి రూరల్, మార్చి 21, ప్రభాతవార్త :** భూపాల్ పల్లి ప్రభుత్వ ఉపాధ్యాయులకు లైఫ్ స్కిల్ ట్రైనింగ్ ప్రోగ్రాంలో భాగంగా భూపాలపల్లి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న చైల్డ్ హెల్ప్ లైన్ 1098, సఖి181, బేటి బచావో బేటి పడావో శాఖల గూర్చి జిల్లా కేంద్రంలో కొనసాగుతున్న ప్రభుత్వ ఉద్యోగులకు ట్రైనింగ్ క్లాసులో చైల్డ్ హెల్ప్ లైన్ సంస్థల గురించి వివరించడం జరిగిందని భూపాలపల్లి జిల్లా చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ గుర్రం తిరుపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సఖి సెంటర్ కోఆర్డినేటర్ గాయత్రి పాల్గొన్నారు. చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ తిరుపతి మాట్లాడుతూ లైఫ్ స్కిల్ కు ఆహ్వానించిన ఎంఈఓ దేవా నాయక్, రిసోర్స్ పర్సన్ రమేష్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలు సందర్భంగా తెలిపారు.

## నాయకులతో సీఎం పిఎఫ్ కమిషనర్ సమావేశం




**భూపాలపల్లి, మే 21, ప్రభాతవార్త :** సీఎం పిఎఫ్ కమీషనర్ హరి పచోరి గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలతో జిఎం ఆఫీసు కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం సమావేశం నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి హాజరైనారు. ఈ కార్యక్రమంలో సీఎం పిఎఫ్ , పెన్షన్ సెటిల్మెంట్స్ లో ఏవైనా ప్రాబ్లమ్స్ ఉంటే సంభందిత అధికారుల దృష్టికి తీసుకురావాలని కమీషనర్ సూచించారు. అలాగే సీఎం పి ఎఫ్ , పెన్షన్ సెటిల్మెంట్స్ తొంద రగా పూర్తి అయ్యే విధంగా సంభందిత అధికారులు చొరవ తీసుకో వాలని ఆయన సూచ్నిచారు. ఈ కార్యక్రమంలో రీజినల్ కమిషనర్ గోవర్ధ న్, ఎస్ ఓ టు జి ఎం కవింద్ర, పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, డివైపిఎం క్రాంతి కుమార్, రాజు, సీఎం పి ఎఫ్ కార్యాలయ ప్రతినిధులు రాఘవేంద్ర రావు, శ్రీధర్, అన్ని గనుల సంక్షేమ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

# అగ్రగామి దేశంగా నిలుపుటకు కృషిచేసిన మహనీయుడు రాజీవ్‌గాంధి



*గార్ల, మే21 ప్రభాతవార్త:*
ప్రపంచ దేశాలలో భారతదేశాన్ని అగ్రగామి దేశంగా నిలుపుటకు కృషిచేసిన నవభారత నిర్మాత, యువతకు స్పూర్తిప్రదాత మహనీయుడు భారత మాజీప్రధాని భారతరత్నరాజీవ్‌గాంధి అని సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టి సభ్యులు, పిసిసి డెలిగేట్ ఎడ్ల శ్రీరాంయాదవ్ అన్నారు. దివంగతనేత మాజీప్రధాని రాజీవ్‌గాంధి వర్థంతి సందర్భంగా బుధవారం పార్టి మండల అద్యక్షులు ధనియాకుల రామారావు ఆద్వర్యంలో స్థానిక నెహ్రూసెంటర్‌లో రాజీవ్‌గాంధి చిత్రపటానికి, మండల కాంగ్రేస్ పార్టి వర్కింగ్ ప్రసిడెంట్ తాళ్ళపల్లి కృష్ణగౌడ్ ఆద్వర్యంలో స్థానిక సీతంపేట రోడ్‌లోని రాజీవ్‌గాంధి కాంస్య విగ్రహానికి వేర్వేరు కార్యక్రమంలో వారు మండల కాంగ్రెస్‌పార్టి నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు దేశప్రధాని హయాంలో రాజీవ్‌గాంధి మొట్టమొదటి సారిగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటి) రంగాన్ని దేశంలో ప్రవేశపెట్టి అభివృద్దికి కృషిచేశారన్నారు. అంతేకాకుండా ఎన్నో ప్రభుత్వరంగ సంస్థలను స్థాపించి జాతికి అంకితం చేసి దేశాభివృద్ధికి పాటుపడటమే కాక నిరుద్యోగ నిర్మూలనకు ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఆయన ఆశయాలను స్పూర్తిగా తీసుకొని సాధనకోసం మనమందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈకార్యక్రమంలో ఓబిసి సెల్ రాష్ట్ర ఉపాద్యక్షులు ఎడ్ల అప్పయ్య, పార్టి మండల అద్యక్షులు ధనియాకుల రామారావు, పార్టి మండల వర్కింగ్ ప్రసిడెంట్ తాళ్ళపల్లి కృష్ణగౌడ్, మాజీ ఎంపిపి మాళోత్ వెంకట్‌లాల్, జిల్లా ఎస్సి సెల్ అద్యక్షులు బాపనపల్లి సుందర్, పట్టణ అద్యక్షులు పల్లా నర్సయ్య, మండల నాయకులు గంగావత్ రాంసింగ్, హథిరాంనాయక్, గుగులోత్ శ్రీనివాస్, జవ్వాజి శ్రీనివాస్, దీకొండరాము, బయ్యాసురేష్, ఎర్రగడ్డ శ్రీనివాస్, వస్యానాయక్, పాల్తియా, యూత్ జిల్లా నాయకులు షేక్ యాకూబ్‌పాష, పిల్లలమర్రి వీరస్వామి, చింటుగౌడ్, పిచ్చయ్య, తదితరులున్నారు.

# యువత గంజాయికి బానిసై బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారు

**-గంధంపల్లి-కొత్తపేటలో గుప్పుమంటున్న గంజాయి**

**-గంజాయిని అరికట్టాలని వేడుకుంటున్న తల్లిదండ్రులు**

*బయ్యారం,మే21,ప్రభాతవార్త:*
యువత గంజాయికి బానిసై తమ బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారు.. పిల్లలను అతిగారాబం కంటే క్రమశిక్షణతో పెంచడం ఎంతో ముఖ్యం. కొన్ని సందర్భాల్లో అతి గారాబం తల్లిదండ్రుల ప్రాణాల మీదకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. వివరాల్లోకి వెలితె.. బయ్యారం మండలంలోని గంధంపల్లి-కొత్తపేట పంచాతీయ పరిధిలో కోటగడ్డ చుట్టుప్రక్కల పరిసర గ్రామాల్లో 50నుండి 100మంది యువత గంజాయి మత్తులో మునిగిపోతున్నారని పలు ఆరోపణలు ఉన్నాయి. ఉదయం లేవగానే మత్తుకు బానిసైన యువత గంజాయిని సేవిస్తూ ఇంటి వద్ద తల్లిదండ్రులను బెదిరిస్తూ వారి వద్ద నుండి బలవంతంగా డబ్బులు లాగేసుకుంటున్నారు. కొంతమంది గంజాయి వ్యాపారులు యువతను ఆకర్షించి మత్తు పదార్థాలకు అలవాటు చేసి వారినుండి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తూ గంజాయి వ్యాపారాన్ని మూడు పువ్వులు, ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారు. మత్తుకు బానిసైన యువత దాని నుండి తేరుకోకపోవడంతో తల్లిదండ్రులపై భారం పడుతుందని దీనిని ఎక్కడ బయటపెడితే మా పిల్లల భవిష్యత్తు ఆగమవుతుందోనని కొట్టుమిట్టాడుతూ ఎవరికి చెప్పుకోవాలో అర్థంకాక తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పట్టణ ప్రాంతాల నుండి కొంతమంది కారు డ్రైవర్‌లు ఈ గంజాయిని సరఫరా చేస్తున్నట్లు యువత తల్లిదండ్రులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. యువత మత్తులో ఉండడంతో గతంతో పోలిస్తే నేరాలు పెరిగిపోయాయని దీంతో బాధిత కుటుంబాలు అనేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికైనా సంబందిత అధికారులు గంజాయి ఎవరు సప్లై చేస్తున్నారు, ఎక్కడి నుండి వస్తుందనే విషయాలపై ముమ్మర దర్యాప్తు చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజీవ్‌గాంధీ



*మహబూబాబాద్ టౌన్,మే21,ప్రభాతవార్త:*
భారత మాజీ ప్రధాని, భారతరత్న అవార్డు గ్రహీత స్వర్గీయ రాజీవ్‌గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా బుధవారం స్థానిక బైపాస్ సెంటర్‌లో ఎస్టి సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ నాయకులు ఘనపురం అంజయ్యతో కలసి ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, దేశంలో మొదటిసారిగా ఐటి రంగానికి పునాది వేసిన నేత రాజీవ్‌గాంధీ అని కొనియాడారు. దేశాన్ని శాంతిమార్గంలో నడిపించిన ఘనత గాంధీ కుటుంబానికే దక్కుతుందన్నారు. 34సంవత్సరాల క్రితం దేశం కోసం ప్రాణలర్పించిన నాయకుడన్నారు. దేశంలో ఐటి రంగానికి బాటలు వేసిన నాయకుడని కొనియాడారు. నేడు మహిళలపై, ఆదివాసిలపై, దళితులపై దేశంలో దాడులు జరుగుతున్నా బిజెపి ప్రభుత్వం నిమ్మకునీరెత్తనట్లు వ్యవహరిస్తుందన్నారు. బిజెపి ప్రభుత్వం రెచ్చగొట్టే దోరణిలో రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారన్నారు. శాంతియుతంగా దేశాన్ని కాపాడలంటే రాహుల్‌గాంధీ నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పడాలని అప్పుడే రాజీవ్‌గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మినారాయణ, కాట భాస్కర్, ఎం.డి అరుణ్, పోతురాజు రాజు, రాజేందర్, సత్యమనోరమ, ప్రసాద్, గిరిధర్ గుప్తా, రవినాయక్, విజయలక్ష్మి, లక్ష్మి, ప్రసాద్, రామదాసు, రామచంద్రు, గఫూర్, శంకర్, రాము, చరణ్, శోభన్, దుర్గేశ్, లకావత్ పద్మ, గుగులోతు దేవి తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా ఇంటర్మీడియెట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు

**-జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్**

*మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:*
నేటి నుండి ఈ నెల 29వరకు జరిగే ఇంటర్మీడియెట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల వద్ద పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 8గంటల నుండి సాయంత్రం 6.30గంటల వరకు సెక్షన్ 163బిఎన్ఎస్ఎస్ అమలులో ఉంటుందన్నారు. పరీక్ష కేంద్రాల నుండి 200మీటర్ల వరకు గుంపులుగా ఉండరాదన్నారు. ఎలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు నిర్వహించరాదన్నారు. పరీక్ష సమయంలో పరిసరాల్లోని ఇంటర్నెట్, జీరాక్స్ సెంటర్‌లు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా ట్రాఫిక్ పోలీసులు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. నిబందనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# ఉపాధి చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

*గార్ల, మే21 ప్రభాతవార్త:*



కేంద్రబడ్జెట్‌లో రెండున్నర లక్షల కోట్లరూపాయలు కెటాయించి జాతీయగ్రామీణ ఉపాధి చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్రఅద్యక్షులు జి. నాగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో సంఘం జిల్లాఅద్యక్షులు మండరాజన్న అద్యక్షతన జరిగిన సంఘం జిల్లా ఆఫీస్ బేరర్స్ మండల బాధ్యత సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో బిజెపి మోడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఉపాధజ చట్టానికి కెటాయింపులు స్థంభించిపోయాయని, సబ్సిడీలకు కోతలు విధించారన్నారు. లోలు పెంచి నాణ్యమైన ఆహారపదార్థాలు అందించాలని, అర్హులందరికి రేషన్‌కార్డులు అందించాలని డిమాండ్ చేశారు. ఉపాధికూలీలకు పెండింగ్ లేకుండా వేతనాలు చెల్లించాలని, కొత్తజాబ్‌కార్డులను అందించి పనిని కల్పించాలని, పనిప్రదేశాల్లో కనీసవసతి సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధికూలీల సమస్యల పరిష్కారం కోసం ఈనెల30న జిల్లా కలెక్టరేట్ ముందు దర్నాకార్యక్రమం చేపట్టనున్నట్లు అత్యదిక సంఖ్యలో ఉపాధికూలీలు పాల్గొని విజయవంతం చేయాలని సంఘం జిల్లా కార్యదర్శి అలవాల వీరయ్య కోరారు. ఈకార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాద్యక్షులు ఎండి యాకూబ్, గోడిశాల వెంకన్న, జిల్లా సహాయ కార్యదర్శి వంగూరి పెద్దవెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు లింగోజ్ బ్రహ్మాచారి, సైదులు, తదితరులున్నారు.

# సిపిఐ పార్టీ బలోపెతానికి కృషిచేయాలి

**-సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి**

*మరిపెడ,మే21,ప్రభాతవార్త:*
సిపిఐ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపెతం చేయడానికి కార్యకర్తలు క్రియాశీలక ప్రజా ఉద్యమాలు చేపట్టాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మరిపెడ పట్టణంలో అక్కినపల్లి రాములు అధ్యక్షతన జరిగిన ఐదవ మహాసభలో వారు పాల్గొని మాట్లాడుతూ గత 11సంవత్సరాలుగా కేంద్రంలో పరిపాలన చేస్తున్న బిజెపి పార్టీ నిత్యవసర వస్తువుల ధరలు నియంత్రించడంలో, యువతకు ఉపాధి కల్పించడంలో పూర్తిగా విఫలమైయ్యారన్నారు. దేశ సంపదను కార్పోరేట్లకు కారుచౌకగా కట్టబెడుతూ, రాజ్యాంగ సంస్థలను ఇష్టారీతిగా వాడుకుంటూ రాజ్యాంగ మూల సుత్రాలకు విఘాతం కలిగిస్తున్నారన్నారు. అనంతరం మరిపెడ పట్టణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శిగా మల్లెపాక యాకన్న, సహాయ కార్యదర్శిగా పగిళ్ల అంజయ్యతో పాటు ఏడుగురితో కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ, నారాయణ, వెంకన్న, సైదులు, వెంకన్న, రమేష్, నరేష్, యుగంధర్, లింగయ్య, మధు, నర్సయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## పనికి తగిన వేతనం కల్పించాలంటూ ఉపాధి కూలీల ధర్నా

చిన్నగూడూరు,మే21,ప్రభాతవార్త:



పనికి తగిన వేతనం కల్పించాలని చిన్నగూడూరు మండల కేంద్రానికి చెందిన ఉపాధి హామి కూలీలు బుధవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగారు. తుమ్మిడి చెరువులో 13రోజులు పనిచేస్తే కేవలం మూడు రోజులకు బిల్లు వేశారని మిగతా 10రోజులు డబ్బులు ఎటుపోయాయని వారు కూలీలు ప్రశ్నించారు. ఉపాధిహామి ప్రభుత్వ అధికారుల మద్య సమన్వయ లోపం వలన ఎర్రటి ఎండలో కష్టపడిన కూలీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. పని ప్రదేశంలో కనీస వసతులు లేక ఇబ్బందులు పడుతున్నామని కనీస మౌలిక సౌకర్యాలు కల్పించాలని కోరుతూ పెద్దఎత్తున ఉపాధి కూలీలు ధర్నాలో పాల్గొన్నారు.

**-ఏపివో మాధవి వివరణ:**

ఇట్టి ధర్నాపై ఏపివోను వివరణ కోరగా పనులు ముగిశాక నష్టపోయిన ఉపాధి కూలీలకు పని కల్పించి పరిహారం అందిస్తామని తెలిపారు.

## హిస్టరీ అండ్ టూరిజం మేనేజ్మెంట్ విభాగములో రాజేష్‌కు డాక్టరేట్

ఎడ్యుకేషన్ కేయు, మే 21 ప్రభాతవార్త:



కాకతీయ విశ్వవిద్యాలయం హిస్టరీ అండ్ టూరిజం మేనేజ్మెంట్ విభాగ, టూరిజం మేనేజ్మెంట్ పరిశోధకుడు నిమ్మల రాజేష్ కు విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల డాక్టరేట్ ప్రకటించారు, డాక్టర్ నిమ్మల రాజేష్ "హిస్టారికల్ మోన్యుమేంట్స్ ఇన్ నార్త్ తెలంగాణ ఫర్ ది ప్రమోషన్ ఆఫ్ టూరిజం ఏ స్టడీ " అనే అంశంపై విభాగ విశ్రాంత ఆచార్యులు డాక్టర్ టి. దయాకర్ రావు పర్యవేక్షణలో పూర్తీ చేసారు, కంటాయపాలెం గ్రామం, తొర్రూరు మండలం కు చెందినా డాక్టర్ నిమ్మల రాజేష్ ను పలువురు బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అబినందించారు.

## కేయూఎన్ఎస్ఎస్ విద్యార్థులకు అభినందనలు

ఎడ్యుకేషన్ కేయు, మే 21 ప్రభాతవార్త:



కాకతీయ విశ్వవిద్యాలయ బయో టెక్నాలజీ విభాగ జాతీయ సేవా పథకం ఇద్దరు వాలంటీర్ లు ఈనెల 15, 16 తేదిలలో, కర్ణాటక రాష్ట్రం లోని, మంగళూర్ లోని యేనిపోయా డీమ్డ్ టూ బి యూనివర్సిటీ లో నిర్వహించిన ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఐకాన్ యూత్ - 2025 కాకతీయ యూనివర్సిటీ నుంచి పాల్గొన్న ఇద్దరు వాలంటీర్ లు గుజ్జర వికాస్ తేజ, శ్రీజా జాదవ్ లు విజయవంతంగా పాల్గొన్నారు అని, కాకతీయ యూనివర్సిటీ జాతీయ సేవ పథకం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ తెలిపారు, వీరిలో గుజ్జర వికాస్ తేజ ఇన్నోవేటివ్ హోరిజన్స్ ఐడియాథన్ ఫర్ ట్రాన్స్ఫర్మేటివ్ స్టార్టప్స్" అనే అంశం పై పోస్టర్ ప్రదర్శించినట్టు, శ్రీజా జాదవ్ థీమ్ పేపర్ ను ప్రదర్శించినట్టు ఆయన తెలిపారు, వీరిని వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, విభాగ అధిపతి డాక్టర్ టి. శాస్త్రి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రాధిక అబినందనలు తెలిపారు.

## గునిగంటి కుటుంబాన్ని పరామర్శించిన ఇల్లందు ఎమ్మెల్యే

చిన్నగూడూరు,మే21,ప్రభాతవార్త:



మండలంలోని గుండంరాజుపల్లి గ్రామంలో ఇటీవల గునిగంటి బుచ్చాలు మరణించగా బుధవారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుమారులైన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న, జగన్, మోహన్, డోర్నకల్ బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్‌లను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట కోరం సురేందర్, వీరబాబు, దుర్గాప్రసాద్, మూల మధుకర్‌రెడ్డి, భూక్య ప్రవీణ్‌నాయక్, నాగేశ్వర్‌రావు, టియుడబ్ల్యూజె ఐజెయు జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్, డాక్టర్ వివేక్, అంగిరేకుల నరేష్, దాసరి రాజు తదితరులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## మహిళలు ఔత్సాహితకను పెంపొందించుకోవాలి

**-ఎంఐఎస్ అధికారి అక్కల రమేష్**

సంగెం, మే 21, ప్రభాతవార్త:



మహిళల్లో ఔత్సాహికితను పెంపొందించుకున్నప్పుడే అన్ని రంగాల్లో సమానంగా రాణిస్తారని ఎంఐఎస్ అధికారి అక్కల రమేష్ అన్నారు. బుదవారం రోజున సంగెం మండలంలో మొండ్రాయి గ్రామంలో ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం క్షేత్రసిబ్బంది తీటి ప్రవీణ్, నాగరాజుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎంఐఎస్ అధికారి అక్కల రమేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి రమేష్ మాట్లాడుతూ మహిళా సంఘాలు, క్షేత్రస్థాయి నుండి మహిళల్లో వారు ఔత్సహికతను పెంపొందించుకున్నప్పుడే అన్ని రంగాల్లోనూ రాణించగలుగుతారని, ఇందులో మహిళల పాత్ర గణనీయమైనని దీనికి కుటుంబ పోషణతో పాటు వ్యవసాయ రంగంలో కూడా మహిళలు ముఖ్య పాత్ర వహించాలని ఆయన వారికి సూచించారు. పురుషులతో పాటు మహిళలు కూడా సమాన స్థాయిలో ఎదగాలని వారు సాధికారతను పెంపొందించుకోవాలని అంతేకాకుండా మహిళలు ఎవరిపై ఆధారపడకుండా తమంతట తాము ప్రతి రంగంలోనూ అభివృద్ధితో పాటు ఔత్సహికతను పెంపొందించుకున్నప్పుడే సమాజంలో వారు గుర్తింపు పొందుతారని అదేవిధంగా మహిళా సంఘాలు వారి శ్రేయోభివృద్ధి కోసం వివిధ కుటీర పరిశ్రమలు స్థాపించుకొని సమాజాభివృద్ధి కోసం తోడ్పడాలని వారు సమాజంలో గౌరవంగా రాణించాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో టియు మేనేజర్ అయాషనిషాక్, గ్రామ బీసీ కో ఫార్మర్స్, వీవో సంఘ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంసీఏ పరీక్షల పరిశీలించిన కేయు విసి

ఎడ్యుకేషన్ కేయూ, మే21 ప్రభాతవార్త:

కాకతీయ విశ్వవిద్యాలయ ఎం.సి.ఎ సెమిస్టర్ పరిక్షల నిర్వహణ ను వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి కాంపస్ లోని ఎకనామిక్స్ విభాగ పరిక్షా కేంద్రం లో పరిశీలించారు. వైస్ ఛాన్సలర్ వెంట రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం, విభాగ అధిపతి ఆచార్య బి. సురేష్ లాల్ తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## ఆలయాలు ప్రశాంతతకు నిలయాలు

నెల్లికుదురు, మే 21,ప్రభాతవార్త:



ఆలయాలు ప్రశాంతతకు నిలయాలని డిసిసి ఉపాద్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్ అన్నారు.బుధవారం మండలంలోని హేమ్లాతండాలో నిర్వహించుకుంటున్న ఆంజనేయస్వామి,బొడ్రాయి పండుగకు తమవంతు కానుకగారూ.5116 అందచేశారు.ఈ కార్యక్రమంలో తండావాసులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడివో కార్యాలయంలో సమయపాలన పాటించని ఉద్యోగులు

**-11 గంటలకు కూడా ఖాళీ కూర్చిలే దర్శనం**

**-సమస్యలు ఎవరికి చెప్పుకోవాలంటూ ప్రజల ఆగ్రహం**

చిన్నగూడూరు,మే21,ప్రభాతవార్త:



చిన్నగూడూరు ఎంపిడివో కార్యాలయంలో అధికారుల తీరు వారు ఆడిందే ఆట పాడిందే పాట అన్న చందంగా తయారైంది. వారు ఎప్పుడు వస్తే అప్పుడే పనులు ప్రారంభమవుతాయన్న ధీమాతో విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. బుధవారం ఉదయం 11గంటలు అయినా కార్యాలయానికి ఏ ఒక్క ఉద్యోగి రాకపోవడమే వారి నిర్లక్ష్యానికి పరాకాష్ట. అయితే ఉపాధి కూలీలు పనికి తగిన వేతనం కల్పించాలంటూ ధర్నా చేసి కార్యాలయంలో అధికారికి వినతిపత్రం ఇద్దామని రాగా కార్యాలయంలో ఏ ఒక్క అధికారి లేకపోవడంతో వారు ఆశ్చర్యానికి లోనైయ్యారు. అధికారుల తీరు ఇలా ఉంటే పనులు ఎలా జరుగుతాయని సమయపాలన పాటించని అధికారులపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

-ఎంపిడివోను వివరణ కోరగా తాను ఫీల్డ్‌లో ఉన్నానని సమాదానం చెప్పారు.

## ఇస్రో కోఆర్డినేటర్లుగా జితేందర్, సరిత నియామకం

ఎడ్యుకేషన్ కేయూ, మే 21 ప్రభాతవార్త:





భారతీయ అంతరిక్ష నౌకా నిర్వహణ కేంద్రం (ఇస్రో) వరంగల్ ప్రాంతీయ కోఆర్డినేటర్లుగా హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఫిజిక్స్ విభాగం సహాయ ఆచార్యులు డాక్టర్ లాదల జితేందర్, డాక్టర్ ఆలేటి సరిత లను నియమిస్తూ ఇస్రో చైర్మన్ ఉత్తర్వులు జారీ చేశారని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సుంకర జ్యోతి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జ్యోతి ఇరువురిని అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇస్రో ఔన్నత్యాన్ని పెంపొందించడం కోసం ముఖ్యంగా విద్యార్థులు పరిశోధనల పట్ల అవగాహన పెంపొందించే దిశగా పనిచేస్తారని ప్రస్తుతం ఇస్రో చేపట్టే ప్రతిష్టాత్మకమైన పరిశోధనల పై విద్యార్థులకు అవగాహన పెంపొందించుటకు వీరు ఇరువురు పనిచేస్తారని ప్రిన్సిపాల్ జ్యోతి తెలిపారు. డాక్టర్ జితేందర్ , డాక్టర్ సరితలను కళాశాల అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థులు అభినందించారు.




# బాలామృతంలో 'బల్లి'..! ప్యాకెట్‌లో ప్రత్యక్షం

*గూడూరు, మే 21, ప్రభాతవార్త*

చిన్నారులకు పోషక విలువలను అందించేందుకు స్త్రీశిశు సంక్షేమశాఖ (ఐసిడిఎస్) ద్వారా అందిస్తున్న 'బాలామృతం' ప్యాకెట్లో బల్లి కళేబరం బయటపడిన సంఘటన మండలకేంద్రంలోని ఓ అంగన్వాడీ కేంద్రం పరిధిలో జరిగింది. తమ చిన్నారికి బాలామృతం అందించేందుకు ప్యాకెట్ విప్పి పౌడర్‌ను ఒక గిన్నెలో పోసిన సమయంలో దానిలో మృతి చెంది ఉన్న బల్లిని గుర్తించిన తల్లిదండ్రులు అవాక్కయ్యారు. వెంటనే విషయాన్ని సంబంధింత అంగన్వాడీ టీచర్‌కు సమాచారం ఇవ్వడంతో దీనిపై అధికారులు పరిశీలన చేపట్టారు. ఈనెల 20న సాయంత్రం జరిగిన ఈ సంఘటన బుధవారం ఉదయం వెలుగుచూసింది. వివరాలిలా ఉన్నాయి. గూడూరు పంచాయతి శివారు గొల్లగూడెం అంగన్వాడీ కేంద్రం పరిధిలో నమోదై ఉన్న చిన్నారులకు బాలామృతం పంపిణీలో భాగంగా వేసవి సెలవుల కారణంగా ఈనెల 3న లబ్దిదారుల ఇళ్లల్లోకే నేరుగా అందజేసారు. ఇందులో మండల ప్రియాంక యేడాదిన్నర బాబు దేవాన్ష్ కొరకు కూడా ఈ ప్యాకెట్ అందజేసారు. కాగా దీనిని వినియోగించేందుకు ఈనెల 20న సాయంత్రం బాబు తల్లి ప్యాకెట్ తెరిచి బాలామృతం పొడిని ఒక గిన్నెలో పోస్తున్న క్రమంలో అందులో చనిపోయి ఉన్న బల్లిని గుర్తించారు. ఈ విషయాన్ని అంగన్వాడీ టీచర్ సువర్ణకు సమాచారం ఇవ్వడంతో ఆమె తన పై అధికారులకు విషయం తెలియజేసింది. ఈమేరకు బుధవారం డిడబ్ల్యుఓ ధనలక్ష్మి, సిడిపిఓ నిలోఫర్‌అజ్మీ, సూపర్‌వైజర్ కళావతిలు గొల్లగూడెం అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి విచారణ జరిపారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రం పరిధిలో లబ్దిదారులుగా ఉన్న చిన్నపిల్లల తల్లులందరిని సమావేశపరచి బాలామృతం ప్యాకెట్ల గురించి ఆరా తీయడం జరిగిందదని, టిహెచ్‌ఆర్ కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల మాదిరిగానే ఈనెల కూడా బాలామృతం ప్యాకెట్లను లబ్దిదారులకు అందజేయగా ప్రియాంకకు అందజేసిన ప్యాకెట్‌లో బల్లి ఉన్నట్లుగా తెలిపారని, అయితే తెలంగాణ ఫుడ్స్ నుండి సరఫరా అయే ప్యాక్‌డ్ పదార్థాలన్నీ స్టాండర్డ్‌గానే ఉంటాయని, ఇప్పటి వరకు ఏ సెంటర్ నుండి కూడా ఇలాంటి సంఘటనలు ఎదురు కాలేదని అన్నారు. ఒకవేళ ప్యాకెట్ సీల్ తీసి పెట్టి ఉంటే అందులోకి బల్లి పోయే అవకాశం ఉంటుందనే కోణంలో కూడా విచారించడం జరిగిందని, అయితే తాము ప్యాకెట్ తీసుకున్న తర్వాత ఊరికి వెళ్లి వచ్చామని, మంగళవారం రోజే దానిని తెరిచామని ప్రియాంక కుటుంబ సభ్యులు చెప్పారని సిడిపిఓ తెలిపారు. తదుపరి చర్యలలో భాగంగా తమ విచారణ నివేదికను డైరక్టరేట్ అధికారులకు అందజేస్తామని తెలిపారు. ఇదిలా ఉండగా ఈ సమాచారం అందుకున్న తెలంగాణ ఫుడ్స్ టెక్నికల్ టీం బుధవారం సాయంత్రం



గూడూరుకు చేరుకొని ఈ వ్యవహారంపై పరిశీలన జరిపారు. బల్లి కనిపించినట్లుగా చెపుతున్న బాలామృతం ప్యాకెట్‌ను ల్యాబ్ టెస్టుల నిమిత్తం వారు తమ వెంట తీసుకువెళ్లినట్లు తెలిసింది.

## వివాదంలో గూడూరు ఎస్ఐ

*గూడూరు, మే 21, ప్రభాతవార్త*

గూడూరు ఎస్ఐ గిరిధర్‌రెడ్డి తాజాగా ఓ వివాదంలో చిక్కుకున్నారు. మండలంలోని గోవిందాపురం గ్రామానికి చెందిన అంగోత్ ప్రశాంత్ అనే యువకుడిని బెల్లం అక్రమ రవాణా చేస్తున్నాడనే నెపంతో అదుపులోకి తీసుకొని చేయి చేసుకున్న సంఘటనపై ప్రజా సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఈ చర్యకు పాల్పడిన ఎస్ఐ పై చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్ చేయడంతో రెండు రోజులుగా ఈ వ్యవహారం తీవ్ర చర్చనియాంశంగా మారింది. ఐదు రోజుల క్రితం ప్రశాంత్ తన ద్విచక్రవాహనంపై నల్ల బెల్లం తరలిస్తూ పోలీసులకు పట్టు బడ్డాడు. అయితే దీనిపై కేసు నమోదు చేసిన ఎస్ఐ గిరిధర్‌రెడ్డి ఆ మరుసటి రోజు ప్రశాంత్‌ను పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి అతనిని తీవ్రంగా కొట్టాడని ప్రజా సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. ఇదే అంశాన్ని ప్రశాంత్ కూడా మీడియా ముందు చెప్పడంతో విషయం సీరియస్‌గా మారింది. మహబూబాబాద్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రశాంత్‌ను ఈనెల 20న పరామర్శించిన ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు భీమానాయక్, డిఎస్‌ఎఫ్ఐ జాతీయ కన్వీనర్ డాక్టర్ వివేక్‌తో పాటు పలువురు ఆ సంఘాల నాయకులు ఎస్ఐ తీరుపై విరుచుకు



పడ్డారు. ప్రశాంత్‌ను తీవ్రంగా కొట్టిన ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని అక్కడి నుండే డిమాండ్ చేసారు. కాగా బుధవారం ఈ నాయకులు గూడూరు సిఐకి, జిల్లా పోలీసు ఉన్నతాధికారులను కలిసి ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలని డిమాండ్ చేసారు. బెల్లం తరలిస్తూ తప్పు చేసిన ప్రశాంత్‌పై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి తప్ప విచక్షణారహితంగా కొట్టడం ఏమిటని వారు ఈ సందర్భంగా ప్రశ్నించారు. కాగా ప్రశాంత్‌పై తాను చెయి చేసుకోలేదని ఎస్ఐ చెపుతున్నారు. ఇదిలా ఉండగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రశాంత్‌ను బుధవారం మండలానికి చెందిన బిజెపి నాయకులు కూడా పరామర్శించారు.

## గూడూరులో రాజీవ్ వర్ధంతి

*గూడూరు, మే 21, ప్రభాతవార్త*

దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ 34వ వర్ధంతిని కాంగ్రెస్‌పార్టీ



మండలశాఖ ఆధ్వర్యంలో బుధవారం గూడూరులో నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రసిడెంట్ శ్రీపాల్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలుతో పాటు బొల్లికొండ మధు, చంటి స్వామి, ఎండి రసూల్, అర్రెం వీరస్వామి, రాసమల్ల యాకయ్య, ఎలమందల శ్రీనివాస్, సయ్యద్, గంగయ్య, శ్రీను, వెంకట్‌రెడ్డి, కుమార్, సుభాష్‌రెడ్డి, రాములు తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ పరీక్షలను పరిశీలించిన పరీక్షల నియంత్రణ అధికారి ఎడ్యుకేషన్

*కేయూ, మే 21 ప్రభాతవార్త:*

కాకతీయ విశ్వవిద్యాలయ డీగ్రీ రెండవ సెమిస్టర్ పరిక్షల నిర్వహణ ను



ఏటూరునాగారం ప్రభుత్వ డిగ్రీ కాలేజీ లో పరిక్షల నియత్రణ అధికారి ఆచార్య కట్ల రాజేందర్ అదనపు పరిక్షల నియంత్రణ అధికారి డాక్టర్ పి.వెంకటయ్య తో కలిసి పరిశీలించారు. అదే విధంగా భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ని కుడా సందర్శించి పరిశీలించినట్లు, పరిక్షలు ప్రశాంతంగా జరుగుతునట్టు వారు వెల్లడించారు.

## మావోయిస్టు కగార్ తో 25 కి పైగా హత్య చేయడాన్ని ఖండించండి : సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ

*కొత్తగూడ మే 21 ప్రభాత వార్త*

మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాలా కేశవరావుతో సహా 25కి పైగా మావోయిస్టులను హత్య చేయడాన్ని ఖండించండి అని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి సూర్య బుధవారం ఆయన ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా మధ్య భారత అడవుల్లో భారత ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో హత్యాకాండను కొనసాగిస్తుందన్నారు. బుధవారం ఉదయం నుండి ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలో నారాయణపూర్ జిల్లా అబూజ్ మడ్ లో ప్రభుత్వ బలగాలు జరిపిన కాల్పుల్లో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజుతో పాటు 25కి పైగా మృతి చెందారని, శాంతి చర్చలకు మావోయిస్టు పార్టీ కేంద్ర ప్రభుత్వాన్ని పదే పదే కోరింది. ఆపరేషన్ కగార్ ని ఆపివేయాలనీ, మేధావులు, ప్రజాస్వామిక వాదులు మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు, అయినా కూడా నరేంద్రమోడీ, అమిత్ షాల బీజేపీ ప్రభుత్వం పట్టిచ్చుకోవడం లేదు. పైగా నరమేధాన్ని తీవ్రతరం చేసింది. రోజూ ఈ దేశ పౌరులను హత్యలు చేస్తూ పోతుంది. అడవి నుండి ఆదివాసీలను ఖాళీ చేయించి, అడవి సంపదను కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టడానికే ప్రభుత్వం ఆపరేషన్ కగార్ చేపట్టిందని, ఆపరేషన్ కగార్ ని వెంటనే నిలిపివేసి, బలగాలను వెనక్కి రప్పించాలని ప్రభుత్వం చేస్తున్న ఈ హత్యలపై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జిలచే న్యాయ విచారణ జరిపించాలన్నారు. ఈ రోజు బూటకపు ఎన్కౌంటర్లో మరణించిన నంబాల కేశవరావు మరియు మిగతా మావోయిస్టు పార్టీ సభ్యులకు సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ విప్లవ జోహార్లు ప్రకటిస్తుందన్నారు. ప్రభుత్వం చేస్తున్న ఈ నరమేధాన్ని ప్రజలూ, ప్రజాస్వామిక వాదులు ఖండించాలని పిలుపునిచారు.

## టిడబ్ల్యూజేఏ మహాసభను విజయవంతం చేయండి

*కొత్తగూడ మే 21 ప్రభాతవార్త*

టిడబ్ల్యూజేఏ ద్వితీయ మహాసభ ను విజయవంతం చేయాలని టిడబ్ల్యూజేఏ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ లక్ష్మణ్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేందర్ నాయక్ లు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రం లో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతం లో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ లకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర మీడియా అకాడమీ ప్రకటించిన గిరిజన జర్నలిస్ట్ లకు శిక్షణ తరగతులను వెంటనే చేపట్టాలని కోరారు. ప్రభుత్వ పథకాల్లో గిరిజన జర్నలిస్ట్ లకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఈ నెల వరంగల్ లోని హరిత హోటల్ లో నిర్వహించే ద్వితీయ మహాసభ కు గిరిజన జర్నలిస్ట్ లు హాజరు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం గంగారాం ఎస్సై రవి కుమార్ కి మహాసభ ఆహ్వాన పత్రిక అందచేశారు. ఈ కార్యక్రమం లో టిడబ్ల్యూజేఏ రాష్ట్ర నాయకులు నరసింహ నాయక్, జిల్లా ప్రచార కార్యదర్శి బోడ రాజు నాయక్, జిల్లా నాయకులు తాటి సుదర్శన్, వాసం వెంకట్, గట్టి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

*కొత్తగూడ మే 21 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు ధనసరి సీతక్క ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ కొత్తగూడ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య ఆధ్వర్యం లో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ఈ దేశ సార్వభౌమ్యన్ని ప్రపంచానికి చాటి చెప్పారని రాజీవ్ గాంధీ హాయంలోనే అధునాతనమైన ఐటీ ఇండస్ట్రీలో దేశంలో సరికొత్త సంస్కరణలో తీసుకొచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్ల నారాయణరెడ్డి, డిసిసి జనరల్ సెక్రెటరీ బానోత్ రూప్ సింగ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి, మాజీ వైస్ ఎంపీపీ కాడబోయిన జంపయ్య, మండల అధికార ప్రతినిధి ఇర్ప రాజేశ్వర్, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ బొల్లు రమేష్, మండల నాయకులు బీట్ల శ్రీనివాస్, సతీష్, సోలం వెంకన్న, కుమార్, గుమ్మడి సమ్మయ్య వజ్జ బాలరాజ్, లక్షీ నారాయణ, మల్లెల లక్ష్మణ్, తేజవత్ దేశ్య నాయక్, బిక్షపతి. మండల పార్టీ నాయకులు గ్రామ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు



# కుటుంబ సమేతంగా దర్శించుకున్న జిల్లా కలెక్టర్

<u>కాళేశ్వరం, మే 21, ప్రభాతవా</u>

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ బుధవారం ఉదయం తన కుటుంబసభ్యులతో కలిసి గోదావరిలో పుష్కర స్నానం ఆచరించారు. అనంతరం వ కాళేశ్వరం లోని ప్రసిద్ధ కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీన ప్రారంభమైన సరస్వతి పుష్కరాలకు పెద్ద ఎత్తున భక్తులు వస్తూ పుష్కర స్నానాలు, కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించుకుంటున్నారని తెలిపారు. పుష్కరాలు భక్తి, శ్రద్ధలకు ప్రతీకగా నిలుస్తున్నాయని, భక్తులు త్రివేణి సంగమంలో పుష్కర స్నానం చేయడం వల్ల ఆధ్యాత్మికంగా శుభఫలితాలు లభిస్తాయని పేర్కొన్నారు. ప్రజలందరూ నియమ నిష్టలతో, శాస్త్రోక్తంగా పుష్కర స్నానాలు చేయాలని, పర్యావరణాన్ని కాపాడేందుకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దేవాలయ అధికారులు కలెక్టర్ కుటుంబానికి పూర్ణ సేవలు అందించారు. భద్రతా ఏర్పాట్లను సమీక్షి ంచిన కలెక్టర్, పుష్కరాలకు సంబంధించిన ఇతర ఏర్పాట్లపై అధికారులను ఆదేశించారు. రానున్న రోజుల్లో భక్తుల రద్దీ విపరీతంగా పెరిగే అవకాశం ఉందని తదనుగుణంగా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా భక్తులు వాహనాల్లో అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున అదనంగా పార్కింగ్ స్థలాలను కూడా గుర్తించనున్నట్లు తెలిపారు.





# వీచుతున్న గాలి దుమారాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి..

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

<u>కాళేశ్వరం, మే 21, ప్రభాతవా</u>

కాళేశ్వరంలో గాలి దుమారాలు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు వచ్చే అవకాశమున్న నేపథ్యంలో సింగరేణి రెస్క్యూ, ఎన్డిఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం కాళేశ్వరంలోని పరిస్థితులను సమీక్షి ంచిన ఆయన, అతి తక్కువ సమయంలో స్పందించి సహాయ చర్యలు చేపట్టే విధంగా అన్ని విభాగాల అధికారులకు సూచనలు జారీ చేశారు. ప్రత్యేకంగా సింగరేణి రెస్క్యూ టీమ్, ఎన్‌డీఆర్ఎఫ్ (ఎన్డిఆర్ ఎఫ్), ఎస్‌డీఆర్ఎఫ్ (ఎస్ డి ఆర్ ఎఫ్) బృందాలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. వాకీటాకీల ద్వారా సంబంధిత బృందాలతో రక్షణ చర్యలు, అత్యవసర సమయంలో తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహిం చారు. గాలిదుమారం, వర్షం వల్ల ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తినా వెంటనే స్పందించేందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. విద్యుత్ తీగలు తెగిపోవడం వంటి పరిస్థితులకు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. అధికారులు, రెస్క్యూ బృందాలు అప్రమత్తత చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.



# రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలి...

### కలెక్టర్ ప్రావీణ్య..

<u>ప్రభాతవార్త సుబేదారి:</u>

రాజీవ్ వికాస పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులు ఎంపిక ప్రక్రియ ను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. బుధవారం మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మున్సిపల్ కమిషనర్లు, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, ఎస్సీ కార్పొరేషన్, బీసీ కార్పొరేషన్, మండల అభివృద్ధి అధికారుల తో రాజీవ్ యువ వికాసం, ఉపాధి హామీ పథకం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో భాగంగా దరఖాస్తులను పరిశీలించి పూర్తి చేయాలని. క్యాటగిరి వైజ్ గా, రిజర్వేషన్ నిష్పత్తిని అనుసరించి జూన్ 24 వరకు మండల స్థాయి కమిటీలతో ఎంపిక ప్రక్రియను పూర్తి చేసి జిల్లా స్థాయికి లబ్ధిదారులు జాబితాను అందించాలని ఆమె తెలిపారు జిల్లాలో 10565 అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడం జరిగిందని కలెక్టర్ తెలిపారు 50 వేల లోపు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను మండల స్థాయి కమిటీలచే ఎంపిక పూర్తి చేసి మే 24 వరకు తుది జాబితాను సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. బ్యాంకు లింకేజీ ఉన్న దరఖాస్తులు, అర్హులైన జాబితాను కూడా పూర్తిచేసి జూన్ రెండు నాటికి లబ్ధిదారుల కు మంజూరు ఉత్తర్వులు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ఆమె తెలిపారు ఇందుకు గాను పూర్తిస్థాయిలో అధికారులు లబ్ధిదారులు ఎంపిక ప్రక్రియ ను పూర్తి చేయాలని కలెక్టర్ కోరారు. ఉపాధి హామీ పథకం ద్వారా లక్ష్యంగా ఎంచుకున్న 7675 పని దినాలకు గాను ఇప్పటివరకు 3645 పని దినాలు పూర్తి చేయడం జరిగిందని రుతుపవనాలు ముందే వచ్చే అవకాశం ఉన్నందున జూన్ 15 నాటికి లక్ష్యాన్ని అధిగమించి పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే పనులు గ్రామ అవసరాలను దృష్టిలో ఉంచుకొని పనులు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలో టాయిలెట్ల నిర్మాణం మరియు కిచెన్ షెడ్లు పనులు కూడా పూర్తి చేయాలని కిచెన్ షెడ్లలోని వ్యర్థ పదార్థాలు వర్మీ కంపోస్ట్ తయారు చేసే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో గ్రేటర్ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, డిఆర్డిఓ మేన శ్రీను, పిడి హౌసింగ్ రవీందర్, డిపిఓ లక్ష్మీ ్మ రమాకాంత్, ఎల్డిఎం శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలి..

### ప్రజారోగ్యాన్ని పరిరక్షించాలి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

<u>జనగామ టౌన్, మే 21 ప్రభాతవార్త:</u>

ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజారోగ్యాన్ని పరిరక్షి ంచాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో గల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ..జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సందర్శించి, ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర ్భంగా ఆసుపత్రిలోని పలు విభాగాలను కలియ తిరుగుతూ ఒక్కో విభాగం పనితీరును పరిశీలించి, వైద్యులకు తగిన సూచనలు చేశారు. వైద్యులు, సిబ్బంది విధులకు సమయానికి రావాలని ఆదేశించారు. రోగులకు నిత్యం అందుబాటులో ఉండాలని, వివిధ రోగాలతో ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యులు, సిబ్బంది మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఆసుపత్రి లోపల, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. దవాఖానాలో చికిత్స పొందుతున్న రోగులను ఆప్యాయంగా పలకరిస్తూ, వసతులు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. వైద్యం సమయానికి అందిస్తున్నారా? లేదా? వైద్యులు ఎలా చూస్తున్నారు? వైద్య చికిత్సలు మంచిగా అందుతున్నాయా? ఔషధాలన్నీ ఆస్పత్రిలోనే ఇస్తున్నారా? అని ఆరా తీశారు. ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి డబ్బులు వృథా చేసుకోకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో కల్పిస్తోన్న అన్ని సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే సీటీ స్కాన్ సేవలను త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని, లాప్రోస్కోపీ సేవలు, డెంటల్ సేవల్లో భాగంగా రూట్ కెనాల్ సేవలను మరింతగా పెంచాలన్నారు. ఆసుపత్రిలో పలు విభాగాల్లోని ఏసీలను పునరుద్ధరించాలని, పూర్తిగా పనికిరాకుండా ఉంటే కొత్తవి అమర్చాలని ఆదేశించారు. యూడీఐడీ కేటాయింపు కోసం దివ్యాంగులను ఎక్కువ సేపు వరకు వేచి ఉండేలా చేయకుండా, వెంటవెంటనే వారిని పరీక్షి ంచాలన్నారు. ఆసుపత్రిలో రోగులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేసిన లిఫ్ట్ ని తనిఖీ చేసి, సంతృప్తి వ్యక్తం చేశారు. ఇదే విధంగా ఎంసీహెచ్ లో కూడా లిఫ్ట్ ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం కలెక్టర్ హెచ్ఓడీలు, వైద్యులతో సమావేశమయ్యారు. ఆస్పత్రిలో సమస్యల గురించి వైద్యులతో చర్చించారు. ఆస్పత్రిలో వైద్య పరికరాల కొరత లేకుండా ఎప్పటికప్పుడు కొనుగోలు చేయాలని, ఆస్పత్రికి వచ్చే రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వైద్య చికిత్సలతో పాటు మౌలిక వసతులను కూడా మెరుగుపరచాలని సూచించారు. అనంతరం నూతనంగా నిర్మిస్తోన్న వైద్య కళాశాలను సంద ర్శించి, పర్యవేక్షి ంచారు. మెడికల్ కళాశాల నిర్మాణ పనులను, విద్యా ర్థుల వసతి గృహం నిర్మాణంపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. పారి శుద్ధం కోసం వేసే పైప్ లైన్స్, ప్రహారీ గోడ, మూత్రశాలలు, మరుగుదొడ్లు, తది తరాల వంటి వాటిపై ఇంజనీరింగ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ తనిఖీలో వైద్య కళాశాల ప్రిన్సిపల్ గోపాల్ రావు,



# డిసిల్టింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయండి

### బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే

### నయీం నగర్ నాలా, మంగలి వాగు నాలాల పరిశీలన...

<u>వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త</u>

నాలల డిసిల్టింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం హనుమకొండ పరిధిలోని నయీమ్ నగర్ నాల, మంగలి వాగు బ్రిడ్జి నాలాలను కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి డిసిల్టింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయుటకు ఇంజనీరింగ్ అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షాలు విస్తృతంగా కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో హనుమకొండ పరిధిలో వెంటనే డిసిల్టింగ్ ప్రక్రియను చేపట్టి వేగవంతంగా పూర్తి చేయాలని, భారీ వర్షాలు కురిసే నేపథ్యంలో నీరు సాఫీగా వెళ్లిపోవడానికి వీలుగా హిటాచి ల ద్వారా పూడిక తీత ప్రక్రియ చేపట్టి ఎలాంటి ఆటంకాలు లేకుండా వరదనీరు సాఫీగా వెళ్ళిపోయేలా ఇంజనీరింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షి స్తూ నాలాల్లో పూడికతీత ప్రక్రియ వేగవంతంగా పూర్తి కావడానికి కృషి చేయాలని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఈ రాజకుమార్ ఏఈ హరికుమార్ వర్క్ ఇన్స్పెక్టర్లు హరికృష్ణ రఘు తదితరులు పాల్గొన్నారు.



# శిక్షణలో నేర్చుకున్న అంశాలను తరగతి గదుల్లో అన్వయించాలి

## -జిల్లా అధనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మచారి

*మహబూబాబాద్ అగ్రికల్చర్,మే21,ప్రభాతవార్త:*

ఉపాద్యాయులు శిక్షణా తరగతుల్లో నేర్చుకున్న అంశాలను తరగతి గదుల్లో అన్వయించాలని జిల్లా అధనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మచారి ఉపాద్యాయులకు సూచించారు. బుధవారం జిల్లాకేంద్రంలో జరుగుతున్న ఉపాద్యాయ శిక్షణా తరగతులను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ఉపాద్యాయుల పాత్ర కీలకం అన్నారు. ఉపాద్యాయులు తమ బోధనా నైపుణ్యాలను మెరుగుపర్చుకోవడానికి శిక్షణ తరగతులు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. అదేవిధంగా వ్యాయామ ఉపాద్యాయలుకు నిర్వహించిన ఐదురోజుల శిక్షణను రాష్ట్ర పరిశీలకులుగా తోటకూరి వెంకటేశ్వర్లు సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యాప్రమాణాలు పెంచడం ఒక్క ఉపాద్యాయుల వల్లే సాద్యమవుతుందన్నారు. లైఫ్‌స్కిల్స్ సంబందించి జెండర్ ఈక్విటి, ఫోక్సో హ్యూమన్ ట్రాఫికింగ్ అంశాలకు సంబందించి జిల్లా చైల్డ్ వెల్ఫేర్ చైర్మన్ డాక్టర్ నాగవాణి, చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ వీరన్నలు



ఉపాద్యాయులకు జీవన నైపుణ్యాల పట్ల అవగాహన కల్పించారు. ఎకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ ఆజాద్ చంద్రశేఖర్ సందర్శించి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏకశీల పాఠశాలలో జరుగుతున్న శిక్షణను ఉద్దేశించి రాష్ట్ర అబ్జర్వర్ మాట్లాడుతూ ఇలాంటి శిక్షణలతో వ్యాయామ ఉపాద్యాయులు కొత్తకొత్త మెలుకువలు నేర్చుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్పిలు వాసిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి, బానోత్ చాంప్లానాయక్, బొజ్జ సురేందర్, ఇమామ్‌తో పాటు వందమంది వ్యాయామ విద్య, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

# బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి

*గార్ల, మే21 ప్రభాతవార్త:*

ఆసుపత్రికి వచ్చే రోగులకు నిత్యంఅందుబాటులో ఉంటు విధులపట్ల నిర్లక్ష్యం వహించకుండా వైద్యసేవలు అందిస్తు బాద్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని జిల్లా డిసిహెచ్ఎస్‌బి డాక్టం వెంకటరాములు ఆదేశించారు. వైద్యులు, సిబ్బంది ఆసుపత్రిలో అందుబాటులో లేకపోవడంపై వచ్చిన ఫిర్యాదు మేరకు బుధవారం స్థానిక కమ్యూనిటి హెల్త్‌సెంటర్‌ను అకస్మికంగా సందర్శించి తనిఖీచేశారు. ఈసందర్బంగా ఆసుపత్రి రికార్డులను పరిశీలించి వైద్యులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. మంగళవారం పురుగుల మందు సేవించిన ఓయువతి ఆసుపత్రికి వస్తే వైద్యులు, సిబ్బంది అందుబాటులో లేనట్లు ఫిర్యాదు అందిందని, అందుబాటు వైద్యసిబ్బంది లేకపోవడం పట్ల అసంతృప్తిని వ్యక్తం చేశారు. రోగులకు అత్యవసరమైన వైద్యం అందించడంలో అందుబాటులో లేకుండా విధులను నిర్లక్ష్యం చేస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వైద్యసిబ్బంది అందుబాటులో లేకపోవడంపై విచారణ చేపట్టి రాష్ట్రవైద్యశాఖ ఉన్నతాధికారులకు నివేధిక అందజేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ హన్మంతరావు, వైద్యసిబ్బంది, తదితరులున్నారు.



# నూతన వధువువరూలను ఆశీర్వదించిన ఎమ్మెల్యేర్త్రాషనాయకులు

*గార్ల, మే21 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని కృష్ణతార ఫంక్షన్‌హాల్‌లో బుధవారం నిర్వహించిన సిపిఎం జిల్లా కారద్యర్శి వర్గసభ్యులు కందునూరి శ్రీనివాస్ సుజాత దంపతుల కుమార్తె అనుజ్ఞ వివాహ వేడుకలో ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య, సిపిఎం, సిఐటియు రాష్ట్ర, జిల్లా నాయకులు, మండల మాజిప్రజాప్రతినిధులు, ప్రముఖులు, మండల వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు. ఈసందర్బంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య, సిపిఎం కేంద్రకమిటి సభ్యులు జి.నాగయ్య, ఇల్లందు నియోజకవర్గ మాజీ శాసనసభ్యురాలు బాణోత్ హరిప్రియానాయక్, సిపిఎం రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్, రాష్ట్రకమిటి సభ్యులు పి.సోమయ్య, సుబ్బారావు, మహబూబాబాద్, ఖమ్మం జిల్లా కార్యదర్శులు సాధుల శ్రీనివాస్, నున్నా నాగేశ్వరావు, సిఐటియు రాష్ట్రకార్యదర్శి వంగూరి రాములు, మండల సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, మాజీ జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ, మాజీఎంపిపిలు మాళోత్ వెంకట్‌లాల్, మూడ్ శివాజీచౌహన్, మాజీఎంపిటిసిలు శీలంశెట్టి రమేష్, కాంగ్రెస్ పార్టి మండల అద్యక్షులు ధనియాకుల రామారావు, మండల వర్కింగ్ ప్రసిడెంట్ తాళ్ళపల్లి కృష్ణగౌడ్, జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి, బిఆర్ఎస్ పార్టి మండల అద్యక్ష, ప్రధానకార్యదర్శులు గంగావత్ లక్ష్మణ్ నాయక్, పానుగంటి రాధాకృష్ణ, మాజి సర్పంచులు అజ్మీర బన్సిలాల్, సిపిఎం జిల్లా నాయకులు ఆకుల రాజు, కుంటా ఉపేందర్, మండరాజన్న, రాజమౌళి, వీరయ్య, మధు, కవిత, ప్రమీల, కెవిపిఎస్ రాష్ట్రనాయకులు నందిపాటి మనోహర్, బిజెపి మైనార్టి మోర్చా రాష్ట్రకార్యదర్శి రావూక విమల్‌కుమార్‌జైన్, న్యూడెమక్రసి జిల్లా, మండల నాయకులు జడ సత్యనారాయణ, సక్రు, సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు, మాజివైస్ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్, మండల కార్యదర్శి జంపాల వెంకన్న, ప్రముఖులు, తదితరులు వధువు వరూలు అనుజ్ఞ ప్రదీప్‌కుమార్,లను అక్షింతలతో ఆశీర్వదించారు.



# బెస్ట్ అవైలబుల్ స్కూల్ ప్రవేశం కొరకు ధరఖాస్తులు చేసుకోవాలి

*గార్ల, మే21 ప్రభాతవార్త:*



బెస్ట్ అవైలబుల్ స్కీం ద్వారా ప్రవేటు పాఠశాలలో ప్రవేశం పొందడానికి షెడ్యూల్ తరగతులకు చెందిన విద్యార్థులు ధరఖాస్తులు చేసుకోవాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్య హరినాయక్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. సంబందిత జిల్లా కార్యాల యాల్లో ధరఖాస్తులను పూర్తి చేసి ఈనెల26వ తేది వరకు సంబందిత కార్యాలయాల్లో అందించాలని, మండల పరిధిలోని విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

*నిడమనూరు ప్రభాతవార్త మే 21*

నిడమనూరు మండలం గుంటుపల్లి గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో కంప సాగర్ లో ఉన్న కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అవగాహన కార్యక్రమంలో కృషి విజ్ఞాన కోఆర్డినేటర్ శ్రీనివాసరావు అధ్యక్షతనతో ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు సాగు ఖర్చును తగ్గించి అధిక నికర ఆదాయం పెంపొందించేందుకు రైతులకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా చంద్రశేఖర్, శాస్త్రవేత్తలు మాట్లాడుతూ తక్కువ యూరియా వాడకం అనగా రసాయన ఎరువులు వాడకం సాగునీటిని ఆధార్ చేయడం అంశాలపై సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఉద్యాన శాఖ అధికారి రిషిత.. సందర్భంగా మాట్లాడుతూ పామ్ ఆయిల్ బత్తాయి కూరగాయలు సాగు గురించి వివరించడం జరిగింది. విస్తరణ అధికారి క్రాంతి కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రాముఖ్యత గురించి వివరించారు తెలంగాణ విత్తనాభివృద్ధి విత్తన అధికారి మాట్లాడుతూ విత్తనలభ్యత , మంచి రకాలు దిగుబడి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నిడమనూరు వ్యవసాయ కమిటీ డైరెక్టర్, శేఖర్ రెడ్డి రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాద్యాయుల చేతుల్లోనే విద్యార్థుల భవిష్యత్తు

## -జిల్లా రిసోర్స్ పర్సన్ ప్రవీణ్

*మరిపెడ,మే21,ప్రభాతవార్త:*

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల భవిష్యత్తు ఉపాద్యాయుల చేతుల్లోనే ఉందని మహబూబాబాద్ జిల్లా రిసోర్స్ పర్సన్ ప్రవీణ్ అన్నారు. బుధవారం మున్సిపాలిటి కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో జరుగుతున్న ఉపాద్యాయ శిక్షణ తరగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు క్రమం తప్పకుండా ఉపాద్యాయులు సమయపాలన పాటిస్తూ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ విద్యాసంవత్సరం 5వేల ప్రాథమిక పాఠశాలల్లో కంప్యూటర్ ల్యాబ్‌లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యను అందించాలని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులకు నమ్మకం కలిగేలా విద్యాబోధన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో అనితాదేవి, క్వాలిటి కోఆర్డినేటర్‌లు, ఉపాద్యాయులు పాల్గొన్నారు.


# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా తిరంగ ర్యాలీ

*బయ్యారం,మే21,ప్రభాతవార్త:*

కాశ్మీర్‌లోని పహల్గమ్‌లో భారతీయులపై ముష్కరులు జరిపిన దాడికి ప్రతీకారంగా త్రివిధ దళాలు పాకిస్తాన్‌పై చేసిన దాడులకు మద్ధతుగా ప్రజలు భారీ ర్యాలీ నిర్వహించారు. వివిధ రాజకీయ, ప్రజ, కుల, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గన్నారు. వర్తక వ్యాపారులు షాప్‌లను బంద్ చేసి తిరంగ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ దేశంపైకి ఎవరు దాడికి యత్నించినా భారతీయులందరూ ఒక్కటై ముక్తకంఠంతో సైనికులకు మద్ధతిస్తామని పెర్కొన్నారు. పాక్ ద్వంద్వ నీతిని అవలంభిస్తుందని ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా భారతీయులందరూ ఒక్కటేనని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జాతీయ జెండాలు, భారీ పతాకాన్ని ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించారు. భారత్ మాతాకీజై, వందేమాతరం నినాదాలు చేస్తూ పాటలు పాడుతూ సైనికుల సేవలను కొనియాడారు. ఈ ర్యాలీలో మండల అధ్యక్షులు నాయిని శ్రీనివాస్, తుమ్మల శ్రీనివాస్‌రావు, ఊకె రామ్మూర్తి, క్రాంతికుమార్, చంద్రయ్యచారి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్‌గాంధీ వర్ధంతి వేడుకలు

*బయ్యారం,మే21,ప్రభాతవార్త:*



మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని మండలంలోని కొత్తపేట – గంధంపల్లి గ్రామంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్‌నాయక్ ఆధ్వర్యంలో జరిగిన రాజీవ్‌గాంధీ వర్ధంతి వేడుకలకు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరై వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ బడుగు బలహీన వర్గాల కొరకు అనేక సంస్కరణలు చేపట్టిన గొప్ప నేత అని, ప్రజల కోసం తన ప్రాణాలను వదిలిన గొప్ప నాయకుడని కొనియాడారు. రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిగా చేసేంత వరకు పార్టీ కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మూల మధుకర్‌రెడ్డి, కారుబోతుల రామ్మూర్తి, కడియాల వెంకటరామయ్య, బొమ్మకంటి రాంబాబు, చల్ల సురేష్, అన్నపూర్ణ, శ్రీను, అశోక్‌రెడ్డి, సీతారాంరెడ్డి, రాందాస్, సతీష్, శివ, యాకుబ్, చారి, రామయ్య, మోహన్, రామునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్‌గాంధీ వర్ధంతి వేడుకలు

*మరిపెడ,మే21,ప్రభాతవార్త:*

దేశానికి సాంకేతికను తీసుకొచ్చిన మహానేత రాజీవ్‌గాంధి అని మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జాటోతు సురేష్‌నాయక్ అన్నారు. రాజీవ్‌గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం మున్సిపాలిటి కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిధి గృహ ఆవరణలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారతదేశాన్ని నిలిపిన ఘనత రాజీవ్‌గాంధీకే దక్కుతుందన్నారు. దేశంలో బీదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు వారు చేసిన కృషి ఎప్పటికి మరువలేనిదన్నారు. ఐటి రంగానికి పునాది వేసి చరిత్ర సృష్టించారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ కార్యదర్శి ఎం.డి అప్సర్, ఎస్సిసెల్ అధ్యక్షుడు రవికాంత్, బంక ప్రమోద్, తేజావత్ అఖిల్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలి



*నర్సంపేట, మే 21, ప్రభాతవార్త*

విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలి అని హెచ్‌ఎం స్వరూప అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వేసవి శిక్షణ శిబిరం ముగిసిందన్నారు. చిన్నారులకు యోగా, డాన్స్, చిత్రలేఖనం, స్పోకేన్ ఇంగ్లీష్‌లో ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆసక్తి ఉన్న అంశాలపై నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ముగింపు కార్యక్రమంలో విద్యార్థులు నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఏపిసి చైర్మన్ జిల్లెళ్ల భవాని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి యువత రాజీవ్ గాంధీని ఆదర్శంగా తీసుకోవాలి



*నల్లబెల్లి, మే 21, ప్రభాతవార్త*

ఐటీ రంగాన్ని ఆనాడే భారతదేశానికి మొట్టమొదటిసారిగా పరిచయం చేసిన మహానీయుడు భారతరత్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీని నేటీ యువత ఆదర్శంగా తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నల్లబెల్లి మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారము నిర్వహించారు. ముందుగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ నేడు దేశంలో ఐటీరంగం పరుగులెత్తుతుంది అంటే దానికి కారణం ఆ మహానీయుడైన నాటి ప్రధాని రాజీవ్ గాంధీ చలవే అని ఆయన గుర్తు చేశారు. ఆ మహానీయుడు ఆశయ సాధన కోసం నేటి యువతతో పాటు మేధావులు విద్యావంతులు ముందుకు సాగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పైనాల అశోక్, ఇస్త్రారి శేఖర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, మాజీ మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రఘుపతిరావు, మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాలోతు చరణ్‌సింగ్, యువజన కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు పురుషోత్తమ సురేష్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు ఏడాకుల సంపత్‌రెడ్డి, పార్టీ మండల ఉపాధ్యక్షుడు పెంతల కొమరారెడ్డి, మాలోతు మోహన్, నాయకులు బత్తిని మల్లయ్య, తేజావత్ సమ్మయ్యనాయక్, ఇంద్రారెడ్డి, రాజిరెడ్డి, ఉపేందర్‌రెడ్డి, రాజకొమురయ్య, తిరుపతి, రమేష్, వీరన్న తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి

*గట్టుప్పల్,21మే,ప్రభాతవార్త:*

రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, పార్లమెంటులో చట్టం చేయాలని రైతుసంఘం నాయకులు బండ శ్రీశైలం అన్నారు. బుధవారం గట్టుప్పల్ మండల కేంద్రంలో రైతు సంఘం నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లచట్టాలను, విద్యుత్ సంస్కరణలను ఉపసంహరించుకోవాలని అన్నారు. నరేంద్రమోడీ ప్రభుత్వం కార్పోరేట్ కంపెనీలకు అనుకూలంగా వ్యవహరిస్తుందన్నారు. వారి లాభాలకోసం ప్రభుత్వరంగసంస్థలను ప్రైవేట్‌పరం చేస్తుందన్నారు. పోరాటి సాధించుకున్న 44కార్మిక చట్టాలలో 29చట్టాలను నాలుగు కోడ్‌లుగా మార్పు చేయడం దుర్మార్గమన్నారు. ఈ కోడ్‌లు అమలు జరిగితే కార్మికులు బానిసలుగా మారతారన్నారు. అనంతరం రైతుసంఘం నూతన మండలకమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా ముసుకుబుచ్చిరెడ్డి, కార్యదర్శిగా చాపల మారయ్య, సహాయ కార్యదర్శులుగా అచ్చిన శ్రీనివాస్, పడసబోయిన వెంకటయ్య, ఉపాధ్యక్షులుగా రాచమల్ల వెంకట్‌రెడ్డి, దోటి గాలయ్యలతోపాటు మరో 11మంది తో నూతన కమిటీని ఎన్నుకున్నారు.

# రైతులంటే ఎంతో ఇష్టం: ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి





## విచ్చలవిడిగా రసాయనాలు వాడకండి... సహజసిద్ధమైన ఎరువులపై దృష్టి సారించండి..

*తల్లాడ, మే 21, ప్రభాతవార్త*

రైతులంటే తనకు ఎంతో ఇష్టం అని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రైతులను రాజు చేయడమే ధ్యేయంగా ముందుకు సాగుతుందని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని గంగదేవిపాడు సొసైటీ ఆధ్వర్యంలో రైతులకు జీలుగు విత్తనాలు పంపిణీ చేసిన అనంతరం చైర్మన్ తూము వీరభద్రరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం వద్ద డబ్బులు లేకపోయినా రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులకు ముందుగానే జీలుగులను ఇచ్చేందుకు సిద్ధమైందని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది రైతులకు రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ధాన్యానికి బోనస్ కూడా ప్రకటించగా ఒక్క తల్లాడ మండలానికే రూ. 30 కోట్లు రైతుల ఖాతాలో జమ అయ్యాయని గుర్తు చేశారు. ఈ సీజన్‌లో ధాన్యం విషయంలో కొన్ని సమస్యలు ఉత్పన్నమయ్యాయని వాటిని భవిష్యత్తులో జరగకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతులు కూడా విచ్చలవిడిగా రసాయనాలు వాడ వద్దని, వాటి ద్వారా రైతులకు గుండెపోటు, క్యాన్సర్ వ్యాధులతో కుటుంబాలకు దూరమవుతున్నారని, రైతులు సహజ సిద్ధమైన ఎరువుల వాడకం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని, విచ్చలవిడిగా రసాయనాలు వాడితే అనారోగ్యం పాలవుతున్నారని, చిన్న తనం నుండే ఆరోగ్య సమస్యల ఎదురవుతాయని గుర్తు చేశారు. రైతులు బయోఫెర్టిలైజర్ వాడే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన పెంపొందించాలని కోరారు. సొసైటీ చైర్మన్ తూము వీరభద్రరావు మాట్లాడుతూ ఈ రబీలో ఎమ్మెల్యే రాగమయి, మంత్రులు తుమ్మల సహకారంతో సొసైటీ పరిధిలో 2,37,000ల ధాన్యం బస్తాలను రైతుల నుండి కొనుగోలు చేయడం జరిగిందని, తనకెంతో గర్వంగా ఉందన్నారు. ప్రస్తుతం రైతులకు జీలుగులతో పాటు పిల్లి పెసర సంచులు కూడా అందించడం కోసం ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశామని, అవి కూడా వస్తే రైతులకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. తన సొసైటీను ఆదర్శంగా తీర్చిదిద్దడం కోసం తపన పడుతున్న తమకు ప్రతి ఒక్కరు అండదండలు అందిస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఓ ఎండి. తాజుద్దీన్, ఏఈఓలు త్రివేణి, నరేష్, ఎమ్మార్వో వి. సురేష్‌కుమార్, ఎంపిడిఎ ఏ. సురేష్‌బాబు, వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజా చౌదరి, దగ్గల రఘుపతిరెడ్డి, దుండేటి వీరారెడ్డి, గణేశుల రవి, అడపా అనిల్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పరపల్లిలో ముగిసిన వేసవి శిక్షణ శిబిరం



*చెన్నారావుపేట, మే 21, ప్రభాతవార్త*

మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో 15 రోజుల పాటు కొనసాగిన వేసవి శిక్షణ శిబిరం బుదవారం ముగిసింది. ఆరు నుండి 9వ తరగతి చదివే 110మంది విద్యార్థులు ఈ శిబిరంలో పాల్గొని రోజువారిగా వివిధ విభాగాల్లో పాల్గొంటూ శిబిరాన్ని ఉపయోగించుకున్నారు. ముగింపు కార్యక్రమాన్ని ఉద్దేశించి హెచ్‌ఎం జయ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఈ అవకాశాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకున్నారన్నారు. వీరి కోసం ఉపాధ్యాయులు నిరంతరం తమవంతు సహకారం, ప్రోత్సాహాన్ని అందించాలన్నారు. తద్వారా విద్యార్థుల్లో సృజనాత్మక శక్తి పెరిగిందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేస్తామన్నారు. ఇందులో ఉపాధ్యాయులు శ్రీరామ్, సునిత, హంస రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సబ్సీడీపై విత్తనాలు: ఏవో చంద్రిక

*చండూరు,21మే,ప్రభాతవార్త:*

చండూరు మండల కేంద్రంలోని రైతు సేవా సహకారసంఘం, అగ్రోస్ రైతు సేవాసహకార సంఘంనందు సబ్సీడీపై జీలుగ, జనుము అయిన పచ్చిరొట్టె విత్తనాలు వచ్చాయని, రైతులు వినియోగించుకోవాలని ఏవో చంద్రిక తెలిపారు. మండలానికి మొత్తం జీలుగ 39.60 క్వింటాళ్లు, జనుము 4క్వింటాళ్లు వచ్చినట్లు తెలిపారు. జీలుగ 30కెజిల బ్యాగు ధర సబ్సీడీతో రూ. 2137, జనుము 40కెజిల బ్యాగు ధర రూ. 2510లు రైతులు చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. అవసరం ఉన్న రైతులు తమ ఆధార్ కార్డు, భూమిపాస్ పుస్తకం జీరాక్స్‌లను తీసుకవచ్చి విత్తనాలను తీసుకోవాలని తెలిపారు. తొలకరిలో పచ్చిరొట్టె విత్తనాలను చల్లుకొని 30 రోజుల తరువాత పూత దశలో భూమిలో కలియదున్నడం వ్లల నత్రజని అధికంగా లభించడం, చౌడు భూములలో చౌడు తొలగి భూమి సారవంతం అవుతుందని, ఇలా చేయడంవల్ల అధిక దిగుబడులు సాధించవచ్చని అన్నారు.

## ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పరిశీలన



*తల్లాడ, మే 21, ప్రభాతవార్త*

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూనిక్ ఐడి నెంబర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను బిజేపి నాయకులు ఆపతి వెంకట రామారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గత వారం రోజుల నుండి రైతు వేదికలో వ్యవసాయ విస్తరణాధికారి హసీనా బేగం రైతులకు అందుబాటులో ఉండి రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు తుమ్మలపల్లి వెంకటేశ్వర్లు, దుగ్గిన్ని వెంకటయ్య, దొబ్బల రమేష్, చిలుకూరి రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్‌గాంధి వర్ధంతి వేడుకలు



*తల్లాడ, మే 21, ప్రభాతవార్త*

దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధి విగ్రహానికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్ ఆధ్వర్యంలో కార్యకర్తలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్థానిక కొత్తగూడెం రోడ్‌లో ఉన్న రాజీవ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో దగ్గుల రఘుపతిరెడ్డి, రాయల రాము, కేతేపల్లి భాస్కరరావు, కటికి కిరణ్‌కుమార్, మూకర ప్రసాద్, ఎర్రి కృష్ణమూర్తి, గోగుల వెంకటేశ్వర్లు, వారాల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

నల్లబెల్లి, మే 21, ప్రభాతవార్త

కులవృత్తిలో భాగంగా ప్రమాదవశాత్తు తాడిచెట్టుపై నుండి జారీ కిందపడిన గీత కార్మికుడికి తీవ్ర గాయాలు అయి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంఘటన మండలంలోని లెంకాలపల్లి గ్రామంలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్తుల కథనం ప్రకారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం లెంకాలపల్లి గ్రామానికి చెందిన గడ్డమీది మొగిళి అనే గీత కార్మికుడు తన కులవృత్తిలో భాగంగా కల్లు గీసేందుకు గ్రామ సమీపంలో గల తాడిచెట్టు ఎక్కి కల్లుగీస్తుండగా



ప్రమాదవశాత్తు కాలుజారీ తాడిచెట్టు వెంట జారుకుంటూ కింద పడిపోవడంతో సమీప వ్యవసాయ భూమిలో పనిచేస్తున్న రైతులు గమణించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకున్న కుటుంబ సభ్యులు కుడి చేయి చాతి ఎముకలు కాలు విరిగి లేవలేని స్థితిలో ఉన్న మొగిలిని గమనించి చికిత్స నిమిత్తం మెరుగైన వైద్యం కోసం హన్మకొండలోని ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. రెక్క ఆడితే కాని డొక్కాడని కుటుంబంలో కులవృత్తిని నమ్ముకున్న గీత కార్మికునికి ఇలాంటి ప్రమాదం జరగడం బాధాకరమని ఆ బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవడంతో పాటు మంచానికే పరిమితమైన మొగిళికి ప్రభుత్వం మెరుగైన వైద్యాన్ని అందించి ఆదుకోవాలని గ్రామస్తులు తోటి గీత కార్మికులు ప్రభుత్వాన్ని కోరారు.

## పిడుగుపాటుకు గేదే మృతి

నెక్కొండ, మే 21, ప్రభాతవార్త



పిడుగుపాటుకు గేదె మృతిచెందిన సంఘటన మండలంలోని అమీన్‌పేట గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన విలుపూరి సారమ్మ గేదె పశుగ్రాసం కొరకు బయటకు వెళ్లగా మధ్యాహ్నం పిడుగుపడి మృతిచెందినట్లు దీని విలువ సుమారు 70వేలు ఉంటుందని బాధిత రైతు పేర్కొన్నారు. గేదె మృతి చెందడంతో బాధిత రైతు కుటుంబం కన్నీటి పర్యాంతమయ్యారు. ప్రభుత్వం ఆదుకొని తమకు నష్టపరిహారం అందించాలని వారు వేడుకుంటున్నారు.

## తడిచిన ధాన్యం రైతుల ఆవేదన

చెన్నారావుపేట, మే 21, ప్రభాతవార్త

ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం తడిచి ముద్దవ్వడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓ వైపు మండు వేసవి కాలం ఉన్నప్పటికి అప్పుడే వర్షాకాలం మొదలు కావడంతో రైతులు తేరుకోలేక పోతున్నారు. మండలంలో యాసంగి వరి పంట కోత కోసి అమ్మేందుకు వరి ధాన్యం సిద్ధంగా ఉంది. కొన్ని గ్రామాల్లో పొలాల్లోనే ఉండగా మరికొన్ని చోట్ల ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద వరి ధాన్యం రాశులుగా పేరుకుపోయింది. కాగా బుధవారం అర్ధరాత్రితో పాటు పగలు సాయంత్రం మోస్తారు



భారీ వర్షం కురిసింది. దీంతో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పడరాని పాట్లు పడ్డారు. భారీ వర్షంతో నీటి ముంపుకు గురైంది. ఎక్కడ చూసిన జలాలు చేరడంతో వరి ధాన్యం తడిచి



ముద్దయింది. ఈ ధాన్యాన్ని కాపాడుకునేందుకు రైతులు నానా అగచాట్లు పడ్డారు. చేతికందిన పంట ఇలా అకాల వర్షాలతో దెబ్బతినడంతో రైతులు లబోదిబోమంటున్నారు. అయ్యో వరుణదేవుడా ఇప్పుడే రావాలా అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా ఎలాంటి శరతులు లేకుండా ప్రభుత్వం తడిచిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

## విద్యార్థుల అభ్యాసన సామార్థ్యాన్ని పెంపొందించాలి




దుగ్గొండి, మే 21, ప్రభాతవార్త

తరగతి గదిలో విద్యార్థుల అభ్యాసన సామార్థ్యాన్ని పెంపొందించాలని మండల విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో బుధవారం ఉపాధ్యాయుల శిక్షణ రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి సమాజంలో అతి గొప్ప వృత్తి అని తరగతి నుండి విద్యార్థులను బావి భారత పౌరులుగా తీర్చిదిద్దే మహోన్నత వ్యక్తి ఉపాధ్యాయుడు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యను బలోపేతం చేసేందుకు శిక్షణ తరగతులు అన్నారు. వృత్తి, బోధన, నైపుణ్యం మెరుగు పరుచుకొని విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయాలన్నారు. విద్యార్థులను తరగతి గది నుండి బావి భారత పౌరులుగా తీర్చిదిద్దే కర్తవ్యం ప్రతి ఉపాధ్యాయుడికి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎలగొండ రామస్వామి అన్నారు. జ్యోతిలక్ష్మి, ఆర్పిలు శ్రీనివాస్, రఘుపతి, రాజయ్య, శ్రీవిద్య, రామకృష్ణ, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్‌గాంధీ హయాంలోనే సాంకేతిక విప్లవం

చెన్నారావుపేట, మే 21, ప్రభాతవార్త


దేశానికి రాజీవ్‌గాంధీ ప్రధానిగా ఉన్న హయాంలోనే సాంకేతిక విప్లవం వచ్చిందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భుక్య గోపాల్‌నాయక్ అన్నారు. స్వర్గీయ రాజీవ్‌గాంధీ వర్ధంతి వేడుకలు చెన్నారావుపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుదవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకను పురస్కరించుకొని రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంప్యూటర్ ఐటీ రంగాలు సాంకేతిక విద్య ఎంతో వేగంగా అభివృద్ధి చెందుతున్నారు. దేశానికి మార్గదర్శకుడిగా ఉండి దేశం కోసం ప్రాణాలు అర్పించాడన్నారు. అలాంటి మహనీయుడి ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు తాళ్లపెల్లి నర్సయ్యగౌడ్, జిల్లా కార్యదర్శి మొగిళి వెంకటరెడ్డి, నాయకులు సాదు మధుసూదన్‌రెడ్డి, నన్నెబోయిన రమేష్‌యాదవ్, మంచాల సదయ్య, కద్దూరి సంపత్‌రెడ్డి, బండి



హరిష్, అమిరోద్దిన్, శ్రీనివాస్‌రెడ్డి, జయేందర్‌రెడ్డి, బండి పద్మ, ఈర్యానాయక్, చెవ్వ వెంకన్న, వీరారెడ్డి, తిరుపతిరెడ్డి, నర్సు నాయక్, రమేష్, ఆకుల అశోక్, షేక్ ఫయాజ్, కందిక సునీల్, వాల్యానాయక్ తదితరులు పాల్గొన్నారు

## అకాల వర్షానికి అన్నదాత ఆగం

నర్సంపేట, మే 21, ప్రభాతవార్త





బుధవారం కురిసిన అకాల వర్షానికి డివిజన్ వ్యాప్తంగా రైతులు ఇబ్బంది పడ్డారు. ముఖ్యంగా రబీ సీజన్‌లో వరి ధాన్యం కుప్పలు పోశారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌లో వేలకోద్ది క్వింటాళ్ల ధాన్యం రాశులు ఉన్నాయి. వచ్చిపోయి వర్షానికి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం కొనుగోళ్ల ఆలస్యం చేయడంతో రైతులు నష్టానికి గురవుతున్నారు. కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినప్పటికి రోజుల తరబడి కాంటాలు కాకపోవడంతో రైతులు ధాన్యం కుప్పల వద్ద



రోజుల తరబడి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. బుధవారం మధ్యాహ్నం కురిసిన వర్షానికి మార్కెట్‌లో ఉన్న ధాన్యం కుప్పలు నీటి పాలయ్యాయి. అదేవిధంగా జాతీయ రహదారికి ఇరువైపుల ఆరబోసిన వరి ధాన్యం సైతం తడిచి ముద్దయింది. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఇప్పటికైనా కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## సస్యరక్షణ చర్యలు పాటిస్తే అధిక దిగుబడులు

చెన్నారావుపేట, మే 21, ప్రభాతవార్త

రైతులు పంటల సాగునుండే సస్యరక్షణ చర్యలు చేపట్టడం వల్ల అధిక దిగుబడులు ఉంటాయని వరంగల్ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా.ఏ.వెంకట్‌రెడ్డి అన్నారు. రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అన్నదాత అభ్యుదయ కార్యక్రమాన్ని మండలంలో బుదవారం నిర్వహించారు. ప్రధానంగా రైతులకు ఆరు ప్రధానమైనటువంటి అంశాలపైన వారికి అవగాహన కల్పించారు. యూరియా వాడకం, సాగు ఖర్చులు తగ్గించడం, అవసరమైన మేరకు రసాయన ఎరువుల వాడకం, సాగునీటిని తగ్గించడం, పంట మార్పిడి వలన కలిగే



ప్రయోజనాలు, పర్యావరణ పరిరక్షణ వంటి పలు విషయాలపై రైతులకు వివరించారు. ఈ సందర్భంగా రైతులు అడిగిన పలు సందేహాలు అనుమానాలను వారు నివృతి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణంలో వస్తున్న ప్రతి కూల మార్పులతో రైతులకు కొంత ఇబ్బంది కలుగుతుందన్నారు. అయినప్పటికి రైతన్నలు మొక్కవోని దైర్యంతో పంటల సాగు చేస్తున్నారన్నారు. పంట మార్పిడి విధానం ఎంతో మంచిదన్నారు. అలాగే సబ్సిడి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని రైతులకు గుర్తింపు కార్డులను సైతం కలిగి ఉండి విత్తనాల్లో రాయితి పొందాలన్నారు. అలాగే మరికొంత మంది వ్యవసాయ శాస్త్రవేత్తలు అసిస్టెంట్ ప్రొఫేసర్ కే.మానస రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఏడిఎ కే.దామోదర్‌రెడ్డి, మండల వ్యవసాయాధికారి గోపాల్‌రెడ్డి, ఏఈవోలు, వ్యవసాయ కళాశాల విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవు

నెక్కొండ, మే 21. ప్రభాతవార్త

నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవని సీఐ శ్రీనివాస్, అగ్రికల్చరల్ ఏడీ దామోదర్‌రెడ్డి అన్నారు. బుదవారం వరంగల్ సీపీ, డీసీపీ ఈస్ట్ జోన్ ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ నర్సంపేట టీంతో ఫర్టిలైజర్, సీడ్ షాప్స్‌ను తనిఖీ చేయించారు. అదేవిధంగా వాళ్ల యొక్క లైసెన్సులు స్టాక్ రిజిస్టర్లు తనిఖీ చేయించారు. అనుమతులు లేని విత్తనాలను అమ్ముకూడదని అదేవిధంగా అధిక ధరలకు విత్తనాలను నమ్ముకూడదని ఒక వేళ అలా గనుక జరిగితే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని తెలిపారు. ఈ తనిఖీల్లో ఎస్ఐ మహేందర్‌రెడ్డి, ఏవో నాగరాజు, టాస్క్‌ఫోర్సు సిబ్బంది పాల్గొన్నారు.

